ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
హైదరాబాద్ fb.com/vaartha
PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
5-9-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 217 పేజీలు : 10+4 వెల : 6.50

16 మందితో కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల కమిటీ 2లో
ఆసియా కప్: నేపాల్‌పై భారత్ గెలుపు 7లో

# ముంచెత్తిన వాన



సోమవారం నిజామాబాద్ రైల్వే స్టేషన్ వద్ద భారీగా చేరిన వరద నీరు

## హైదరాబాద్ సహా వివిధ జిల్లాల్లో కుండపోత

పొంగుతున్న వాగులు, వంకలు


పలు ప్రాంతాల్లో స్కూళ్లకు సెలవులు

ప్రాజెక్టులకు పోటెత్తిన వరద

మరో మూడు రోజులు అతిభారీ వర్షాలు

**హైదరాబాద్, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:** బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ద్రోణి ప్రభావంతో తెలంగాణలో వర్షాలు మళ్లీ దంచి కొడుతున్నాయి. హైదరాబాద్‌తో సహా రాష్ట్ర వ్యాప్తంగా సోమవారం ఒక మోస్తరు నుండి భారీగా వర్షాలు కురుస్తున్నాయి. రాష్ట్రంలో వర్షాలకు తోడు పిడుగులు పడి వివిధ ప్రాంతాలకు చెందిన ఇరువురు మృతి చెందారు. భారీ వర్షాలకు రాష్ట్రంలోని పలు వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. లోతట్టు ప్రాంతాలు, పలు కాలనీలు జలమయం అయ్యాయి. వివిధ ప్రాజెక్టుల్లోకి వరద నీరు పోటెత్తుతోంది. వీటితోడు ఎగువ ప్రాంతా ≫2

## ముందస్తు చర్యలు చేపట్టండి: హైకోర్టు



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబర్4:** వరద నష్టాల నియంత్రణకు విపత్తు నిర్వహణ చట్టానికి అనుగుణంగా ముందస్తు చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని తెలంగాణ హైకోర్టుఆదేశించింది. భారీ వర్షాలు,వరదల సమయంలో జయశంకర్ ≫2



# గద్వాల ఎమ్మెల్యేగా డికె అరుణ

## అయితే కాంగ్రెస్ కోటాలోనే!

జారీ చేసిన నోటిఫికేషన్‌ను గెజిట్‌లో ముద్రించాలని ఇసి ఆదేశాలు

2018లో కాంగ్రెస్ నుంచి పోటీ చేసి, తర్వాత బిజెపిలో చేరిక

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మహబూబ్‌నగర్, సెప్టెంబర్4:** గద్వాల ఎమ్మెల్యే విషయంలో ఇప్పుడు డికె అరుణతో పాటు కాంగ్రెస్‌కు కూడా అనుకోకుండా లబ్ది జరిగింది. గద్వాల నియోజకవర్గం నుంచి డికె అరుణ ఎన్నికైనట్లుగా కేంద్ర ఎన్నికల సంఘం నోటిపికేషన్ జారీ చేసింది. నోటిఫికేషన్ గెజిట్‌లో ప్రచురించాలని రాష్ట్ర ఎన్నికల సంఘానికి కేంద్ర ఎన్నికల సంఘం నిర్దేశం చేసింది. ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘం.. రాష్ట్ర ఎన్నికల ప్రధానాధాకిరి లేఖ రాసింది. హైకోర్టు ఉత్తర్వుల మేరకు తాము జారీ చేసిన నోటిఫికేషన్ తదుపరి గెజిట్‌లో ప్రచురించాలని ఈసీ ఆదేశించింది. సీఈఓ రాసిన లేఖలో హైకోర్టు తీరు కాపీని ఈసీ జత పరిచింది. ఇందుకుగాను సీఈఓకు.. ఈసీ అండర్ సెక్రటరీ సంజయ్ కుమార్ లేఖ రాశారు. ఈ మేరకు హైకోర్టు ఆదేశాలను అనుసరించి డికె అరుణను ఎమ్మెల్యేగా గుర్తిస్తూ... కేంద్ర ఎన్నికల సంఘం గెజిట్ విడుదల చేసింది. వెంటనే గెజిట్‌ను పబ్లిష్ చేయాల్సిందిగా.. అసెంబ్లీ కార్యదర్శికి.ప్రభుత్వ కార్యదంర్శికి,తెలంగాణ చీఫ్ ఎలెక్టోరల్ ఆఫీసర్ వికాస్‌రాజ్‌కు కేంద్ర ఎన్నికల కమిషన్ లేఖ రాసింది. య గెజిట్ పబ్లిష్ చేసిన తర్వాత కేంద్ర ఎన్నికల సంఘానికి పంపాలని ఆదేశించింది. ≫2

# సిడబ్ల్యుసి భేటీకి హైదరాబాద్‌లో ఏర్పాట్లు



ఖర్గే అధ్యక్షతన 16,17 తేదీల్లో సమావేశాలు

18న ఇంటింటికి ప్రచారానికి శ్రీకారం

షర్మిల పార్టీ విలీనంపై వేచి చూడాలి

ఢిల్లీలో మీడియాతో కెసి వేణుగోపాల్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబర్4:** హైదరాబాద్ వేదికగా ఈనెల 16,17 తేదీల్లో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశాలు నిర్వహించనుంది. 18న పార్టీ కార్యకర్తలు రాష్ట్ర వ్యాప్తంగా తమ తమ నియోజకవర్గాల్లో ఇంటింటి ప్రచారానికి శ్రీకారం చుట్టనున్నారు. ఎఐసిసి జనరల్ సెక్రటరీ కేసి వేణుగోపాల్ సోమవారం వివరాలు వెల్లడించారు. సీడబ్ల్యూసీ ఇటీవలే కొత్తగా ఏర్పడింది. పార్టీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే నేతృత్వంలో ఇది తొలి భేటీ కావడం విశేషం. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని సెప్టెంబర్‌లో హైదరాబాద్‌లో సీడబ్ల్యుసి సమావేశం ఏర్పాటు చేయాలని పార్టీ ప్రదేశ్ ఎన్నికల కమిటీ(పీఈసీ) ఇటీవల తీర్మానం చేసింది. తాజాగా సమావేశాల నిర్వహణ తేదీలపై స్పష్టత ఇచ్చింది. 16న సీడబ్ల్యూసీ సభ్యులు భేటీ కానున్నారు. 17న సీడబ్ల్యూసీ సభ్యులతో పాటు అన్ని రాష్ట్రాల పీసీసీ అధ్యక్షులు,సిఎల్పీ నేతలు,పార్లమెంట్ సభ్యులు,ఆహ్వానితులు,ముఖ్యనేతల సమావేశం నిర్వహించనున్నారు. అదేరోజు సాయంత్రం హైదరాబాద్ సమీపంలో భారీ ర్యాలీ నిర్వహిస్తామని తెలిపారు. తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలకు పార్టీ 'ఐదు గ్యారంటీల'ను ప్రకటిస్తామని వేణుగోపాల్ తెలిపారు. తెలంగాణలోని 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో పర్యటించే సీడబ్ల్యూసీ సభ్యులు,పిసీసీ అధ్యక్షులు,సిఎల్పీ నేతల ప్రచార ర్యాలీలను కాంగ్రెస్ అధ్యక్షుడు జెండా ఊపి ప్రారంభిస్తారని చెప్పారు. సెప్టెంబర్ 18న స్థానిక బిఆర్ఎస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ కార్యకర్తలు తమ తమ నియోజకవర్గాల్లో ఇంటింటికీ ప్రచార పర్వం మొదలుపెట్టనున్నట్లు వెల్లడించారు. షర్మిల నేతృత్వంలోని వైఎస్సార్ తెలంగాణ పార్టీ విలీనంపై కేసీ వేణుగోపాల్ స్పందించారు. తమ పార్టీ అగ్రనేతలు సోనియాగాంధీ,రాహుల్‌గాంధీలను షర్మిల కలిశారని తెలిపారు. వారి మధ్య స్నేహపూర్వక భేటీ జరిగిందని తెలిపారు. షర్మిల కూడా ఇటీవల ఈ అంశంపై మాట్లాడినట్లు ≫2

# గురుకులాల్లో కాంట్రాక్టు టీచర్ల క్రమబద్ధీకరణ



## ప్రభుత్వ ఉత్తర్వులు జారీ

ఉపాధ్యాయదినోత్సవం సందర్భంగా సిఎం కెసిఆర్ కానుక

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబర్4:** ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా కాంట్రాక్టు,ప్రత్యేక ఉపాధ్యాయులకు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు కానుక ప్రకటించారు. గురుకులాల్లో కాంట్రాక్టు ఉపాధ్యాయులను క్రమబద్ధీకరిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకులాల్లో 567 మంది ఉపాధ్యాయుల క్రమబద్ధీకరిస్తున్నట్లు ఎస్సీ అభివృద్ధి శాఖ ఉత్తర్వుల్లో పేర్కొంది. ఒప్పంద ఉపాధ్యాయులకు 12 నెలల వేతనం, ఆరు నెలల ప్రసూతి సెలవులు ప్రకటించింది. 2007లో ఉమ్మడి ఏపీ రాష్ట్రంలో సాంఘీక సంక్షేమ గురుకులాల్లో మొత్తంగా 567 మంది ఉపాధ్యాయులను కాంట్రాక్టు ప్రాతిపదికన నియమించింది. అందులో స్టాఫ్ నర్సులతో పాటు,లైబ్రేరియన్లు కూడా ఉన్నారు. కాగా,తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో గత 16 సంవత్సరాలుగా రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా పని చేసినప్పటికీ వారికి పూర్తి స్థాయిలో వేతనాలు అందడం లేదు. ఈనేపథ్యంలో కెసిఆర్ ప్రభుత్వం గురుకులాల్లో కాంట్రాక్టు ఉపాధ్యాయులకు రెగ్యులర్ ఉపాధ్యాయులతో పాటు పీఆర్సీని అమలు చేయాలని నిర్ణయించింది. 12 నెలల పూర్తి వేతనాన్ని చెల్లించడంతో పాటు సాంఘీక సంక్షేమ గురుకులాల్లోని కాంట్రాక్టు ఉపాధ్యాయులను రెగ్యులర్ చేయాలని ఇటీవల తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. వీరికి బేసిక్ పేతో పాటు ఆరు నెలల ప్రసూతి సెలవులను ప్రభుత్వం ప్రకటించింది. అందుకు సంబంధించిన ఉత్తర్వులను ప్రభుత్వం సోమవారం జారీ చేసింది.

**సమాజంలో గురువుల పాత్ర వెలకట్టలేనిది: సిఎం కెసిఆర్**

ఉపాధ్యాయుల దినోత్సవం (మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి, సెప్టెంబర్5) సందర్భంగా ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థుల్లో క్రమశిక్షణను, జ్ఞానాన్ని పెంపొందించి,లక్ష్యం పట్ల వారికి స్పష్టమైన అవగాహనను కలిగించి, వారిని కార్యసాధకులుగా తీర్చిదిద్దడంలో గురువుల పాత్ర వెలకట్టలేనిదనీ సిఎం అన్నారు. మాతృదేవోభవ పితృదేవోభవ ఆచార్యదేవోభవ' అనే సూక్తి తల్లిదండ్రులు తర్వాత గురువుకున్న ప్రాధాన్యతను తెలియజేస్తున్నదని సిఎం అన్నారు. గురుకుల విద్యలో తెలంగాణ దేశా నికి ఆదర్శంగా నిలిచిందని, నాణ్యమైన విద్యను అందిస్తూ రేపటి తరాన్ని తీర్చిదిద్దడంలో ముందంజలో ఉందని సిఎం తెలిపారు. గుణాత్మక విద్యను అం దిస్తూ చేపట్టిన రాష్ట్ర ప్రభుత్వ కార్యాచరణ సత్ఫలితాలను ఇస్తున్నదని సిఎం తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ విధానాలతో నేడు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులు చదువుల్లోనూ, క్రీడల్లోనూ జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో రాష్ట్ర ఖ్యాతిని ప్రపంచానికి చాటుతున్నారని సిఎం అన్నారు.

# దామోదరతో రాజయ్య భేటీ

కాంగ్రెస్ వైపు చూపు!

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ:** అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రంలో వాతావరణం వేడెక్కింది. ముఖ్యంగా బీఆర్ఎస్‌లో టికెట్ దక్కని ఆశావహుల ప్రత్యామ్నాయాలు చూసుకుంటున్నారు. వీరిలో మెజార్టీ మంది కాంగ్రెస్ తీర్థం పుచ్చుకునేందుకు రెడీ అవుతుండగా బీజేపీ వైపు అంతంత మాత్రమే. తాజాగా బీఆర్ఎస్ నేత, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య కాంగ్రెస్ సీనియర్ నేత దామోద రాజనర్సింహాతో భేటి కావడంతో తెలంగాణ రాజకీయాల్లో కలకలం రేపుతోంది. సోమవారం వరంగల్‌లోని నయీంనగర్‌లో జరిగిన ఎస్సీ సమావేశంలో ఇద్దరు నేతలు కలుసుకున్నారు. కాగా, స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో కడియం శ్రీహరి, తాటికొండ రాజయ్య వర్గాల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితి నెలకొంది. వచ్చే తెలంగాణ ఎన్నికల కోసం ఇక్కడ సిట్టింగ్‌గా ఉన్న రాజయ్యను కాదని ఎమ్మెల్సీ కడియం శ్రీహరికి కేసీఆర్ అవకాశం కల్పించారు. అయితే దీనిని రాజయ్య జీర్ణించుకోలేకపోతున్నారు. నిత్యం కడియంను ఏదోరకంగా టార్గెట్ చేస్తున్నారు. తాజాగా ఆదివారం జరిగిన కార్యక్రమంలో రాజయ్య మాట్లాడుతూ స్టేషన్‌ఘన్‌పూర్‌లో సొమ్మొకడిది సోకొకడిదిగా అన్నట్లుగా పరిస్థితి మారిందన్నారు. స్టేషన్‌ఘన్‌పూర్ మున్సిపాలిటీ కాకుండా ఎవరు ≫2

వివేకా హత్య కేసు:

# భాస్కర్ రెడ్డి, ఉదయ్‌ల బెయిల్ పిటిషన్ కొట్టివేత

**హైదరాబాద్, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త:** మాజీ మంత్రి వివేకానందరెడ్డి హత్య కేసులో నిందితులుగా వుండి అరెస్టయి చంచల్‌గూడ జైల్లో వున్న కడప ఎంపి అవినా ష్ రెడ్డి తండ్రి భాస్కర్ రెడ్డికి హైకోర్టులో షాక్ తగిలింది. ఆయన దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌ను సోమవారం నాడు సర్వోన్నత న్యాయస్థానం తిరస్కరించింది. భాస్కర్ రెడ్డి బెయిల్ పిటిషన్‌ను విచారించిన హైకోర్టు ఈ సందర్భంగా సిబిఐ న్యాయవాది చేసిన అభ్యంతరాలను పరిగణలోకి తీసుకుని బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించింది. భాస్కర్ రెడ్డితో పాటు మరో నిందితుడు గజ్జల ఉదయ్‌కుమార్‌రెడ్డి బెయిల్ పిటిషన్‌ను కూడా హైకోర్టు డిస్మిస్ చేసింది. వివేకా హత్య కేసులో గత ఏప్రిల్ నెల 16వ తేదీన భాస్కర్ రెడ్డిని పులివెందులలోని ఆయన స్వగృహంలో సిబిఐ అరెస్టు చేసి చంచల్‌గూడ జైల్లో రిమాండు ఖైదీగా తరలించడం తెలిసిందే. వివేకా హత్య కేసును తెలంగాణ సిబిఐ విచారించడం మొదలు పెట్టిన తరువాత భాస్కర్ రెడ్డి తదితరుల అరెస్టు సంచలనం రేపింది. కాగా భాస్కర్ రెడ్డి, ఉదయ్ కుమార్‌లు వేరు వేరుగా బెయిల్ పిటిషన్లు దాఖలు చేసుకున్నారు. దీనిని నాంపల్లి సిబిఐ కోర్టు తిరస్కరించగా వారు హైకోర్టును ఆశ్రయించగా గత నెల 24వ తేదీన దీనిపై విచారణ పూర్తవ డంతో న్యాయస్థానం తీర్పును రిజర్వ్ చేసింది. ఈ తీర్పును సోమవారం ఉదయంహైకోర్టు వెలువరించగా ఈ తీర్పు భాస్కర్ రెడ్డి, ఉదయ్‌కుమార్ రెడ్డిలకు నిరాశ ≫2



హైదరాబాద్‌లోని గోషామహల్‌లో సోమవారం మట్టిని సేకరిస్తున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

# మన నేల.. మన దేశం

ఢిల్లీలో 75 వేల మొక్కలతో అమృతవనం

హైదరాబాద్‌లో ఇంటింటికి వెళ్లి మట్టి సేకరించిన కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

'వందేమాతరం' సేవలను కొనియాడిన మంత్రి

**హైదరాబాద్ (గోషామహల్), సెప్టెంబర్ 4ప్రభాతవార్త:** గోషామహల్ నియోజకవర్గంలోమేరీ మాటి...మేరాదేశ్ కార్యక్రమాన్ని కేంద్ర పర్యాటకశాఖ మంత్రి,తెలంగాణ బిజెపి అధ్యక్షులు జి.కిషన్‌రెడ్డి శ్రీకారం చుట్టారు. సోమవారం బిజెపి నాయకులతో కలిసి ఇంటింటికి తిరిగి మట్టి సేకరించారు.ముందుగా గోషామహల్ ట్రాఫిక్ ఎసిపి కార్యాలయం సమీపంలో ఉన్న దుర్గామాత ఆలయంలో రాజ్య సభ్యులు డాక్టర్ కె.లక్ష్మన్‌తో కలిసి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం వారు ఆలయం సమీపంలో మొక్కలు నాటారు.అనంతరం దేశం కోసం జీవితాల్ని త్యాగం చేసిన మహనీయులను గుర్తు చేస్తూ వారి నుంచి స్ఫూర్తి పొందుతూ స్థానికులతో కలిసి ప్రతిజ్ఞ చేయించారు.అక్కడి నుంచి బయలు దేరి ఇంటింటికి తిరుగుతూ మట్టిని సేకరిస్తూ గోషామహల్‌లోని ప్రముఖ స్వతంత్ర సమర యోధుడు వందే మాతరం రామచందర్‌రావు నివాసం వరకు మట్టి సేకరణ కార్యక్రమం కొనసాగింది.వందేమాతరం రామచందరావు కుటుంబసభ్యులను కలిసి సన్మానించారు.రామచందర్ రావు త్యాగ్యాన్ని వారి స్ఫూర్తిని పోరాటాన్ని వారిసేవల్ని కిషన్‌రెడ్డి గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆజాదికా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగామనం గతేడాది,ఈఏడాది హార్‌ఘర్ తిరంగా కార్యక్రమాన్ని ప్రజలందరి భాగ్యస్వామ్యంతో ≫2

# మొదలైన బిజెపి దరఖాస్తు ప్రక్రియ

తొలి రోజు 182 దాఖలు

పరిశీలనకు రాష్ట్ర కమిటీ ఏర్పాటు

**హైదరాబాద్, సెప్టెంబరు 4 ప్రభాతవార్త:** తెలంగాణలోని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఎన్నికల సందడి నెలకొంది. రాబోయే ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఆశావాహులు పెద్ద ఎత్తున కార్యాలయానికి చేరుకున్నారు. సోమవారం మొత్తం 182 మంది దరఖాస్తు చేసుకున్నారు. మొదటి దరఖాస్తు సికింద్రాబాద్ నియోజకవర్గం నుంచి హరిప్రసాద్‌గౌడ్ సమర్పించారు. వేములవాడ కోసం తుల ఉమ దరఖాస్తు చేసుకున్నారు. ఎల్బీనగర్ అసెంబ్లీ టికెట్ కోసం సామ రంగారెడ్డి ఆసక్తి చూపారు. అలాగే సరూర్‌నగర్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి... నాలుగు స్థానాలు మహేశ్వరం, ఎల్బీనగర్, సనత్‌నగర్, ముషీరాబాద్ నియోజకవర్గాలకు దరఖాస్తు చేసుకున్నారు. అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా భారతీయ జనతా పార్టీ అభ్యర్థులుగా పోటీచేయాలనుకునే ఆశావాహులు నుంచి మంచి స్పందన వస్తుందని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి వెల్లడించారు. సోమవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. సోమవారం నుంచి ఆశావాహుల నుంచి దరఖాస్తులను స్వీకరించేందుకు నాంపల్లిలోని బిజెపి రాష్ట్ర కార్యాక్రమంలో ≫2

# కోటీశ్వర పార్టీ 'కమలం'



బిజెపికి ఆస్తులు రూ. 6046.81 కోట్లపైనే

కాంగ్రెస్‌కు రూ. 805.68 కోట్లు

458.10 కోట్లకు భారీగా పెరిగిన టిఎంసి ఆస్తులు

సిపిఐ కంటే సిపిఎంకు ఆస్తులెక్కువ

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 4:** రాజకీయ పార్టీలకు వస్తున్న విరాళాలు, ఆస్తులను చూసుకుంటే బిలియనీర్‌పార్టీగా బిజెపి నమోదయింది. ఎనిమిది జాతీయ పార్టీలు ప్రకటించిన ఆస్తుల వివరాలనుచూస్తే మొత్తం ఎనిమిది పార్టీలకు కలిపి 8828.158 కోట్లరూపాయలుగా ఉన్నట్లు తేలింది.2021-22 సంవత్సరానికి సంబంధించి ఈ లెక్కలను పార్టీలు ఎన్నికల సంఘానికి నివేదించాయి. వీటిలో అత్యధికంగా భారతీయ జనతాపార్టీకే ఆస్తులున్నాయి. 2021-22 సంవత్సరంలో బిజెపికి 6046.81 కోట్ల మేర అధికారపార్టీకి ఆస్తులున్నట్లు ప్రకటించింది. ప్రజాస్వామ్య సంస్కరణల వేదిక(ఎడిఆర్) తన నివేదికలో మొత్తం ఎనిమిది పార్టీలకు 2020-21లో 7297.61 కోట్ల మేర ఆస్తులున్నాయి. అదే తదుపరి సంవత్సరానికి 8829.15 కోట్లకుపెరిగాయని వెల్లడించింది. బిజెపికి 2020-21లో మొత్తం ఆస్తులు 4990.19 కోట్లుగా ఉంటే 21.17 శాతంపెరిగి 6046.81 కోట్లవరకూఉన్నాయి. కాంగ్రెస్‌పార్టీ ఆస్తులు 2020-21లో 691.11 కోట్లుగా ఉంటే 16.58శాతంపెరిగి 805.68 కోట్లకు పెరిగాయి. మాయావతి అధ్వర్యంలోని బహుజన్‌సమాజ్‌పార్టీకి రానురాను సంపదకరిగిపోతోంది. బిఎస్‌పికి 2020-21 కంటే 2022లో 5.74శాతం ఆస్తులు దిగజారాయి. 732.79 కోట్లనుంచి 690.71 కోట్లకు తగ్గినట్లు తేలింది. తృణమూల్‌కాంగ్రెస్‌ఆస్తులు భారీస్థాయిలోపెరిగాయి. 182.001 కోట్లనుంచి 458.10 కోట్లకుపెరిగాయి. ఏడాదికాలంలోనే 151.70శాతం వృద్ధినమోదయింది. ఎనిమిది పార్టీల్లో బిజెపి, కాంగ్రెస్, ఎన్సీపీ, బిఎస్‌పి, సిపిఐ, సిపిఎం, ఎలైటిసి, ఎన్‌పిపిపార్టీల ఆస్తుల వివరాలను ఎడిఆర్‌పరిశీలనచేసింది.శరద్‌పవార్ ఆధ్వర్యంలోనిఎన్సీపీకి 74.54 కోట్లమేర ఆస్తులున్నాయి. అంతకుముందు 30.93 కోట్లనునంచి రెట్టింపు అయ్యాయపి. సిపిఐ పార్టీకి 14.05 కోట్లనుంచి 15.72 కోట్లకుపెరిగాయి. సిపిఎం ఆస్తులు పరికిస్తే 654.79 కోట్లనుంచి 735.77కోట్లకు పెరిగాయి. ఇక ఎనిమిది జాతీయపార్టీల అప్పులుమొత్తంగాచూస్తే 103.55 కోట్లుగా ఉన్నాయి. కాంగ్రెస్‌పార్టీకి అత్యధికంగా 71.58 కోట్లవరకూ ఉన్నట్లు తేలింది. ఆ తర్వాత సిపిఎంకు 16.109 కోట్ల అప్పులున్నాయి. 2022లో ≫2



ఫ్లోరిడాలోని జాక్సన్ విల్లే సముద్రం వద్ద సోమవారం ల్యాండ్ అయిన వ్యోమగాములు

## భూమికి సురక్షితంగా చేరిన నలుగురు వ్యోమగాములు!

**ఫ్లోరిడా, సెప్టెంబరు 4:** దాదాపు ఆరు నెలల అంతరిక్ష యాత్రను ముగించుకుని నలుగురు వ్యోమగాములు సురక్షితంగా స్ప్లాష్‌డౌన్ విధానంలో ఫ్లోరెడా తీరంలోని సముద్ర జలాల్లో దిగారు. ఇందుకోసం స్పేస్ ఎక్స్‌కు చెందిన డ్రూడ్రాగన్ క్యాప్సుల్‌ను వినియోగించారు. నాసా స్పేస్ ఎక్స్ సంయుక్తంగా నిర్వహించిన క్రూ 6 మిషన్‌లో వీరు పనిచేశారు. వీరు స్పేస్ స్టేషన్ నుంచి 13 అడుగుల వెడల్పైన క్రూడ్రాగన్ వెహికల్‌లోకి ప్రవేశించారు. దాదాపు ఒక రోజు భూకక్ష్యలో తిరిగి ఫ్లోరెడాలోని జాక్సన్‌విల్లే సముద్ర తీరం వద్ద ల్యాండ్ సైట్ సమీపంలోకి చేరుకున్నారు. అర్ధరాత్రి తర్వాత వారి క్యాప్సుల్ సముద్ర జలాలపై దిగింది. ఈ ప్రయాణంలో క్రూడ్రాగన్ క్యాప్సుల్ ఒక దశలో గంటకు 27,000 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించింది. ఇది భూ వాతావరణంలోకి ప్రవేశించిన తర్వాత దాదాపు 1,900 డిగ్రీల దీని బాహ్య ఉష్ణోగ్రత చేరుకొంది. అనంతరం దీనికి అమర్చిన ప్యారాచూట్లు విచ్చుకోవడంతో వేగం నెమ్మదించి మెల్లగా సముద్రంలో పడింది. దీనిని డ్రాగన్స్ నెస్ట్ అనే ప్రత్యేకమైన బోట్‌లోకి ఎక్కించారు. అక్కడే వ్యోమగాములకు అన్ని పరీక్షలు నిర్వహించారు. తాజాగా నేలపైకి చేరి వ్యోమగాముల్లో అమెరికాకు చెందిన ఇద్దరు వ్యోమగాములు ఉన్నారు. వీరితో పాటు రష్యాకు కాస్మోనాట్ ఆండ్రీఫెడ్యావ్, యూఎఇకి చెందిన రెండో ఆస్ట్రోనాట్ సుల్తాన్ అల్నేయాడి కూడా ఉన్నారు. ఈ బృందం మార్చి నుంచి ఆరు నెలల పాటు అంతర్జాతీయ స్పేస్ స్టేషన్‌కు చేరుకొంది. దీంతో అక్కడి పరిశోధనలను వారికి అప్పగించి వీరు తిరుగుముఖం పట్టారు. వీరు తమ ఆరునెలల కాలంలో దాదాపు 200కు పైగా సైన్స్ అండ్ టెక్ ప్రాజెక్టులను చేపట్టారు.

## మొదలైన బిజెపి దరఖాస్తు ప్రక్రియ

≫ దరఖాస్తుల స్వీకరణ కౌంటర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సెప్టెంబరు 10వ తేది వరకు దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ కొనసాగుతుందని పేర్కొన్నారు. ప్రతి రోజు ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు దరఖాస్తుల నమోదు జరుగుతుందన్నారు. మాజీ శాసనమండలి సభ్యులు రంగారెడ్డి, మాజీ డిప్యూటీ మేయర్ సుభాష్ చందర్ జీ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దాసరి మల్లేశం దరఖాస్తుల స్వీకరణ జరిగిందన్నారు. పోటీలో నిలిచేందుకు అనూహ్య స్పందన లభిస్తుందన్నారు. దరఖాస్తుల పరిశీలన కోసం ప్రత్యేకంగా స్క్రీనింగ్ కమిటీ ఏర్పాటు చేశామన్నారు. ఈ సందర్భంగా దరఖాస్తు ఫారంలో అభ్యర్థుల వివరాలు, గతంలో ఎక్కడి నుంచి పోటీ చేశారు? పార్టీలో ప్రస్తుతం నిర్వహిస్తున్న బాద్యతల గురించి వివరాలు నమోదు చేయాల్సి ఉంటుందని వివరించారు. రాష్ట్ర పార్టీ ప్రాసెసింగ్ చేసిన తరువాత రాష్ట్ర కమిటీ నుంచి జాతీయ కమిటీకి జాబితా పంపిణీ ప్రక్రియ కొనసాగుతుందన్నారు.

## దామోదరతో రాజయ్య భేటీ

≫ అడ్డుపడ్డారో అందరికి తెలుసునని రాజయ్య వ్యాఖ్యానించారు. మేం చేసిన పనులను తామే చేశామని చెప్పుకునే దౌర్భాగ్య పరిస్థితి నెలకొందని ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు. ఎక్కడో ఉండి ఇక్కడ పనులు చేశామని చెప్పుకోవడం సరైంది కాదన్నారు. ఈ పరిణామాలు చూస్తుంటే రాజయ్య కాంగ్రెస్‌లోకి వెళ్లడం ఖాయమని పలువురు చర్చించుకుంటున్నారు.

## చర్యలు చేపట్టండి

≫ భూపాలపల్లి జిల్లాలో గల్లంతైన గట్టం మహాలక్ష్మీ కోసం గాలించి ఆచూకీ గుర్తించాలని సూచించింది. ఆమె మరణించినట్లు తేలితే కుటుంబ సభ్యులకు పరిహారం చెల్లించాలని ఆదేశించింది.జులై,ఆగస్టులో వర్షాలు,వరదల వల్ల నష్టపోయిన వారికి పరిహారం చెల్లించాలంటూ చెరుకు సుధాకర్ వేసిన పిటీషన్‌పై హైకోర్టు ధర్మాసనం మరోసారి విచారణ జరిపింది. వరదల్లో 47 మంది మృతి చెందారని, వారిలో 24 మందికి పరిహారం చెల్లించినట్లు ప్రభుత్వ న్యాయవాది హరేంద్ర ప్రసాద్ తెలిపారు. వరదల సమయంలో 192 సహాయక కేంద్రాలు ఏర్పాటు చేసి 20,387 మందికి తాత్కాలిక నివాసం, ఆవాసం, వైద్యసేవలు అందించినట్లు వివరించారు. అయితే,జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో గల్లంతైన మహాలక్ష్మీ ఆచూకీ మాత్రం లభించలేదన్నారు. ధర్మాసనం ఆదేశాల మేరకు వరద నష్టం తగ్గించేందుకు న్యాయవాది చిక్కుడు ప్రభాకర్ సూచనలను సమర్పించారు. వాటిని పరిగణలోకి తీసుకున్న హైకోర్టు వరద నష్టాల నివారణకు దీర్ఘకాలిక ప్రణాళికలు రూపొందించి డిసెంబర్ 18లోపు సమర్పించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది.

## 16 మందితో కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల కమిటీ.. ఉత్తమ్‌కు చోటు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబర్4:** త్వరలో ఎన్నికలు జరగనున్న వేళ కాంగ్రెస్ పార్టీ మరో కీలక కమిటీని ప్రకటించింది. ఇటీవల 39 మందితో సిడబ్ల్యుసీని ప్రకటించిన కాంగ్రెస్ అధిష్ఠానం తాజాగా పార్టీ కేంద్ర ఎన్నికల కమిటీనని ఏర్పాటు చేసింది. ఈ కమిటీలో మొత్తం 16 మంది ఉండగా, తెలుగు రాష్ట్రాల నుంచి ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి చోటు కల్పించారు. ఈ కమిటీని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే ఏర్పాటు చేసినట్లు ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ సోమవారం రాత్రి ఓ ప్రకటనలో వెల్లడించారు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే సారధ్యంలో ఏర్పాటైనే ఈ కీలక కమిటీలో సోనియా గాంధీ, రాహుల్‌గాంధీ,అంబికా సోని,అధిర్ రంజన్ చౌధురి, సల్మాన్ ఖుర్షిద్, మధుసూదన్ మిస్త్రీ, ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి,టిఎస్ సింగ్ దేవ్, కేజే జార్జ్,ప్రీతమ్‌సింగ్, మహమ్మద్ జావేద్, అమీ యజానిక్, పిఎల్ పునియా, ఓంకార్ మార్కమ్,కేసీ వేణుగోపాల్ సభ్యులుగా ఉన్నారు.

SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:04/09/23

| DAY - SINGAM SERIES Dr No:203 | DAY - KUIL SERIES Dr No:203 |
|---|---|
| 1st Prize Rs.100000/- 378900 | 1st Prize Rs.100000/- 442473 |
| 2nd Prize Rs.7000/- 70263 | 2nd Prize Rs.7000/- 64239 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 00051 14532 22823 23249 45185 | 01220 14112 22474 32717 48083 |
| 45253 56293 65971 84302 88788 | 54553 79433 83236 83621 99176 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0863 2942 3086 3774 4184 4822 5033 | 0706 1244 2340 2529 5123 5551 7461 |
| 6219 8743 9107 | 9021 9498 9898 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0959 1772 2289 2624 2645 4538 4599 | 2171 2488 2490 2692 3937 3993 4819 |
| 5912 7572 9786 | 7251 8602 8672 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0006 1653 3335 4858 5889 8001 9083 | 0085 1289 2537 3940 6055 7301 9106 |
| 0217 1752 3360 4942 5963 8022 9176 | 0097 1382 2610 4154 6234 7331 9272 |
| 0433 2065 3374 4949 6133 8117 9266 | 0206 1539 2905 4262 6374 7519 9335 |
| 0448 2091 3725 4961 6167 8269 9337 | 0274 1545 2912 4367 6409 7526 9421 |
| 0593 2107 3836 4966 6386 8423 9393 | 0280 1606 3072 4432 6541 7863 9430 |
| 0594 2268 3969 5086 6454 8433 9524 | 0292 1693 3095 4726 6592 7929 9530 |
| 0626 2293 4127 5284 6461 8477 9544 | 0337 1820 3149 4851 6713 7995 9538 |
| 0659 2452 4151 5341 6756 8481 9747 | 0367 1972 3205 4968 6720 8023 9563 |
| 0680 2461 4263 5380 6823 8651 9888 | 0771 2057 3238 5273 6724 8104 9770 |
| 1054 2537 4412 5402 6961 8702 9923 | 0815 2204 3421 5313 6770 8182 9866 |
| 1166 2625 4499 5462 7253 8786 | 0990 2238 3427 5369 6845 8521 |
| 1284 2709 4502 5486 7264 8915 | 1100 2293 3451 5592 6884 8569 |
| 1383 2884 4523 5618 7502 8921 | 1136 2367 3581 5759 6967 8627 |
| 1528 2887 4640 5706 7875 9032 | 1143 2370 3826 5896 7139 8971 |
| 1623 3137 4704 5747 7925 9061 | 1234 2426 3931 5986 7235 9082 |

ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:04/09/23

| DAY - ROSA SERIES Dr No:203 | DAY - DEAR SERIES Dr No:203 |
|---|---|
| 1st Prize Rs.100000/- 537510 | 1st Prize Rs.100000/- 875389 |
| 2nd Prize Rs.7000/- 47551 | 2nd Prize Rs.7000/- 67097 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 03130 04081 17609 28357 34347 | 20177 27613 57740 62712 66415 |
| 45588 49551 64779 79911 85038 | 70334 71503 77246 90124 95016 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0538 0767 1656 1690 2011 2707 5700 | 0102 1769 3787 4591 5362 5647 6056 |
| 7344 7453 8103 | 7907 8337 9093 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0487 0604 1391 5025 6962 7229 8140 | 0244 2134 5632 5695 5893 7261 7626 |
| 8837 8946 9632 | 7741 8787 9626 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0064 1507 2877 4094 6198 7312 9019 | 0026 0642 2147 3902 5549 7232 9036 |
| 0098 1604 2917 5039 6288 7333 9145 | 0071 0652 2166 3967 5815 7601 9228 |
| 0204 1612 3089 5111 6503 7613 9251 | 0151 0790 2189 4016 6021 7630 9247 |
| 0281 1620 3167 5136 6566 7659 9378 | 0153 0855 2305 4041 6060 7769 9403 |
| 0412 1642 3205 5539 6614 7829 9442 | 0168 0861 2307 4119 6184 7806 9446 |
| 0528 1722 3222 5546 6724 7961 9537 | 0333 0928 2309 4252 6261 7823 9482 |
| 0549 1900 3246 5698 6792 8023 9674 | 0414 0957 2624 4263 6608 7875 9604 |
| 0580 2050 3261 5784 6862 8030 9728 | 0448 1222 2835 4300 6616 7967 9620 |
| 0686 2194 3294 5867 6920 8032 9812 | 0507 1292 2879 4505 6686 8246 9638 |
| 0719 2248 3662 5904 6927 8104 9883 | 0508 1485 2950 4702 6766 8411 9896 |
| 0860 2269 3684 5906 6934 8134 | 0549 1489 3059 5105 6778 8481 |
| 1016 2294 3794 6018 6954 8139 | 0576 1498 3162 5181 6809 8504 |
| 1399 2596 3797 6095 6959 8186 | 0588 1538 3338 5333 6873 8850 |
| 1409 2750 3909 6144 7075 8285 | 0600 1571 3854 5397 6929 8958 |
| 1484 2863 3961 6163 7175 8572 | 0612 1713 3896 5423 7096 9020 |

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:04/09/23

| DAY - THANGAM SERIES Dr No:203 | DAY - VAIRAM SERIES Dr No:62 |
|---|---|
| 1st Prize Rs.100000/- 897235 | 1st Prize Rs.50000/- 241548 |
| 2nd Prize Rs.7000/- 23245 | 2nd Prize Rs.7000/- 46892 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 09747 10504 15367 28094 29561 | 10374 31716 36072 46632 59434 |
| 68524 72884 82901 88682 98634 | 62366 63863 66150 84574 93195 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0202 1936 2344 4517 4970 5969 7073 | 1618 2251 2958 3756 5093 6266 6622 |
| 7111 7364 7581 | 7005 7390 7919 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0595 1012 2830 3191 3250 4408 4660 | 3027 3319 3712 4473 5372 5535 8466 |
| 4744 8698 9459 | 9033 9176 9632 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0284 1763 3813 5251 6720 7594 9007 | 0096 2143 3701 4792 6215 7096 8632 |
| 0299 1773 4003 5273 6767 7747 9043 | 0104 2246 3725 4901 6291 7176 8738 |
| 0366 1789 4080 5357 6955 7988 9241 | 0395 2342 3796 4930 6333 7183 8769 |
| 0528 1956 4180 5581 6968 8112 9500 | 0536 2379 3884 5133 6369 7329 9474 |
| 0678 2405 4240 5599 7151 8142 9644 | 0891 2790 3955 5137 6370 7389 9568 |
| 0742 2456 4257 5603 7196 8193 9645 | 0958 2797 3990 5141 6398 7401 9727 |
| 0746 2646 4312 5656 7212 8202 9726 | 1223 2851 4118 5463 6551 7612 9739 |
| 0755 2661 4496 5798 7293 8391 9788 | 1265 2887 4125 5560 6595 7715 9783 |
| 1113 3324 4526 5843 7297 8455 9793 | 1362 2996 4336 5652 6755 7759 9869 |
| 1160 3441 4648 5860 7336 8472 9983 | 1680 3086 4423 5682 6776 8035 9891 |
| 1329 3647 4865 6175 7346 8492 | 1902 3375 4508 5743 6790 8206 |
| 1442 3659 4918 6401 7368 8579 | 1959 3418 4518 5748 6835 8258 |
| 1506 3694 4966 6413 7405 8599 | 1975 3456 4733 5911 6850 8358 |
| 1722 3717 5221 6454 7423 8864 | 2062 3589 4749 6113 6988 8458 |
| 1728 3740 5225 6661 7477 8959 | 2069 3606 4757 6184 7033 8555 |

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:04/09/23

| DAY - NALLANERAM SERIES Dr No:203 | DAY - MANI SERIES Dr No:62 |
|---|---|
| 1st Prize Rs.50000/- 522105 | 1st Prize Rs.50000/- 417618 |
| 2nd Prize Rs.7000/- 52472 | 2nd Prize Rs.7000/- 55400 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 00386 06201 34940 45531 57039 | 06317 07618 25536 32108 34866 |
| 58002 58865 90006 90286 98912 | 43725 44250 52770 86636 90958 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0855 1406 1990 3128 3268 4858 6247 | 0050 0325 3021 5246 5582 6323 6549 |
| 7427 9692 9851 | 6552 7619 9623 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0566 0595 1486 2882 4056 7293 8050 | 2763 2960 3121 3417 5427 5455 5550 |
| 9104 9265 9271 | 8337 8916 9288 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0212 1978 2651 4434 5670 6528 8667 | 0040 1075 2490 3655 5689 6616 8606 |
| 0634 2001 2690 4452 5694 6930 8680 | 0064 1363 2593 3738 5751 6744 8727 |
| 0673 2071 2723 4510 5784 7438 8772 | 0313 1364 2603 4140 5775 7016 8811 |
| 0678 2106 2926 4683 5904 7457 8862 | 0360 1368 2762 4234 5842 7021 8927 |
| 0920 2123 3098 4794 5952 7532 8904 | 0361 1434 2764 4431 5955 7062 9448 |
| 0944 2179 3292 4895 6015 7573 8996 | 0672 1435 2897 4506 5967 7071 9618 |
| 1176 2199 3411 4905 6026 7676 9044 | 0693 1554 2921 4604 6044 7262 9749 |
| 1290 2283 3747 4968 6126 7700 9295 | 0696 1618 3017 4664 6070 7322 9752 |
| 1305 2309 3888 4970 6135 7915 9616 | 0709 1675 3143 4828 6105 7395 9915 |
| 1394 2425 4230 5096 6136 7936 9963 | 0715 1783 3221 4978 6120 7479 9972 |
| 1465 2444 4285 5161 6145 7941 | 0874 1894 3264 5120 6345 7516 |
| 1521 2488 4298 5227 6273 8049 | 0942 2229 3342 5302 6386 7595 |
| 1799 2501 4346 5382 6286 8501 | 0963 2288 3444 5511 6409 7614 |
| 1819 2527 4349 5580 6365 8625 | 1028 2367 3543 5638 6447 7873 |
| 1888 2613 4402 5616 6387 8666 | 1036 2423 3545 5647 6451 7900 |

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:04/09/23

| DAY - KUMARAN SERIES Dr No:203 | DAY - VISHNU SERIES Dr No:203 |
|---|---|
| 1st Prize Rs.50000/- 839102 | 1st Prize Rs.50000/- 962444 |
| 2nd Prize Rs.7000/- 22225 | 2nd Prize Rs.7000/- 56711 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 36267 46477 47127 54391 60700 | 03686 14326 31878 37615 38235 |
| 65959 77972 87384 92433 95328 | 41050 51559 67672 75272 98862 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0884 1140 1919 5269 5806 6324 6376 | 1232 2969 3533 3980 5939 6329 6458 |
| 7360 9033 9498 | 6836 7519 9148 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0139 3110 5555 5684 6618 6925 9243 | 0321 1039 2225 3809 5983 6093 8106 |
| 9489 9505 9677 | 8634 9370 9830 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0067 1689 2987 4153 5871 7388 8805 | 0144 1616 2901 4749 6265 7425 9194 |
| 0193 1705 3159 4216 5899 7570 8923 | 0382 1632 3024 4802 6405 7821 9302 |
| 0213 1830 3192 4413 6063 7573 9088 | 0521 1727 3026 4832 6430 7847 9321 |
| 0342 1954 3214 4464 6312 7649 9122 | 0627 1751 3053 4839 6923 7936 9418 |
| 0483 2127 3234 4859 6335 7969 9373 | 0718 1824 3120 4969 6948 7987 9460 |
| 0596 2139 3292 5038 6536 8018 9432 | 0864 1900 3370 5087 6987 8051 9650 |
| 0607 2336 3306 5228 6617 8023 9448 | 0985 1950 3612 5106 7029 8179 9724 |
| 0623 2356 3349 5332 6712 8400 9569 | 1135 2020 3742 5232 7087 8585 9768 |
| 0823 2384 3365 5347 6740 8448 9640 | 1188 2129 3835 5332 7116 8657 9847 |
| 0876 2541 3380 5476 6821 8551 9674 | 1334 2303 3971 5635 7163 8725 9921 |
| 0981 2664 3442 5529 6868 8584 | 1350 2415 4037 5778 7190 8762 |
| 1057 2687 3683 5581 6934 8662 | 1471 2535 4103 5901 7259 8941 |
| 1620 2690 3848 5699 7107 8703 | 1514 2757 4247 6107 7264 9044 |
| 1641 2800 3924 5715 7185 8759 | 1551 2813 4415 6169 7297 9054 |
| 1687 2916 4056 5796 7296 8780 | 1585 2861 4643 6207 7419 9161 |

SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:04/09/23

| DAY - SWARNALAXMI SERIES Dr No:203 | DAY - LION SERIES Dr No:62 |
|---|---|
| 1st Prize Rs.50000/- 742531 | 1st Prize Rs.50000/- 952435 |
| 2nd Prize Rs.7000/- 64855 | 2nd Prize Rs.7000/- 39132 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 18418 29724 31206 42141 53237 | 17320 28411 39659 41575 52622 |
| 64332 75317 75622 86549 97816 | 63812 74758 85307 85503 96866 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0421 1416 2055 3859 3923 5104 5435 | 1987 2456 2465 2723 3925 5517 8954 |
| 5651 8170 9387 | 9040 9234 9982 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0116 0373 3293 4449 4467 5097 5921 | 0281 6143 6342 7808 8352 8362 8517 |
| 5931 8424 9314 | 9217 9460 9648 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0094 1386 3302 4347 6001 7544 8788 | 0027 1102 3023 4191 6339 7908 9024 |
| 0157 1921 3328 4385 6172 7603 8900 | 0072 1143 3055 4300 6411 7968 9053 |
| 0287 1928 3377 4411 6561 7649 9327 | 0074 1256 3131 4313 6478 7992 9319 |
| 0336 2031 3449 4574 6564 7779 9346 | 0111 1332 3191 4340 6697 8032 9368 |
| 0441 2212 3490 4773 6611 7792 9433 | 0177 1435 3204 4408 6737 8157 9370 |
| 0609 2261 3583 4951 6665 7837 9556 | 0229 1541 3320 4868 6869 8221 9463 |
| 0705 2446 3871 5046 6724 7966 9557 | 0436 1647 3338 4953 6936 8365 9498 |
| 0751 2478 3976 5146 6795 8060 9696 | 0468 1649 3394 4971 7126 8405 9736 |
| 0777 2577 4006 5173 7080 8195 9818 | 0626 2115 3537 5145 7144 8435 9966 |
| 0836 2588 4150 5216 7087 8267 9953 | 0670 2175 3578 5291 7199 8506 9977 |
| 0928 2677 4182 5340 7262 8384 | 0681 2266 3673 5342 7201 8653 |
| 1198 2859 4199 5376 7350 8464 | 0702 2610 3967 5383 7428 8723 |
| 1205 2911 4208 5513 7362 8524 | 0847 2729 4032 5726 7650 8829 |
| 1216 2947 4251 5558 7408 8531 | 0889 2744 4068 6009 7822 8915 |
| 1317 3007 4340 5961 7510 8608 | 1097 2922 4146 6034 7859 8923 |

# ముంచెత్తిన వాన

≫ నుండి వస్తున్న వరద నీటితో ప్రాజెక్టుల్లో నీటి మట్టాలు క్రమేపీ పెరుగుతున్నాయి. శ్రీరాంసాగర్, కడెం ప్రాజెక్టులకు వరద పోటెత్తుతోంది. పలు జిల్లాల్లో వరద ముంపులో పంట పొలాలు మునిగిపోయాయి. సిరిసిల్లా కేంద్రానికి చెందిన పడిగె సతీశ్ (31) స్నేహితులతో కలిసి బయటకు వెళ్లగా ఒక్కసారిగా ఉరుములు, మెరుపులతో భారీ వర్షం కువరడంతో వారంతా చెట్టుకిందకు వెళ్లరు. అదే సమయంలో పిడుగు పడటంతో సతీష్ అక్కడిక్కడే ప్రాణాలు కోల్పోయారు. అలాగే ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం ఎనగొందికి చెందిన ఎ గోవిందరావు (28) పిడుగు పడటంతో వెంటనే మృతి చెందారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాపై వరుణుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. నిజామాబాద్‌లో ఎడతెరిపిలేని వర్షాలకు పాఠశాలలకు సెలవులు ప్రకటించారు. తెల్లవారు జాము నుండి కుండపోత వర్షం కురుస్తోంది. నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో తెల్లవారు జామున నుండి ఎడతెరిపి లేని వర్షం కురుస్తోంది. ఇందల్‌వాయి, డిచ్‌పల్లి, దర్పల్లి, సిరికొండ, జక్రాన్‌పల్లి తదితర మండలాల్లో భారీ వర్షాలకు రహదారలన్నీ జలమయం అయ్యాయి. పలు ప్రాంతాలకు రాకపోకలు నిలిచిపోయాయి. సిరికొండ మండలం చిమనుపల్లిలో కుంభవృష్టిగా వాన పడింది. అలాగే కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా వర్షాలు ఎడతెరిపి లేకుండా కురుస్తున్నాయి. జుక్కల్ నుంబి బస్వాపూర్ మధ్యలో వంతెన పనులు నిలిచిపోయాయి. ప్రత్యమ్నాయ రోడ్డు వర్షం వల్ల కోతకు గురికావడంతో రాకపోలకు అంతరాయం ఏర్పడింది. జిల్లాలోని ఎల్లారెడ్డి, నాగిరెడ్డిపేట్, నిజాంసాగర్, రుద్రరం, పిట్లం, గాంధారి, బాన్సువాడ, జుక్కల్, తడ్వాయి, బీర్కూర్ మండలాల్లో విస్తృతంగా వర్షం పడుతోంది. కాగా ఎడతెరిపి లేకుండా కొడుతున్న భారీ వర్షాలకు జగిత్యాల జిల్లా తడిసిముద్దవుతోంది. కోరుట్ల నియోజకవర్గంలోని మెట్‌పల్లి, కోరుట్ల ప్రాంతాల్లో పెద్ద ఎత్తున వరద నీరు ప్రవహించడంతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. దీనికితోడు మురికి కాలువలు నిండి వరద నీటికి జత కావడంతో రోడ్లపైకి భారీగా నీరు చేరింది. దీంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. మెట్‌పల్లిలోని చైతన్యనగర్, సాయిరాం కాలనీ, హనుమాన్‌నగర్, ఇందిరాప్రియదర్శిని కాలనీ, కోరుట్లలోని ముత్యాలవాడ, ప్రకాశం రోడ్, ఆదర్శనగర్ తదితర ప్రాంతాల్లో భారీ వర్షాలకు వరద నీరు వీధుల్లో చేరింది. మోకాలి వరకూ నీరు చేరడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. భాగ్యనగరం హైదరాబాద్‌లోని వివిధ ప్రాంతాల్లో ఉదయం నుండి వర్షం కురుస్తోంది. ఎడతెరిపి లేని వర్షాల కారణంగా ఉద్యోగులు, విద్యార్థులు, వివిధ పనుల నిమిత్తం బయటకు వెళ్లేవారు తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారు. రోడ్లపైకి నీరు నిలిచిపోవడంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. ముఖ్యమైన ప్రాంతాల్లో భారీగా వాహనాలు నిలిచిపోయాయి. కూకట్‌పల్లి నుండి గచ్చిబౌలి వెళ్లే రూట్ అయితే స్టక్ అయిపోయింది. కూకట్‌పల్లి నుండి అమీర్‌పేట్, ఖైరతాబాద్ మీదుగా కోఠి వెళ్లే రోడ్‌లో వాహనదారులు నరకం అనుభవిస్తున్నారు. అమీర్‌పేట్ నుండి మాదాపూర్ వెళ్లే మార్గంతో పాటు, పంజాగుట్ట నుండి కొండాపూర్ రోడ్డు, సికింద్రాబాద్ నుండి జూబ్లీహిల్స్, మాదాపూర్ మీదుగా హైటెక్ సిటీ వెళ్లే రోడ్ మొత్తం వాహనాలతో బ్లాక్ అయింది. అదేవిధంగా వనపర్తి జిల్లా ఆ్లాగణపవరం మండలంలో వర్షాలకు వాగులు పొంగిపొర్లుతున్నాయి. నల్లగొండ జిల్లాలోని పలు మండలాల్లో ముసురుతో పాటు, భారీ వర్షం కురిసింది. మర్రిగూడ మండలంలో వందల ఎకరాల్లో పత్తి, పంట పొలాలు పూర్గిగ నీట మునిగాయి. రంగారెడ్డి జిల్లాలో కొందుర్గు మండలంలో వాగును దాటే క్రమంలో ఇద్దరి బైకులు నీటి ఉధృతికి కొట్టుకుపోయాయి. ఇద్దరు యువకులు మాత్రం ప్రాణాలతో బయటపడ్డారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలో రైతు బజారు జలమయం అయింది.

ఈశాన్య బంగాళాఖాతం, దాని పరిసర ప్రాంతాల్లో కేంద్రీకృతమై ఉన్న ఆవర్తనం ప్రభావం వల్ల పశ్చిమ, వాయువ్య బంగాళాఖాతంలో రాబోయే కొద్ది గంటల్లో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉన్నట్లు వాతావరణ కేంద్రం ప్రకటించింది. ప్రస్తుతం ఆవర్తనం సముద్ర మట్టానికి 7,6 కిలోమీటర్ల ఎత్తులో కొనసాగుతోంది.. వీటి ప్రభావంతో తెలంగాణలో మరో మూడు రోజుల పాటు భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయని వెల్లడించింది. ఇప్పటికే తెలంగాణ రాష్ట్రంలో భారీగా కురుస్తున్న వర్షాలతో ఆరంజ్ అలర్ట్ కొనసాగుతోంది. ఇది మరో 48 గంటల పాటు కొనసాగుతుందని వాతావరణ కేంద్రం హెచ్చరించింది. రాష్ట్రంలోని సిరిసిల్లా, నిర్మల్, ఉమ్మడి మెదక్, జగిత్యాల, కరీంనగర్, పెద్దపల్లి, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్‌నగర్, నారాయణ్‌పేట్, ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, భూపాలపల్లి, ములుగు, నల్లగొండ, సూర్యాపేట్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట్, భువనగిరి, రంగారెడ్డి, నాగర్‌కర్నూల్, వనపర్తి, గద్వాల జిల్లాలకు అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని స్పష్టం చేసింది.




ఆటో రిక్షాల స్టాండ్లను తొలగించడంతో సోమవారం పాట్నా జంక్షన్ వద్ద భారీగా వాహనాలను పార్క్ చేసి నిరసన తెలిపిన డ్రైవర్లు

## గద్వాల ఎమ్మెల్యేగా డికె అరుణ

≫ జోగులాంబ గద్వాల జిల్లాలోని బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ మీడియా సమావేశంలో మాట్లాడారు. కేంద్ర ఎన్నికల చీఫ్ ఎలక్ట్రోరల్ ఆదేశాలను అమలు చేస్తూ తనను గద్వాల ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసేందుకు రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్,కార్యదర్శి అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ ఆదేశాలను వెంటనే అమలు చేయాలని డికె అరుణ డిమాండ్ చేశారు. అలాగే త్వరలో తాను అసెంబ్లీ సెక్రటరీని కలవబోతున్నట్లు వెల్లడించారు. గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్‌రెడ్డి ఎన్నికను రద్దు చేస్తూ హైకోర్టు తీర్పు వెలువరించిన విషయం తెలిసిందే. అయితే రెండో స్థానంలో ఉన్న అప్పటి కాంగ్రెస్ అభ్యర్థి డికె అరుణను ఎమ్మెల్యేగా హైకోర్టు ప్రకటించింది. తప్పుడు అఫిడవిట్ దాఖలు చేశారంటూ ఎమ్మెల్యే కృష్ణ మోహన్‌రెడ్డి అంశంలో ఈ తీర్పును వెలువరించింది. ప్రజాప్రాతినిధ్య చట్టం ఉల్లంఘించినందున రూ.2లక్షల 50వేలు జరిమానా చెల్లించడంతో పాటు... పిటీషనర్ డికె అరుణకు రూ.50వేలు చెల్లించాలని న్యాయస్థానం ఆదేశించింది. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ తరఫున గద్వాల నియోజకవర్గం నుంచి బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి పోటీ చేశారు. అలాగే కాంగ్రెస్ నుంచి డికె అరుణ పోటీ చేశారు. డికె అరుణపై కృష్ణ మోహన్‌రెడ్డి 28వేల ఓట్ల తేడాతో గెలుపొందారు. అయితే ఎన్నికల అఫిడవిట్‌లో కృష్ణమోహన్‌రెడ్డి తన ఆస్తులు,చలాన్లు,అప్పుల వివరాలను ఉద్దేశపూర్వకంగా దాచి పెట్టారని డికె అరుణ 2019లో హైకోర్టులో పిటీషన్ వేశారు. ఈవీఎంలు కూడా ట్యాంపరింగ్ అయ్యాయని, వీవీ ప్యాట్‌లు లెక్కించాలని ఆమె కోరారు. హైకోర్టులో ఎన్నిక వివాదంపై విచారణ జరుగుతుండగానే ఆమె బిజెపిలో చేరారు. కాగా, హైకోర్టు తీర్పుపై స్పందించిన ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి సుప్రీంకోర్టుకు వెళ్లనున్నట్లు మొదట్లో తెలిపారు. అయితే తీర్పుపై కృష్ణమోహన్‌రెడ్డి ఇంత వరకు సుప్రీంకోర్టుకు వెళ్లకపోవడంతో సీఈసీ ఈ ఆదేశాలు ఇచ్చినట్లు సమాచారం, కాగా, ఆ తీర్పును అమలు చేస్తే డికె అరుణ సాంకేతికంగా కాంగ్రెస్ ఎమ్మెల్యే అవుతారు. ఆమెను కాంగ్రెస్ ఎమ్మెల్యేగానే పరిగణించాల్సి ఉంటుంది.

## సిడబ్ల్యుసి భేటీకి హైదరాబాద్‌లో ఏర్పాట్లు

≫ తెలిపారు. కాంగ్రెస్‌లో వైఎస్సార్ తెలంగాణ పార్టీ విలీనంపై వేచి చూడాలనాన నరు. కాగా, షర్మిల గత నెల 31న సోనియాగాంధీతో భేటీ అయ్యారు. తర్వాత షర్మిల మీడియాతో మాట్లాడుతూ సోనియాతో నిర్మాణాత్మక చర్చలు జరిగాయన్నారు. ఈ నేపథ్యంలో షర్మిల తన పార్టీని కాంగ్రెస్‌లో విలీనం చేసే దిశగా వెళ్తోందని ప్రచారం సాగుతోంది. కానీ కేసీ వేణుగోపాల్ వ్యాఖ్యలు దానికి భిన్నంగా ఉన్నాయి.



బిజెపి 'కలశ్ యాత్ర'లో భాగంగా సోమవారం పంజాబ్‌లోని ఫగ్వారాలో మట్టిని సేకరిస్తున్న కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్

## వారం - వర్జ్యం

**5-9-2023 మంగళవారం**
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
నిజ శ్రావణ మాసం, కృష్ణ పక్షం, కార్తె పుబ్బ
షష్ఠి రా.08-14; భరణి మ.02-22
వర్జ్యం రా.02-19 ల 03-54
రా.కా. మ.3-00 ల 4-30 వ
యమగండం ఉ.9-00 ల 10-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
రా.10-48 - 11-36

## వార్తాఫలం

**మేషం:** వ్యాపారులకు రుణాలు లభిస్తాయి. అనుకోని సంఘటనలు జరుగుతాయి.

**వృషభం:** శారీరక శ్రమ అధికం. ఉద్యోగంలో ఒడుదుడుకులు వుంటాయి.

**మిథునం:** వ్యాపారులకు యథాతథంగా ఉంటుంది. విద్యార్థులకు శుభ యోగం.

**కర్కాటకం:** శుభ కార్యాలకు అనుకూలం. బంధు, మిత్రులను కలుసుకుంటారు.

**సింహం:** క్రయ-విక్రయాలు బాగుంటాయి. భాగస్వామ్య వ్యాపారులకు లాభం.

**కన్య:** రుణాలు తీర్చడంలో సమస్యలు. కుటుంబంలో మనస్పర్థలకు అవకాశం.

**తుల:** ధన లాభం. ఉద్యోగులకు బాగుంటుంది. శుభ కార్యాల్లో పాల్గొంటారు.

**వృశ్చికం:** దేశాంతర ప్రయాణ సూచనలు ఉన్నాయి. మిత్రులను కలుసుకుంటారు.

**ధనుస్సు:** ఆరోగ్య సమస్యలు ఉంటాయి. ఉద్యోగంలో పని వత్తిడి.

**మకరం:** బంధు, మిత్రులను కలుసుకుంటారు. ఉద్యోగం లభిస్తుంది.

**కుంభం:** శత్రుబాధలు సమసిపోతాయి. తొందరపడి నిర్ణయాలు తీసుకోకండి.

**మీనం:** వ్యాపారులకు లాభం. కుటుంబంలో ప్రశాంతత ఏర్పడుతుంది.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## కోటీశ్వర పార్టీ 'కమలం'

≫ అప్పులు 41.95కోట్లవరకూ ఉన్నట్లు కాంగ్రెస్ ప్రకటిస్తే సిపిఎం 12.21కోట్లు, బిజెపికి 5.17 కోట్లు అప్పులున్నట్లు ప్రకటించాయి. ఐదు పార్టీలకు 2022లో రుణాలు తగ్గాయి. కాంగ్రెస్‌పార్టీకి 29.63 కోట్లు, బిజెపి 6.035 కోట్లు, సిపిఎం 3.899 కోట్లు, ఎఐటిసి 1.30 కోట్లు, ఎన్సీపికి రూ.1లక్ష మేర రుణాలు తగ్గినట్లు చూపించాయి. 2020 నుంచి 2022 వరకూ సిపిఐ 6.28 లక్షలమేర అప్పులున్నాయని ప్రకటిస్తే బిఎస్పీ, ఎన్పీపీలు రుణాలు లేవని వెల్లడించాయి. జాతీయ పార్టీలకు ఉన్న రిజర్వునిధులు 7194.064 కోట్లుగా ఉంటే గత ఏడాది చివరినాటికి 8766.494 కోట్లకు పెరిగాయి. ప్రస్తుతం బిజెపికే ఎక్కువ రిజర్వు నిధి ఉంది. 6041.64 కోట్లుగా ఉంది. కాంగ్రెస్‌కు 763.73 కోట్లు, సిపిఎంకు 723.56 కోట్లు రిజర్వునిధి ఉన్నట్లు ప్రకటించాయి. నేషనల్ పీపుల్స్ పార్టీ రిజర్వునిధి 1.825 కోట్లుగా ఉందని ప్రకటిస్తే సిపిఐ తమకు 15.6752కోట్లు ఉన్నట్లు ప్రకటించాయి. స్థిరాస్తులకు సంబంధించి కొన్ని పార్టీలు సమగ్ర వివరాలను కూడా అందించలేదని తెలుస్తోంది.

## బెయిల్ పిటిషన్ కొట్టివేత

≫ కలిగించింది. మరోవైపు వివేకా హత్య కేసులో సహ నిందితుడుగా వున్న అవినాష్ రెడ్డి తెలంగాణ హైకోర్టు ఇచ్చిన ముందస్తు బెయిల్‌ను రద్దు చేయాలని సిబిఐ దాఖలు చేసిన పిటిషన్‌పై ఈ నెల 11వ తేదీన సుప్రీం కోర్టులో విచారణ జరగనుంది.

## మన నేల.. మన దేశం

≫ విజయ వంతంగా నిర్వహించుకున్నట్లు తెలిపారు.కులమతాలతో సంబంధం లేకుండా దేశ సమగ్రతను చాటుతూ యావత్ దేశం జరుపుకుందన్నారు.దీంట్లో భాగంగానే ఈసారి మేరీమాటి..మేరా దేశ్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు.మనం పుట్టిన నేల...మనల్ని కన్నదేశం పట్ల ప్రతి ఒకరికి గౌరవ భావం ఉండాలన్నారు.ఇది భవిష్యత్తు తరాలకు స్ఫూర్తి నిస్తుందని,దేశ ప్రధాన మంత్రి నరేంద్రమోడి ఆలోచన మేరకు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ప్రతి ఒకరు భాగ్యస్వామ్యులు కావాలన్నారు.దేశ స్వాతంత్రం పోరాట ఘట్టాలను,మొదలుకుని,నేటి అభివృద్ధి పథంలో ప్రయాణం వరకు ప్రతి అంశాన్ని దేశ ప్రజలకు గుర్తు చేయడం భారత ప్రభుత్వ ఉద్దేశమన్నారు.ఈమట్టిని సేకరించి ఢీల్లి వేదికగా 75వేల మొక్కలు నాటి మహనీయుల త్యాగల్ని స్మరించుకునేలా వారి నుంచి స్ఫూర్తి పొందెందుకు అమృత వనం ఢీల్లిలో ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున్న పాల్గొన్నారు.



# భారీ ఉరుములకు ఒడిశాలో 12 మంది మృతి

## 14 మందికి తీవ్రగాయాలు

## రెండుగంటల్లోనే 61వేల ఉరుములు

**భువనేశ్వర్, సెప్టెంబరు 4:** రాష్ట్రంలో కేవలం రెండు గంటల్లోనే 61 వేల సార్లు ఉరుములు మెరుపులు సంభవించాయని, వీటిధాటికి 12 మంది చనిపోయినట్లు ప్రభుత్వంప్రకటించింది. మరో 14 మందికి తీవ్ర గాయాలయినట్లు ప్రత్యేక రిలీఫ్‌కమిషనర్ సత్యబ్రత సాహు తెలిపారు. ఈనెల ఏడవ తేదీవరకూ రాష్ట్రంలో మరింతగా వాతావరణ మార్పులు ఉధృతంగా ఉంటాయని వాతావరణశాఖ హెచ్చరికలు జారీచేసింది. బంగాళా ఖాతంలో తుపాను సంభవించే వాతావరణం ఉందని, వచ్చే 489 గంటల్లో రానురాను అల్పపీడన స్థాయికి చేరుతుందని దీనివల్ల భారీస్థాయిలో వర్షాలు కురుస్తాయని ఐఎంఎడి హెచ్చరించింది. అత్యధిక వర్షపాతం నమోదుకావడంతో ఇప్పటికే యెల్లో హెచ్చరికలు జారీచేసామని, ఈనెల ఏడవ తేదీవరకూ రాష్ట్రంలోని తీరప్రాంత జిల్లాలకు హెచ్చరికలు జారీచేసామన్నారు. ఇళ్లలోనే ప్రజలుండాలని, బయట ఉంటే వెంటనే షెల్టర్లలోకికానీ, భవనాల్లోకి కానీ మారిపోవాలని, తీవ్రస్థాయిలో ఉరుములుమెరుపులు ఉంటాయని హెచ్చరించింది. విద్యుత్ సామగ్రికి చేరువగా ఉండవచ్చని, ఫోన్లను కూడా ఛార్జింగ్‌లోనే కొనసాగించవద్దని చెట్లకింద, పొదలమధ్యలో తలదాచుకోవద్దని సూచించారు. డ్రైవింగ్‌లో ఉంటే కార్లను పక్కనే పెట్టుకోవాలన్నారు. పడవల్లో ఉన్నా, ఈతలో ఉన్నా వెంటనే బయటికి వచ్చేయాలని వాతావరణశాఖ హెచ్చరించింది. వినికిడి సమస్య, కంటిచూపు వంటివాటిని తరచూ పరీక్షించుకోవాలనిసూచించింది. ఎక్కువగా ఖుర్దాజిల్లాలోనే ఈ భారీ ఉరుములు వచ్చాయి. బాలాంగిర్‌లో ఇద్దరు, అంగుల్, బౌధ్, ఢెంకనాల్, గజపతి, జగత్సింగ్‌పూర్, పూరి, ప్రాంతాల్లో ఒక్కొక్కరుచొప్పున చచనిపోయినట్లు స్పెషల్‌కమిషనర్ తెలిపారు. వీరితోపాటు ఎనిమిది పశువులు కూడాచనిపోయాయి. మృతుల కుటుంబాలకు నాలుగు లక్షల చొప్పున పరిహారం అందిస్తామని తెలిపారు. సుదీర్ఘ వ్యవధి తర్వాత రుతుపవనాలు సాధారణస్థాయికి చేరిన తర్వాత సంభవించే ఇలాంటి మెరుపులు అత్యంత అరుదుగా ఉన్నాయన్నారు. శీతల ఉష్ణవాతావరణాలు రెండూ ఢీకొనడం వల్లనే ఇలాంటి ఉరుములవ స్థాయని వాతావరణ శాస్త్రవేత్తలు వెల్లడించారు.

# పాలిటెక్నిక్ లెక్చరర్ల పరీక్షకు 56 శాతం మంది హాజరు

## జూనియర్ లెక్చరర్ల పరీక్ష అభ్యర్థులకు హాల్‌టిక్కెట్లు

## తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్

**హైదరాబాద్, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:** తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్‌సీ) నిర్వహిస్తున్న ప్రభుత్వ పాలిటెక్నిక్ లెక్చరర్స్ పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్టు కమిషన్ ప్రకటించింది. సోమవారం ఉదయం పేపర్–1 పరీక్షను మధ్యాహ్నం పేపర్–2 పరీక్షను నిర్వహించారు. ఉదయం జరిగిన పేపర్–1 పరీక్షకు 17,179 మంది దరఖాస్తు చేసుకోగా ఖవరిలో 9642 మంది(56.12 శాతం)హాజరయ్యారు. మధ్యాహ్నం నిర్వహించిన పేపర్–2 పరీక్షకు 17,179 మంది దరఖాస్తు చేసుకుంటే వారిలో 9690 మంది(56.40 శాతం) పరీక్షకు హాజరైనట్టు కమిషన్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొంది.

**జూనియర్ లెక్చరర్స్ అభ్యర్థులకు అందుబాటులో హాల్‌టికెట్లు**

తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లోని జూనియర్ లెక్చరర్ పోస్టుల భర్తీ కోసం ఈ నెల 12 నుంచి అక్టోబర్ 3 వరకు జూనియర్ లెక్చరర్స్ రిక్రూట్‌మెంట్ పరీక్షలను నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. అందులో భాగంగా జూనియర్ లెక్చరర్ పరీక్షలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు తమ హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవడానికి అవకాశం కల్పించినట్టు కమిషన్ సోమవారం ఒక ప్రకటనలో స్పష్టం చేసింది. కమిషన్ వెబ్‌సైట్ నుంచి అభ్యర్థులు తమ హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని తెలిపింది. ప్రతిపరీక్షకు వారంరోజుల ముందు నుంచి సంబంధిత సబ్జెక్టు హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవడానికి అవకాశం కల్పించినట్టు కమిషన్ పేర్కొంది.

# స్వర్ణకారుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

## రాష్ట్ర స్వర్ణకార సంఘం అధ్యక్షుడు రాఘవాచారి

**హైదరాబాద్ (ధర్నాచౌక్), సెప్టెంబరు 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలో స్వర్ణకారులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర స్వర్ణకార సంఘం అధ్యక్షులు వింజమూరు రాఘవాచారి డిమాండ్ చేశారు. సోమవారం తెలంగాణ స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ ధర్నాను దేశించి ఆయన మాట్లాడుతూ కార్పొరేట్ జ్యూవెలరీ షాపుల మూలంగా స్వర్ణకారులు ఉపాధి కోల్పోయి, రోడ్డు పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం



ధర్నానుద్దేశించి ప్రసంగిస్తున్న రాష్ట్ర స్వర్ణకార సంఘం అధ్యక్షుడు వింజమూరు రాఘవాచారి

చేశారు. జీవో నెంబర్ 272లో ఉన్న లోపాలను సవరించి, దానిని పటిష్టంగా అమలుచేయాలని, స్వర్ణకారులపై జరుగుతున్న పోలీస్‌వేధింపు లను అరికట్టాలని కోరారు. స్వర్ణకారుల సమస్యల పరిష్కారానికై స్వర్ణకారుల సంక్షేమ బోర్డు తక్షణమే ఏర్పాటుచేయాలని, చేనేత, గీత కార్మికులకు అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు తమకు కూడా వర్తింపచేయాలని విజ్ఞప్తి చేశారు. స్వర్ణకారుల చేతి వృత్తులను కాపాడేందుకు పుస్తెలు, మట్టెలు, ప్రధానపు ఉంగరాలు, లక్ష్మీరూపులు స్వర్ణకారులే తయారు చేసే విధంగా జీవో తీసుకురావాలని కోరారు.

తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించి, స్వర్ణకారుల ఆత్మహత్యలు అరికట్టాలని, లేనిపక్షం పెద్ద ఎత్తున ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు రామదాసు లక్ష్మణచారి, రవి ప్రశాంత్‌చారి, రాగిఫణి సతీష్, నాగరాజు, పోతులూరి చారి, శ్రీకాంత్‌చారి, సంతోష్‌కుమార్, బాలబ్రహ్మాచారి, భీష్మాచారి, వెంకటాచారి, శ్రీహరి, జంగాచారి, వినోద్‌కుమార్, ప్రవీణ్‌చారి తదితరులు పాల్గొన్నారు.

# జి-20 వేళ సరిహద్దుల్లో వాయుసేన గర్జన

## ● యుద్ధ విన్యాసాలు మొదలుపెట్టిన భారత్!



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 4:** జి–20 సదస్సు మరికొన్ని రోజుల్లో ఢిల్లీలో ప్రారంభం కానున్న వేళ చైనా, పాక్ సరిహద్దుల్లో భారత్ దళాలు భారీగా యుద్ధ విన్యాసాలను మొదలుపెట్టాయి. వీటిల్లో వాయుసేనకు చెందిన రఫేల్ ఫైటర్ విమానాలు, ఎస్ 400, ఎంఆర్ఎస్ఎఎం, స్పైడర్ వంటి ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలు పాల్గొన్నాయి. దీంతో పాటు ఆర్మీ ప్రత్యేక ఫార్మేషన్స్‌తో డ్రిల్స్ చేస్తోంది. త్రిశూల్ పేరిట చేపట్టిన ఈ గగనతల యుద్ధ విన్యాసాలను సెప్టెంబర్ 4 నుంచి 14తేదీ వరకు నిర్వహిస్తామని రక్షణశాఖ వర్గాలు వెల్లడించాయి. 8 నుండి 10వ తేదీ వరకు జి20 సదస్సు జరగనున్న విషయం తెలిసిందే. ఈ యుద్ధ విన్యాసాల కోసం పాకిస్థాన్, చైనా సరిహద్దుల్లో వాయుసేన తన ఆయుధాలు, కమ్యూనికేషన్ నెట్‌వర్క్‌ను మోహరించింది. ఇది న్యూఢిల్లీకి భద్రత కల్పించే గగనతల రక్షణ వ్యవస్థతో సమన్వయం చేసుకొంటూ పనిచేస్తుంది. ఇప్పటికే దేశ రాజధాని చుట్టుపక్కల భారీగా వాయుసేన తన వనరునలను మోహరించింది. వీటిల్లో భాగంగా ఢిల్లీ వద్ద రఫేల్, మిరాజ్ 2000 విమానాలు కాంబాట్ ఎయిర్‌పెట్రోల్స్ నిర్వహిస్తున్నాయి. దీనికి తోడు యాంటీ ఎయిర్ క్రాఫ్ట్ గన్స్, ఆకాశ్, ఎంఆర్ఎస్ఎఎంలు మోహరించారు. వీటితో పాటు అవాక్స్ వ్యవస్థలు పహారా కాస్తూ గగనతలాన్ని కంటికి రెప్పలా కాపాడుతున్నాయి. కొన్ని కీలక ప్రదేశాల్లో యాంటీడ్రోన్ వ్యవస్థలను కూడా సిద్ధం చేశారు. ఓ పక్క వాయుసేన త్రిశూల్ విన్యాసాలు నిర్వహిస్తుండగా మరోవైపు ఆర్మీ లద్దాఖ్ ప్రాంతంలో ప్రత్యేకంగా ట్రెనింగ్ ఎక్స్‌ర్‌సైజ్‌లను నిర్వహిస్తోంది. వీటి కోసం అదనపు బలగాలు ఈ ప్రాంతానికి తరలివచ్చాయి. దీంతో పాటు రొటేషన్‌లో భాగంగా ఇక్కడి నుంచి వెళ్లాల్సి న బలగాలను తాత్కాలికంగా కొనసాగిస్తున్నారు. వీటిల్లో పర్వత యుద్ధతంత్ర బృందాలు, పారా స్పెషల్ కమాండో బృందాలు కూడా ఉన్నాయి. ప్రపంచంలోని అగ్రనేతలు హాజరువుతున్న జి20 శిఖరాగ్ర సదస్సు ప్రాంతంలో గగనతల రక్షణ బాధ్యతలను వాయుసేన స్వీకరించిన విషయం తెలిసిందే. ఇటీవల కాలంలో ఈ స్థాయిలో ప్రపంచ నేతలు హాజరయ్యే సదస్సు జరగడం ఇదే తొలిసారి. 1983లో చివరిసారిగా భారత్ దాదాపు 70 మంది ప్రపంచ నాయకులకు ఆతిథ్యం ఇస్తూ నామ్ సదస్సు నిర్వహించింది. ఆ తర్వాత భారీ సదస్సులు ఏమీ జరగలేదు.

## యాదాద్రికి దీటుగా

# వల్మిడి సీతారామచంద్రస్వామి ఆలయ అభివృద్ధి

## ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు

**పాలకుర్తి, సెప్టెంబరు 4, ప్రభాతవార్త :** యాదాద్రికి ధీటుగా వల్మిడిలోని శ్రీసీతా రామచంద్రస్వామి ఆలయాన్ని అభివృద్ధి చేయడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నా మని ఆర్థిక, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి టి.హరీశ్‌రావు పేర్కొన్నారు. సోమవారం జనగామ జిల్లా పాలకుర్తి మండలం వల్మిడి గుట్టపై నూతనంగా నిర్మించిన శ్రీసీతా రామచంద్రస్వామి దేవాలయంలో త్రిదండి చినజీయర్‌స్వామి వారి మంగళశాసనములచే శ్రీ సీతారామాంజనేయ విగ్రహాల



సోమవారం వల్మిడిగుట్టపై నిర్వహించిన శ్రీసీతారామాంజనేయ విగ్రహాల ప్రతిష్ఠాపన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతున్న త్రిదండి చినజీయర్‌స్వామి. వేదికపై మంత్రులు హరీశ్‌రావు, ఎర్రబెల్లి దయాకర్‌రావు, సత్యవతిరాథోడ్ తదితరులు

ప్రతిష్ఠాపన మహోత్సవ కార్యక్రమం అంగరంగవైభవంగా జరిగింది. మంత్రి దయాకర్‌రావు నేతృత్వంలో శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో జరిగిన సీతారాముల విగ్రహాల పునఃప్రతిష్ఠాపన, దేవాలయ పునఃప్రారంభోత్స వానికి త్రిదండి చినజీయర్ స్వామి, మంత్రులు టి.హరీశ్‌రావు, ఇంద్రకరణ్‌రెడ్డి, సత్యవతిరాథోడ్, రాష్ట్ర ఆరోగ్య ట్రస్టు చైర్మన్ డాక్టర్ ఎన్.సుధాకర్‌రావు, మైహోమ్ అధినేత రామేశ్వరరావు, జడ్పీ చైర్మన్ సంపత్‌రెడ్డి, రాజ్యసభ మాజీ సభ్యుడు ఆనందభాస్కర్, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి, ఎమ్మెల్యే రాజయ్య హాజరయ్యారు. వారిని అత్యంతవైభవంగా అర్చకుల వేదమంత్రాలు, మంగళ వాయిద్యాల నడుమ పూర్ణకుంభంతో మంత్రి దయాకర్‌రావు, జిల్లా కలెక్టర్ శివలింగయ్య ఆహ్వానించారు. ముందుగా త్రిదండి చిన్నజీయర్ స్వామి కొత్తఆ నిర్మించిన శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో వేదమంత్రోచ్చరణల నడుమ సీతారాముల విగ్రహాన్ని ప్రతిష్ఠ చేశారు. అనంతరం ఆలయ సన్నిధిలో ఇతర విగ్రహాలను ఆలయ గోపురంపై కలశాన్ని చినజీయర్‌స్వామి ప్రతిష్ఠించారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ రాష్ట్రంలో పురాతన దేవాలయాల అభివృద్ధితోపాటు నూతనంగా నిర్మిస్తున్న దేవాలయాలకు అత్యంత నిధులు మంజూరు చేస్తున్నామని గుర్తుచేశారు.

దేవాలయాలలో మౌలిక వసతుల కల్పన భక్తులకు అన్ని సౌకర్యాల ఏర్పాటుకు ప్రభుత్వం తగిన కృషి చేస్తుందన్నారు. దేవాలయాల నిర్మాణమే కాకుండా జీర్ణదశలో ఉన్న దేవాలయాలకు ధూప దీప నైవేద్యం కింద ఇప్పటికే ఏడువేల దేవాలయాలకు నిదులు చెల్లిస్తున్నామన్నారు. గతంలో ధూప దీపాల కింద ఆరువేలు ఉండేదని దానిని రూ.10వేలకు పెంచారని మంత్రి తెలిపారు. రాష్ట్ర సీఎం ఆలయాలు నిర్మాణం చేస్తూ ప్రజల్లో భక్తీభావాన్ని పెంచుతున్నారన్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రి అయిన ఈ పదేండ్లలో రాష్ట్రంలో ఎటువంటి కరువు కరువు కాటకాలు రాలేదని, ఆ దేవుడి ఆశీస్సులు కృప రాష్ట్రం, రాష్ట్ర ప్రజలపై ఉందన్నారు. మణుల గుట్టపై రామానుజ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని చిన జీయర్ స్వామి కోరగా మణుల గుట్టపై నిర్మాణం చేపట్టి సీతారామచంద్రస్వామి కొండ నుంచి మణులు గుట్టను కలుపుతూ వేలాడే వంతెన నిర్మాణం చేపడుతామని మంత్రి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. మంత్రి దయాకర్‌రావు ఆధ్వర్యంలో పాలకుర్తి అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని, పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధిలో పట్టు వదలని విక్రమార్కుడిలా కృషి చేస్తున్నారని కొనియాడారు. అంతేగాకుండా దేశస్థాయిలో అనేక అవార్డులు తీసుకున్న ఘనత ఆయనకే దక్కుతుందని, అత్యధిక అవార్డులు తెచ్చుకున్న మంత్రిత్వశాఖ ఆయనదని పేర్కొన్నారు. చినజీయర్‌స్వామి మాట్లాడుతూ ఈ ప్రాంతానికి ప్రాచీనమైన చరిత్ర ఉందని అన్నారు. వాల్మీకి రచనలు రచించిన ఈ ప్రాంతంలో సీతారాముల నడయాడిన నేలపై మహాద్భుతమైనటువంటి దేవాలయాన్ని నిర్మించడం అభినందనీయమని మంత్రి దయాకర్‌రావును అభినందించారు. సమాజంలో అందరూ బాగుండాలని, కలిసి మెలిసి ఉండేందుకే దేవాలయాలు నిర్మించారని ఆయన చెప్పారు. దేవాలయాల్లోనే కులాలు, మతాలు ఏమీ ఉండవని మానవులందరు కలిసి మెలిసి ఉంటారని ఆయన చెప్పారు. మానవుడి బుద్ధి ఆరోగ్యం అనుకున్న పనులు జరిగితే ఆనందాన్ని ఇచ్చేది సంపదని ఆయ చెప్పారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, భక్తులు భారీసంఖ్యలో పాల్గొన్నారు.

# ఒకేరోజు గణేశ నిమజ్జనం.. మిలాద్‌ఉన్‌నబీ

## పోలీసుల సూచనల మేరకు ర్యాలీలు రద్దు చేసుకున్న మిలాద్‌ఉన్‌నబీ నిర్వాహకులు

**హైదరాబాద్, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:** ఈ యేడాది హిందువులకు ఎంతో ముఖ్యమైన గణేష్ నిమజ్జనం, ముస్లింలకు పవిత్రమైన మిలాద్ ఉన్ నబీ ఒకే రోజు వచ్చా యి. ఈ నెల 28వ తేదీన రెండు వేడుకలు ఒకే రోజున వుండడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. గణేష్ నిమజ్జనం సాంప్రదాయాల ప్రకారం, తిథుల ప్రకారం జర గనుండడంతో దానిని వాయిదా వేయడం కుదరదు కాబటి, మిలాద్ ఉన్ నబీ సందర్భంగా ర్యాలీలు నిర్వహించే ముస్లిం పెద్దలకు పోలీసులు నచ్చచెప్పారు. దీంతో మి లాద్ ఉన్ నబీ సందర్భంగా ప్రతీయేటా నగరంలోని పలుచోట్ల ర్యాలీలు నిర్వహించే సుఫీ అనే సంస్థ ఈ ఏడాది పోలీసుల సూచనల మేరకు ర్యాలీలను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. ఆదివారం నాడు బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్‌లో శాంతి సంఘాల ప్రతినిధులతో కమిషనర్ ఆనంద్ నిర్వహించిన భేటీలో ఈ విషయాన్ని ము స్లిం పెద్దలు సూచనప్రాయంగా వెల్లడించగా సోమవారం నాడు ఇదే విషయాన్ని సుఫీ అధికారికంగా ప్రకటించింది. గణేశ నిమజ్జనం సందర్భంగా మిలాద్ ఉన్ నబీ పుర స్కరించుకుని ర్యాలీలు నిర్వహిస్తే కొందరు కావాలని మతపరమైన అల్లర్లను సృష్టించే అవకాశం వుందని, ఈ కారణంతోనే తాము ర్యాలీలను రద్దు చేసినట్లు సుఫీ ప్రకటి ంచిందని పోలీసులు తెలిపారు. ఇదే విషయాన్ని హైదరాబాద్ ఎంపి అసదుద్దీన్ ఓవైసి సోమవారం నాడు మీడియాకు వెల్లడించారు. నగరంలో శాంతి భద్రతలు భేషుగ్గా వున్నాయని, ఇది ఇలాగే వుండాలని తాము కోరుకుంటున్నామని ఆయన తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణను దృష్టిలో వుంచుకుని మిలాద్ ఉన్ నబీ సందర్భంగా ఎ లాంటి ర్యాలీలు వుండవని ఆయన స్పష్టం చేశారు. ఈ నెల 19వ తేదీన గణేష్ ఉత్స వాలు మొదలవనుండడం తెలిసిందే.

# 'కరుణ' అధ్యక్షతన నేడు టిటిడి బోర్డు తొలి సమావేశం

## సామాన్యభక్తుల సౌకర్యాలపై చర్చ

## బ్రహ్మోత్సవాల నిర్వహణ, ఏర్పాట్లపై సమీక్ష



**తిరుమల, సెప్టెంబరు 4, ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతిదేవస్థానం 53వ ధర్మకర్తల మండలి తొలి సమావేశం మంగళవారం ఉదయం అన్నమయ్యభవనంలో జరుగుతోంది. టిటిడి చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి నాయకత్వంలో ఆయన అధ్యక్షతన జరిగే తొలిసమావేశంలోనే సామాన్య భక్తులకు మెరుగైన సౌకర్యాలు, సులభదర్శనం, సదుపాయాలు తదితర అం శాలపై చర్చించ నున్నారు. టిటిడి ఉద్యోగులకు కేటాయించిన ఇళ్ళ స్థలాలకు సంబంధించి పట్టాల పంపిణీ,ల్యాండ్ మార్కు, నిర్మాణం వంటి పనులు చేపట్టేందుకు ఈ బోర్డులో చర్చించనున్నారు. నూతన బోర్డుఆధ్వర్యంలో జరగ నున్న రెండుబ్రహ్మోత్స వాల నిర్వహణ, ఏర్పాట్లు, భక్తులకు సదుపాయాలపై సమీక్షించి తగిన నిర్ణయాలు తీసుకోనున్నారు. గతంలో టిటిడి కల్యాణ మండపాలు కేటాయింపుపై కూడా నిర్ణయాలను సమీక్షించే అవకాశం ఉందని తెలుస్తోంది.సనాతన హిందూ ధర్మప్రచారానికి మరింత పెద్దపీట వేయ డంతో బాటు కల్యాణమస్తు కార్యక్రమంపై కూడా చర్చించే సూచనలున్నాయి. 29మంది సభ్య లున్న బోర్డు లొలిసారిగా మంగళవారం కొలువుదీరి సమావేశం కానుంది.

# భక్తులకు సేవచేసే అవకాశం అదృష్టం

**తిరుమల, సెప్టెంబరు 4, ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి చెంతకు వచ్చేభక్తులకు సేవలందించే అవకాశం కలగడం అదృష్టంగా భావిస్తున్నామని ఇద్దరు బోర్డుసభ్యులు రామి రెడ్డి, అశ్వర్థనాయక్ తెలిపారు. సోమవారం ఉదయం వీరిద్దరూ చేత టిటిడి జెఇఒ వీరబ్రహ్మం ప్రమాణస్వీకారం చేయించారు. స్వామివారి దర్శ నాంతరం బోర్డు సభ్యులకు రంగనాయకుల మండపంలో వేద పండితులు వేదా శీర్వచనంచేశారు. అనంతరం శ్రీవారి తీర్థప్రసాదాలు, చిత్రపటాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇఒలు లోకనాథం, గోవిందరాజన్ పాల్గొన్నారు.

# సత్ఫలితాలనిస్తున్న సంక్షేమ కార్యక్రమాలు

- రవీంద్రభారతిలో ఉపాధ్యాయ దినోత్సవాలు
- నేడు ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన మంత్రి సబితాఇంద్రారెడ్డి
- అవార్డుల ప్రదానానికి ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపిక

**హైదరాబాద్, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:** ఉపాధ్యాయ దినోత్స వం సందర్భంగా రాష్ట్రం లోని ఉపాధ్యాయులందరికీ విద్యాశాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. తల్లిదండ్రులు జన్మనిస్తే వారికి భవిష్యత్‌ను ఇచ్చేది గురువు అని మంత్రి పేర్కొన్నారు. భావి భారత పౌరులుగా తీర్చిదిద్దుతూ ఉపాధ్యాయులు గురుతర బాధ్యతలు నిర్వహిస్తున్నారని మంత్రి కొనియాడారు. విద్య ద్వారానే మానవ వనరులు అభివృద్ధి చెందుతాయని, మానవవనరుల ద్వారానే బంగారు తెలంగాణ సాధించవచ్చనే గొప్ప లక్ష్యంతో ముఖ్యమంత్రి కె చంద్రశేఖర రావు తెలంగాణలో విద్యారంగానికి పెద్దపీట వేస్తున్నారని మంత్రి పేర్కొన్నారు. దేశంలో ఎక్కడాలేని విధంగా అత్యధికంగా గురుకులాలు పెట్టి, నాణ్యమైన విద్యను అంది స్తున్నామని తెలిపారు.

ఉపాధ్యాయుల, విద్యార్థుల సంక్షేమం అభివృద్ధి కోసం చేపట్టిన కార్యక్రమాలు ఉత్తమ ఫలితాలను ఇస్తున్నాయని మంత్రి సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు.

ఉపాధ్యాయ దినోత్స వం సందర్భంగా పాఠశాల స్థాయి నుంచి యూనివర్సిటీ స్థాయి వరకు విద్యను బోధిస్తున్న ఉపాధ్యాయులకు ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేశారు. పాఠశాల విద్యలో మొత్తం 54 మందిని ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేశారు. వారిలో గెజిటెడ్ హెడ్మాస్టర్లు, స్కూల్ అసిస్టెంట్, సెకండరీగ్రేడ్ టీచర్‌తోపాటు, ప్రత్యేక కేటగిరీలో కలిపి మొత్తం 54 మందిని ఉత్తమ




సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సబితాఇంద్రారెడ్డి

ఉపాధ్యాయులుగా ఎంపిక చేశారు. మొదటి కేటగిరీలో గెజిటెడ్ హెడ్మాస్టర్లలో 10 మంది ఉన్నారు. వారిలో ప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్షియల్ స్కూళ్ల నుంచి ఉన్నారు. సెకండ్ కేటగిరీలో స్కూల్ అసిస్టెంట్స్ ఉన్నారు. 20 మందిని ఎంపిక చేశారు. మూడో కేటగిరీలో ఎస్‌జీటీలు ఉండగా 11 మందిని ఎంపిక చేశారు. ఒకరు డైట్ లెక్చరర్ ఉన్నారు. మరో 12 మంది ప్రత్యేక కేటగిరీలోని వారు ఉన్నారు. ఇంటర్ విద్య కమిషనరేట్ పరిధిలో నలుగురు ప్రిన్సిపల్స్‌కు అలాగే మరో 7మంది జూనియర్ లెక్చరర్స్‌కి ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డును పొందారు. ఇక కళాశాలవిద్య స్థాయిలో ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలో 10 మందికి, శాతవావహన యూనివర్సిటీ పరిధిలో ముగ్గురికి, కాకతీయ యూనివర్సిటీ పరిధిలో 8 మందికి, తెలంగాణ యూనివర్సిటీ పరిధిలో ఇద్దరికి, పాలమూరు యూనివర్సిటీ పరిధిలో ఇద్దరికి, మహాత్మాగాంధీ యూనివర్సిటీ పరిధిలో ముగ్గురికి, లైబ్రేరియన్స్‌లో ఒకరికి, పీడీల్లో ఒకరికి ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డులను సొంతం చేసుకున్నారు. ఇక యూనివర్సిటీల వారీగా.. ఉస్మానియా యూనివర్సిటీలో నలుగురికి, తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయంలో ఒకరికి, కాకతీయ యూనివర్సిటీలో ఒకరికి, శాతవాహన యూనివర్సిటీలో ఒకరికి, తెలంగాణ యూనివర్సిటీలో ఒకరు, పాలమూరు వర్సిటీలో ఒకరు, మహాత్మాగాంధీ యూనివర్సిటీలో ఒకరు, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్సిటీలో ఒకరు, శ్రీకొండా లక్ష్మణ్‌బాపూజీ హార్టికల్చర్ యూనివర్సిటీలో ఒకరు, జేఎన్ఏఎఎ ్‌ఏయూలో ఒకరు, జేఎన్‌టీయూలో ముగ్గురు, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రికల్చర్ యూనివర్సిటీలో నలుగురికి, పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయంలో ఒకరు, పివి నరసింహారావు తెలంగాణ వెటర్నరీ యూనివర్సిటీలో ఇద్దరు, నల్సార్ వర్సిటీలో ఒకరు, నిమ్స్‌లో ఇద్దరు ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైనట్టు విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణ ఉత్తర్వులు జారీ చేశారు.

తెలంగాణ ప్రభుత్వం

**ఆసక్తి వ్యక్తీకరణ**

E2/SDF/MBNR/2023, తేది: .08.2023

మహబూబ్‌నగర్ మునిసిపాలిటీలో 2022–23 సంవత్సరానికి సంక్షేమ మరియు డిపార్ట్‌మెంట్ కార్యక్రమాల నిమిత్తం, ప్రత్యేక అభివృద్ధి నిధులతో మంజూరైన కమ్యూనిటీ హాల్స్‌కు అంచనాలు, డిజైన్‌లు మరియు ప్లాన్‌ల తయారీ కొరకు ఆసక్తి వ్యక్తీకరణకు ఆహ్వానిస్తోంది. ఆసక్తి గల ఏజెన్సీలు వారి ఫైనాన్షియల్ ఆఫర్‌ను (సీల్డ్ కొటేషన్‌లలో) వివరాలతోసహా (వారి రెస్యూమ్‌తో) దాఖలు చేయవచ్చును. అన్ని ఉత్తరాలు మహబూబ్‌నగర్ మునిసిపాలిటీ కార్యాలయం, కమిషనర్‌గారి చిరునామాను ఉద్దేశించినది, 06.09.2023న మ.3.00 గం.లకు అందచేయవలెను. ఏ కారణం వ్యక్తం చేయవలసిన అవసరం లేకుండానే మునిసిపల్ కమిషనర్ ప్రతిపాదనలను ఆమోదించడం లేదా తిరస్కరించే హక్కు కలిగి ఉన్నారు. ఆసక్తిపరుల కొటేషన్‌లకు తదుపరి వివరాలకు 7799552216 సంప్రదించండి.

సం/- కమిషనర్, మహబూబ్‌నగర్ మునిసిపాలిటీ

DIPR.No.6156-PP/CL/Advt/1/2023-24, తేది: 04.09.2023

తెలంగాణ ప్రభుత్వం

**మునిసిపల్ కౌన్సిల్ కార్యాలయం :: నల్గొండ**

No.E1/379/MCN/కొటేషన్/2023, **కొటేషన్ ప్రకటన** తేది: 05.09.2023

విషయం: నల్గొండ మునిసిపాలిటీ. పని పేరు: మునిసిపాలిటీలోని వివిధ జంక్షన్‌లలో ట్రాఫిక్ సిగ్నల్స్ స్థాపించడం. నమోదిత సంస్థలు/కాంట్రాక్టర్లు/డెవలపర్ల నుండి (ఇక నుంచి ఏజెన్సీలుగా పిలువబడతారు) నాన్ SSR ఐటమ్‌లకు సీల్డు కొటేషన్ల ఆహ్వానం–గురించి. పై మునిసిపాలిటీలో పైన పేర్కొన్న పనికి సీల్డు కొటేషన్లు 05.09.2023 నుండి 08.09.2023 వరకు కోరుతున్నారు. ఐటమ్‌ల జాబితా ఈ క్రింది విధంగా.

1) క్యాంటీ లీవర్స్/సివిల్ ఫౌండేషన్‌లతో స్ట్రెయిట్ పోల్స్ 100 mm దయా MS పైప్. 3.60 mm గేజ్, 6.00 mm పొడవు, 80 mm దయా, MS పైప్–1 50 పొడవు, 3.20 mm గేజ్, 65 mm దయా, MS పైప్ 2.00 mm, 2) సిగ్నల్ యాస్పెక్ట్: రెడ్ ల్యాంప్‌లు (300 mm దయా, పోలీ కార్బొనేట్ బాడీ, మౌంటింగ్ పరికరాలతో, 3) సిగ్నల్ యాస్పెక్ట్–ఎల్లో ల్యాంప్‌లు–300 mm దయా, పోలీ కార్బొనేట్ బాడీ, మౌంటింగ్ పరికరాలతో, 4) సిగ్నల్ యాస్పెక్ట్–గ్రీన్ యారోస్ (2 రకాలు) 300 mm దయా, పోలీ కార్బొనేట్ బాడీ, మౌంటింగ్ పరికరాలతో, 5) కంట్రోలర్ (32 సిగ్నల్ గ్రూప్, 100 సైకిల్స్, ప్లాన్స్, 14 రోజుల ప్లాన్స్, 48 ట్రాన్సాక్షన్‌లు, DV ఓల్టేజ్‌ల స్విచ్, ఆటో ఫ్లాషింగ్ మోడ్ Etc., ప్రతీ స్టేజ్ ప్రోగ్రామబుల్, 6) CDTS (కౌంట్ డౌన్ టైమర్స్), 7) ఎలక్ట్రికల్ కేబిలింగ్ (మల్టీ కలర్ 10 లేదా 12. కోర్ పవర్ కేబుల్స్, PVC ఇన్సులేట్స్ మరియు సర్వీస్ కేబిల్, 8) సేఫ్టీ బాక్స్, 9) బేటరీలు (100 Ah), 10) ఛార్జెస్ కంట్రోలర్–కం–ఇన్వర్టర్, 11) స్థాపన, టెస్టింగ్, కమీషనింగ్ మరియు క్రేన్ అద్దె (పోల్స్ నిలబెట్టడం, త్రవ్వకాలు, సివిల్ పనులు, ట్రాఫిక్ సిగ్నల్ లైట్‌ల యొక్క మౌంటింగ్ మరియు వైరింగ్ వేయడానికి ఛార్జీలు వగైరా) యూనిట్: 11 పనులకు ఒక్కొక్కటి. కొటేషన్ దిగువ సంతకందారునికి 08.09.2023 మ.3.00 గం.కు లేదా ముందుగా చేరవలెను. తదుపరి వివరాలకు, స్పష్టతలకు మునిసిపల్ ఇంజనీర్ (మొబైల్ నం: 9849906790) అన్ని పని రోజులలో కార్యాలయ వేళలలో పొందవచ్చును.

సం/- కమిషనర్, నల్గొండ మునిసిపాలిటీ

DIPR.No.6167-PP/CL/Advt/1/2023-24, తేది: 04.09.2023

వార్త

మనసులో మాలిన్యం ఉన్నప్పుడు మెదడు ఎంత బాగా పనిచేస్తున్నా ఏమి ప్రయోజనం?

-యూంగ్

# ప్రకృతి దోషంకాదు.. మనిషి ద్రోహమే!


జలం జీవనాధారం.నీరు ఎక్కడ ఉంటే అక్కడ జీవం ఉంటుంది. అందుకే 'ఎప్పుడూ ఎడతెగకపారుయేరు..' ఉన్న చోటునే ఎంపిక చేసుకొని నివాసం ఉండమన్నారు సుమతీశతకకారుడు. స్వాతంత్ర్యం వచ్చి ఏడున్నర దశాబ్దాలు దాటిపోయినా దేశ ప్రజలందరికీ సురక్షితమైన మంచినీరు నేటికీ అందించలేకపోతున్నారు. ఇక సాగునీటి సంగతి చెప్పాల్సిన పనిలేదు.వర్షాల కోసం రైతులు ఆకాశం వైపు చూస్తుంటే ఆ వర్షాలు కుంభవృష్టిలుగా మారి తమ ఆస్తిపాస్తులకు నష్టం కలిగించడమేకాక ప్రాణాలు కూడా తీస్తాయని మరోకపక్క నగరాల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. తెలుగు రాష్ట్రాల్లో గత నెలరోజులుగా వరుణదేవుడు ముఖం చాటేశాడు. దీంతో సాగుచేసిన పంటలకు చాలావరకు నష్టం జరిగింది.అయితే నిన్న, మొన్నటి నుంచి వర్షాలు ఆరంభం కావడంతో రైతుల్లో కొంత ఉత్సాహం వెల్లివిరుస్తున్నది. అదే సమయంలో నగరాల్లో ఉన్న ప్రజలు ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల్లో ఉన్న కాలనీవాసులు తమ బతుకులు నీటిపాలవుతాయేమోనని భయాందోళనలో ఉన్నారు. వాస్తవంగా తెలుగు రాష్ట్రాల పరిస్థితే పరిశీలించినా కృష్ణా, గోదావరి లాంటి జీవనదులతోపాటు ఉపనదులు, చిన్నచితక నదులు దాదాపు నలభైకిపైగా ఉన్నాయి. ప్రాణప్రదమైన నీటిని కాపాడుకొని వాటిని సక్రమంగా వినియోగించుకోలేకపోతున్నాం. వర్షాకాలంలో ముఖ్యంగా నగరాల పరిస్థితి ఆందోళనకరంగా తయారవుతున్నది. ముంపులకు గురిచేసి ప్రాణంమీదకు తెస్తున్నది. చిన్ననీటి వనరులు, వాగులు వంకలు ఆక్రమణలకు గురికాకుండా కాపాడడంలోనూ నిర్వహణ విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తీసుకోకపోవడంతో ఆనీరు ఇళ్లల్లోకి ప్రవేశిస్తున్నది. గతంలో చిన్ననీటి వనరులకు మన పెద్దలు ఎంతో ప్రాధాన్యత ఇచ్చారు. తెలుగు రాష్ట్రాల చరిత్రను పరిశీలించినా కాకతీయులు కానీ, విజయనగరాధీశులు కృష్ణదేవరాయుల కాలం నుండి సాగునీటికి, ముఖ్యంగా చిన్ననీటి వనరులకు అగ్రపీఠంవేశారు.వాననీటిని వృధాగా పోనీయకుండా భౌగోళిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ఒక క్రమ పద్ధతి ద్వారా నీటిపారుదల వ్యవస్థను ఏర్పాటు చేశారు. వాగులు, వంకలకు అడ్డకట్ట వేసి నీటిని మళ్లించి చిన్న చిన్న కుంటలు ఏర్పాటు చేయడం,అవి నిండితే మత్తడిల ద్వారా నీటిని మరో కుంటలోకి ఇలా వరుసగా కుంటలు, చెరువులు ఏర్పాటు చేశారు. వర్షాల వల్ల వస్తున్న నీటిని ముందుగానే అంచనా వేసి చిన్న,పెద్ద చెరువులు నిర్మించారు. తెలంగాణ వరంగల్‌జిల్లాలోని రామప్ప, పాకాల, లక్నవరం, ఖమ్మంలోని పాలేరు,అలాగే ఆంధ్రప్రదేశ్‌లోని ప్రకాశంజిల్లా, కంభం తదితర చెరువులను ఉదహరించవచ్చు. ఇలా రాజుల కాలంలోనూ, ఆ తర్వాత వచ్చిన బ్రిటిష్ కాలంలోనూ తెలుగు రాష్ట్రాల్లో వేలాది చిన్ననీటి వనరులను ఏర్పాటు చేశారు. అవి తెగిపోయి గండ్లు పడినా ఎప్పటికప్పుడు మరమ్మతులు చేయిస్తూ అందులోనూ ఆ చెరువు కింద భూములు ఉన్న రైతులను నిర్వహణలో భాగస్వాములను చేస్తూ ఆ నీటివనరులను కాపాడుకునేవారు. మొత్తంమీద నాటి ప్రభుత్వాలు సాగునీటికి అత్యంతప్రాధాన్యత ఇచ్చాయనేది ఇప్పటికీ తెలుగు రాష్ట్రాల్లో సజీవ సాక్ష్యాలుగా మిగిలి ఉన్న చిన్ననీటి వనరులు స్పష్టం చేస్తున్నాయి. స్వాతంత్ర్యంవచ్చిన తర్వాత కొంత మేరకు ప్రాముఖ్యత ఇచ్చినా 1980తర్వాత తగ్గిపోయిందనే చెప్పొచ్చు. తెలుగు రాష్ట్రాల్లో రికార్డుల్లో ఉన్నట్లు చూపిస్తున్న అనేక వందలాది చెరువులు అదృశ్యమైపోయాయి. ముఖ్యంగా పంచాయతీరాజ్ పరిధిలో ఉన్న చిన్ననీటి వనరులు ఆక్రమణకు గురైపోయాయి. ఈ చిన్న నీటి కుంటల వల్ల సాగయ్యే భూమి తక్కువే అయినా భూగర్భజలాలను రీచార్జ్‌చేసి ఊటచెరువులుగా ఎంతగానో ఉపయోగపడేవి. రానురాను ఇవి తగ్గిపోయి భూగర్భజలాలు కూడా అడుగంటిపోయాయి.ఇలా చిన్ననీటి వనరులు అదృశ్యం కావడానికి ప్రభుత్వ విధానాలే కారణమనేది నిర్వివాదం. కుంటలు, చెరువుల లోతట్టు ప్రాంతంలో నీరులేని కాలంలో సాగుచేసేందుకు అనుమతి ఇవ్వడంతో వీటి క్షీణదశ ప్రారంభమైందని చెప్పొచ్చు.వేసవి కాలంలో నిరుపయోగంగా ఉన్న చిన్ననీటివనరుల లోతట్టు భూములను నిరుపేదలకు సాగుకు అనుమతి ఇవ్వడం ద్వారా వారికి జీవనోపాధి, ఇటు ఉత్పత్తులు పెరుగుతాయని ఆలోచనా విధానానికి అనుకూలంగా శిఖం భూములకు ఎక్‌సాల్ పట్టాలిచ్చే అధికారవర్గాలు సమర్థించుకున్నా భూగర్భజలాల విషయంలో అనూహ్యంగా నష్టపోవాల్సి వచ్చింది. జనావాసాలు విస్తరించే కొద్దీ కుంటల స్థానంలో ప్లాట్ల నిర్మాణాలు ఆరంభమయ్యాయి. వర్షాకాలంలో ఇవన్నీ నిండిపోతున్నాయి. వాటికి నీరు వచ్చే కాలువలు కూడా ఆక్రమణలకు గురయ్యాయి. నగరాల్లో అయితే పెద్దపెద్ద భవనాలే వెలిసిపోయాయి.ఒక్క తెలుగు రాష్ట్రాల్లోనే కాదు దేశవ్యాప్తంగా ఇదే పరిస్థితి ఏర్పడింది. చెరువులను, కుంటలను ఆక్రమించుకొని ప్లాట్లుగా విభజించి అమ్ముకుంటున్నా అధికారులు ఎందుకు మౌనంగా ఉంటున్నారో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. అయితే ప్రజలు కూడా అంతగా పట్టించుకోకపోవడంతో ఈ సంస్కృతి పెరిగిపోతున్నది. వర్షపునీరు వచ్చి తమకు ఇబ్బందులు కలిగినప్పుడు ప్రభుత్వంపై విమర్శనాస్త్రాలు సంధిస్తున్నారే తప్ప ఆక్రమణలు జరుగుతున్నప్పుడు కానీ, నిర్మాణాలు చేస్తున్నప్పుడు కానీ మౌనసాక్ష్యులుగా మిగిలిపోతున్నారు. ఈ ఆక్రమణల విషయంలో పాలకులు ప్రత్యేక శ్రద్ధ తీసు కోవాలి. కమిటీలు, ప్రకటనలు,హెచ్చరికలతో సరిపెట్ట కుండా ఆచరణలో చూపించాలి. తరతమ బేధం లేకుండా ఎంతటి పెద్దవారికి చెందిన ఆక్రమణలైనా నిర్దాక్షిణ్యంగా తొలగించాలి. అలాగే చిన్ననీటి వనరుల పరిరక్షణలో ఆయా ఆయకట్టు పరిధిలోని రైతులను భాగస్వాములను చేయాలి.

మనిషి మనసులో ఉత్సాహం అణగారితే, ప్రపంచంలో దాన్ని మించిన పేదరికం లేదు.



హెచ్.డబ్ల్యు ఆర్నాల్డ్

సంపన్నమైన హృదయం లేనప్పుడు, ఎంత సంపద ఉన్నప్పటికీ అది వికారమైన బిచ్చగాడిలా కన్పిస్తుంది.



ఎమర్సన్

## ప్రజావాక్కు

### తూకాలలో మోసాలు

రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల్లోని కూరగాయల మార్కెట్లు, రోడ్ల వెంబడి అమ్మే కూరగాయల మార్కెట్, చేపల మార్కెట్, చికెన్,మటన్ విక్రయించే షాపులలో తూకంలలో భారీ మోసాలు జరుగుతున్నాయి. దీనివల్ల వినియోగదారులు తీవ్రంగా మోసపోతున్నారు. ఒక కిలో కూరగాయలు కొన్న ఎనిమిది వందల గ్రాములు వస్తున్నాయి. వారు పెట్టే తూకంబాట్లు కిలో ఉండడం లేదు. ఎలక్ట్రానిక్స్ కాంటాలో కూడా మోసం చేయడంజరుగుతుంది. సంబంధిత అధికారులు మామూళ్ల మత్తులో పడివారి మీద చర్యలు తీసుకోవడం లేదు. పండ్ల మార్కెట్‌లో కూడా మోసాలు జరుగుతున్నాయి. ఇకనైనా తూనికలు కొలతల శాఖ అధికారులు స్పందించి నిఘా వేసి పట్టుకుని కేసులు నమోదు చేయాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, జయశంకర్, భూపాలపల్లిజిల్లా

### సిబ్బంది కొరతను అధిగమించాలి

చాలా కార్యాలయాలలో సిబ్బంది కొరత బాగావేధిస్తున్నది. సిబ్బంది కొరతకారణంగా ఉన్నసిబ్బందిపై పని ఒత్తిడితోపాటు మానసిక వేదనకు గురవుతున్నారు. ఎక్కువ పని ఒత్తిడి వల్ల అనారోగ్యం భారీన పడుతున్నారు. కొన్ని కార్యాలయాల్లో అవసరం లేకపోయినా అధిక సిబ్బంది పనిచేస్తున్నారు. అవసరం ఉన్న చోట మాత్రం చాలా తక్కువ సంఖ్యలో సిబ్బంది ఉన్నారు. కార్యాలయాలలో సిబ్బంది ఎంత సంఖ్యలో పనిచేస్తున్నారు. ఇంకా ఎంత మంది అవసరమో సంబంధిత అధికారుల నుంచి ప్రతిపాదనలు తీసుకోవాలి. కార్యాలయాలలో సిబ్బంది కొరతను అధిగమించాలి.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

### ప్రమాణాలు పాటించని డయాగ్నోస్టిక్ సెంటర్లు

శ్రీకాకుళంలో నాణ్యతప్రమాణాలను గాలికొదిలేసి అనేక డయాగ్నోస్టిక్ సెంటర్ ఇబ్బడిముబ్బడిగా వెలుస్తున్నాయి. కనీస నిబంధనలు, పూర్తిస్థాయి అనుమతిపత్రాలు, అర్హతా ప్రమాణాలు పాటించకుండానే చాలామంది ల్యాబ్‌లు నిర్వహిస్తూ రోగులను పీల్చి పిప్పి చేస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. స్కానింగ్ సెంటర్లు, మెడికల్ ల్యాబ్‌ల్లో స్కానింగ్, రక్త ఇతర పరీక్షలకు ప్రభుత్వం నిర్దేశించిన రేట్లు ఎక్కడా అమలు చేయడంలేదు.కొన్ని యాజమాన్యాలు ఇష్టారాజ్యంగా రేట్లు వసూలు చేస్తుండడంతోపాటు ఏ పరీక్షకు ఎంత ధర చెల్లించాలో కనీసం బోర్డునూ కూడా ప్రదర్శించడం లేదు. ఇక డయాగ్నోస్టిక్ సెంటర్లు గ్రామ ప్రాంతాలలో కొందరు నకిలీలు లాబ్ టెక్నీషియన్లు చెలామణి అవుతూ పేద ప్రజలను మోసం చేస్తున్నారు.

- సి.నవీన్‌కుమార్, శ్రీకాకుళం జిల్లా

### సంక్షేమ తాయిలాలు

ఎన్నికలు వచ్చిన ప్రతీసారి అన్నిపార్టీలు పోటాపోటీగా గృహిణులకు ఫ్రీగా డబ్బులు ఇస్తాం, గ్యాస్ సిలిండర్ ఇస్తాం లాంటి అనేక సంక్షేమ తాయిలాలను ప్రకటిస్తుంటాయి. ఈ సంక్షేమ పథకాలపై పెట్టే ఖర్చు, మౌలిక సదుపాయాలపై పెట్టి ఉంటే మనదేశం ఎప్పుడో అభివృద్ధి చెందేది. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు అన్ని ఎన్నికల్లో అన్ని పార్టీలు సంక్షేమ పథకాల గురించి ప్రచారం చేశాయి. కానీ మౌలిక సదుపాయాల గురించి ప్రచారం చేయలేదు. సంక్షేమ పథకాల వల్ల తాత్కాలిక అభివృద్ధి మాత్రమే జరుగుతుంది.మౌలిక సదుపాయాల వల్ల దీర్ఘకాలిక అభివృద్ధి జరుగుతుంది. ప్రభుత్వం సంక్షేమం పైన చేసే ప్రతి రూపాయిని కూడా పన్నుల రూపంలో ప్రజల నుంచి వసూలు చేస్తుంది అని ఓటర్లు గమనించాలి.

-పి. శ్రీరాములనాయుడు, కర్నూలు

### ప్రమాదాల నివారణకు చర్యలేవి?

తరుచుగా జరుగుతున్న రోడ్డు, రైలు ప్రమాదాలు ప్రజలను బెంబేలెత్తిస్తున్నాయి. అత్యవసర పనులపై సుదూర ప్రాంతాలకు వెళ్లేవారు ప్రాణాలకు తెగించి జనరల్ బోగీల్లో రైలు ప్రయాణం చేస్తున్నారు. భద్రతా ప్రమాణాలు అంతంత మాత్రంగా ఉన్నాయని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ పోలీసులు భద్రతా ప్రమాణాలు పాటించబడుతున్నాయో లేదో గట్టిగా పర్యవేక్షించడం లేదన్న ఫిర్యాదులు వచ్చాయి. ప్రమాదాల నివారణకు రైల్వే శాఖ గతంలో వేసిన నిపుణుల కమిటీల సిఫార్సులేవీ అమలు జరగడం లేదు అని విపక్షాలు ఆరోపిస్తున్నాయి. అలాగే రోడ్డు ప్రమాదాల నివారణకు కూడా చర్యలు చేపట్టాలి. ప్రతిరోజూ ఎక్కడో ఒకచోట రోడ్డు ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. రోడ్డు ప్రమాదాల నివారణకు కఠిన నిబంధనలు విధించాలి.

-సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

### సాగునీటి వ్యవస్థను మెరుగుపరచాలి

రాష్ట్రంలో పెద్ద జలాశయాల నుంచి పంట కాలువల వరకు గత నాలుగు సంవత్సరాలుగా మరమ్మతులకు నోచుకోక శిధిలావస్థకు చేరుకున్నాయి.వరదల్లో అన్నమయ్య డ్యాం కొట్టుకుపోయి కొన్ని నెలలు గడిచినా పాలకులు నిర్మాణం పనులు చేపట్టకపోవడం పాలకుల చిత్తశుద్ధికి అద్దంపడుతున్నది. రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో ఎత్తిపోతల పథకాల నిర్వహణ, అజమాయిషీ లేక మూతపడుతున్నాయి.అధిక వర్షాలకు ముందుగానే మరమ్మతు, నిర్వహణ పనులు మొదలు పెట్టాలి.

-కె.రామకృష్ణ, కృష్ణాజిల్లా

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపేది గురువులే!

**ఉత్తమ గురువు మన ఆలోచనలకు నడకలు నేర్పుతాడు. మన ఊహలకు రెక్కలనిచ్చి మనం అద్భుత ప్రపంచంలో విహరించే శక్తినిస్తాడు. ఉత్తమ గురువు మనలోని సృజనాత్మకతను మనం గుర్తించేటట్లు చేస్తాడు. ఉత్తమ గురువు చేసే చేయగలిగే మహోత్తర కార్యమిదే. దీనివల్ల మనకు ప్రశ్నించే అలవాటు, శోధించే తత్వం అలవడుతుంది.అందుకే ఈ గురుశిష్యుల పాత్రను జాతిని సముద్ధ రింపచేసే అత్యంత కీలకమైన అంశాలలో ఒకటిగా భావిస్తారు. వారి పాత్ర ఎంతో అమూల్యమైనది. అపురూపమైనది. మనిషి నైతిక వర్తనానికి అవసరమయ్యే ఎన్నో సుగుణాలకు ఆలవాలం గురువు అనే ఆర్యోక్తి నిజమయ్యేందుకు పునరంకితం కావాలి. అందుకు సమాజం సహకరించాలి.**

ఎన్.సీతారామయ్య

మాతృదేవోభవ, పితృదేవోభవ, ఆచార్య దేవోభవ ప్రతి మనిషికి చదువు చాలా అవసరం. మనిషి జీవించడానికి గాలి, నీరు, ఆహారం ఎంత అవసరమో విద్య కూడా అంతే ముఖ్యం. దేశం ప్రగతి బాటలో నడవడానికి, ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పడ్డానికి విద్యే మూలం. అందుకే ఆ విద్యను అందించే గురువును ఎంత ప్రశంసించినా తక్కువే. విజ్ఞానాన్ని అందించి విద్యార్థుల జీవితాల్లో వెలుగులను నింపేది ఉపాధ్యాయులే. డాక్టర్, లాయర్, ఇంజినీర్, రైటర్, సైంటిస్టు ఇలా ప్రతి రంగంలో ఉన్న ప్రముఖులందరూ ఒకప్పుడు ఓ గురువు అడుగుజాడల్లో నడిచినవాళ్లే. ఉపాధ్యాయులు కేవలం పాఠ్యపుస్తకాలలోని విషయాలనే కాదు క్రమశిక్షణ, విలువలు, నైతికత, మానవత్వం, ఆత్మవిశ్వాసాలను ఓనమాలతోపాటే నేర్పిస్తారు. అందుకే సమాజానికి అవసరమైన వృత్తులో ఉపాధ్యాయవృత్తి కూడా ఒకటిగా నిలిచింది. రేపటి తరాన్ని దేశ భవిష్యత్తును రూపొందించేది ఉపాధ్యాయులే. అటువంటి వృత్తికి వన్నెతెచ్చిన మహనీయుడు సర్వేపల్లి రాధాకృష్ణ. అతని జయంతి నాడు దేశంలో ప్రతి యేటా సెప్టెంబరు ఐదవ తేదీన అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని జరుపుకోవడం ఎంతో గొప్ప విషయం. అతను ఉపరాష్ట్రపతిగా, రాష్ట్రపతిగా రాజ్యాంగ పదవుల నిర్వహణకు ముందు సుదీర్ఘకాలం అధ్యాపక వృత్తిలో కొనసాగారు. దేశంలోని అనేక ప్రతిష్టాత్మక కళాశాలల్లో, విశ్వవిద్యాలయాల్లో పాఠాలు చెప్పారు. వివిధ విశ్వవిద్యాలయాలకు ఉపకులపతిగా సేవలు అందించారు. ప్రతిచోట విద్యార్థుల మనసులపై చెరగని ముద్రవేశారు. అతని మాటల్లో 'ఒక రోజు నేను దేశ పూర్వాధ్యక్షుడిని అవుతాను. కానీ ఎప్పటికీ మాజీ విద్యావేత్తను కాను' అన్నారు సర్వేపల్లి రాధాకృష్ణ పండితుడు. చదవడమన్నా, చదువు చెప్పడమన్నా అంత ఇష్టం. విద్యార్థుల మనుసులో గూడుకట్టుకొని, వారితో బ్రహ్మరథం పట్టించుకున్న ఆధునిక గురువులలో అరుదైనవారు. మైసూరు నుంచి కోల్‌కతా విశ్వవిద్యాలయానికి ఉపకులపతిగా వెళుతున్నప్పుడు పూలతో అలంకరించిన గుర్రపుబగ్గీని మైసూర్ రైల్వేస్టేషన్ వరకు విద్యార్థులే లాక్కెళ్లారంటే ఆయన విద్యార్థులకు ఎంత చేరువయ్యారో, గురుస్థానానికి ఆయన ఇచ్చిన విలువ ఎంతో అవగతమవుతుంది. రాష్ట్రపతి బాధ్యతలు చేపట్టిన తరువాత కలిసిన పలువురు అభిమానులు, విద్యార్థులు ఆయన పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు చేసిన అభ్యర్థనను మృదువుగా తిరస్కరించారు. తన జన్మదినం కంటే ఉపాధ్యాయదినోత్సవంగా జరుపుకోవడం తనకు సంతోషదాయకమని చెప్పారు. అతనిని నవభారత విద్యానిర్మాతగా చెబుతారు. విశ్వవిద్యాలయాలు జ్ఞాన నిలయాలుగా భాసిల్లుతూ నూతన ఆవిష్కరణలు చేయాలి. కళాశాలల సంఖ్య పెరగాలి. విద్యావ్యవస్థను ప్రభుత్వమే నిర్వహించాలి. విద్యపై వ్యయాన్ని ప్రజల, ప్రజాస్వామ్య భవిష్యత్ పెట్టుబడిగా భావించాలి అని ఆయన సూచించారు. సంపదను పెంచేందుకు ఉజ్వల భారతదేశ నిర్మాణానికి విద్య ముఖ్యసాధనంగా, చోదకశక్తిగా పనిచేయాలని, ఉపాధ్యాయలోకం ఇంధనంగా పని చేయాలని ఉద్బోధించారు. దేశం పారిశ్రామిక ప్రగతి సాధించా




లంటే విద్యారంగం పటిష్టంగా ఉండాలని భావించిన ప్రథమ ప్రధాని పండిట్ జవహర్‌లాల్‌నెహ్రూ, అందుకు తగు సలహాలు కోరుతూ రాధాకృష్ణన్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విశ్వవిద్యాలయ మొదటి కమిషన్ నివేదికలో ఆయన ఈసూచనలు చేశారు. విద్యాసంస్థలలో వాణిజ్య దృక్పథం అసమానతల సమాజానికి, అనేక దుష్పలితాలకు దారితీస్తుందని ఆనాడే సూత్రీకరించారు. గురుస్థానం శిష్యులలో జ్ఞానాన్ని సృష్టించి, ప్రతిభా పాటవాలను పెంచి అజ్ఞానాన్ని అంతమొందిస్తాడు. కనుక గురువును త్రిమూర్తుల స్వరూపుడిగా వర్ణించారు. ఆయన ఆశీస్సులు లేని పుస్తక జ్ఞానం వృధా అని, ఎంత మంచి పుస్తకమైనా ఉపాధ్యాయునికి దీటు రాదని అంటారు.'పుస్తకాంప్రత్య యాధీతం-నాధీతం గురుసన్నిధౌ' (గురువు వద్ద నేర్చుకొనక స్వయంగా పుస్తకాలు వల్లించడం వల్ల కలిగే జ్ఞానం అసంపూర్ణమని' గురువు విశిష్టతను 'చాణక్యనీతి' చెబుతోంది. ఒకప్పుడు పాఠశాలలు దైవమందిరాలు. అధ్యాపకులు ఆరాధ్యదైవాలు. నేడు వ్యాపార సంస్థలు, విద్యాలయాలకు విలువ లేదు. గురువులకు పరువు లేదు.ఒక విద్యార్థినిని దండిస్తే ప్రజలు నిలదీస్తారు. ప్రజానాయకులు దుమ్మెత్తిపోస్తారు. గురుశిష్యుల బంధం ఎలా ఉంది? గురువులకు దక్కుతున్న విలువ ఏపాటిదో? అక్షరాస్యత, సాంకేతికాభివృద్ధి స్థాయిలో గురువుకు గౌరవం దక్కుతుందా? 'బతకలేక బడిపంతులు' అనే సామెతను దాటి 'బతకాలంటే బడిపంతులు' అనేంత వరకు ప్రయాణించినా, నాటి వీధి బడుల అయ్యవార్లలోని అంకితభావం, చిత్తశుద్ధి కనిపిస్తోందా? వారికి దొరికిన గౌరవం దొరుకుతోందా? ఆలోచించుకోవాలి. ముఖ్యంగా సినిమాలలో తల్లిదండ్రులతోపాటు గురువును చిన్నబుచ్చే పాత్రలు ఎన్నెన్నో. విద్యా సంస్థల్లో లైంగిక వేధింపుల గురించి తరచూ మాధ్యమాలలో చదువుతున్నాం. వింటూనే ఉన్నాం. ఏ కొందరి వల్లనో ఎందరో ఉపాధ్యాయులు అపవాదులు ఎదుర్కోవలసి వస్తోందని ఆవేదన వ్యక్తమవుతోంది. నేటి విద్యావ్యవస్థలో ఆనాటి ప్రమాణాలు, అంతటి ఉత్తమ గురుశిష్యులు, విలువలు లేవని కొందరి గట్టి నమ్మకం. ఆరోపణ.కొంత వాస్తవం లేకపోలేదు. నేటి కాలంలోనూ బోధనావృత్తిని ఎంతో పవిత్రంగా భావించి దానిని చేపట్టి ఎంతో సమర్థంగా నిర్వహించేవారు ఉన్నారు. దానికి మరిన్ని సొబగులద్ది, మరింత గౌరవాన్ని, హుందాతనాన్ని పెంచిన వారు, పెంచుతున్నవారు ఉన్నారు. పొందవలసిన గౌరవాన్ని పొందుతూనేఉన్నారు. సాంకేతికాభివృద్ధి విశేషంగా పెరిగి మనకు ఎంతగానో చేరువైంది. నేటి గురువులు ఈ సాంకేతికతని అందిపుచ్చుకుని మరీ పాఠాలు చెప్పేటందుకు సంసిద్ధులవుతున్నారు. వీరి లాగానే ఉత్తమ శిష్యులు కూడా గురువుల మాదిరిగానే తయారవుతున్నారు. కనుక నేటి అధ్యాపకులు చాలా అప్రమత్తత ఉండాలి. తమ జ్ఞానాన్ని, బోధనానైపుణ్యాన్ని ఎప్పటికప్పుడు మెరుగుపరుచుకోవాలి. అప్రమత్తులుగా ఉంటేనే కదా ఈ పోటీ ప్రపంచంలో నిలదొక్కుకుని, నాలుగు కాలాలపాటు నిలువగలిగేది. ఉత్తమ గురువు మన ఆలోచనలకు నడకలు నేర్పుతాడు. మన ఊహలకు రెక్కలనిచ్చి మనం అద్భుత ప్రపంచంలో విహరించే శక్తినిస్తాడు. ఉత్తమ గురువు మనలోని సృజనాత్మకతను మనం గుర్తించేటట్లు చేస్తాడు. ఉత్తమ గురువు చేసే చేయగలిగే మహత్తరకార్యమిదే. దీనివల్ల మనకు ప్రశ్నించే అలవాటు, శోధించే తత్వం అలవడుతుంది.అందుకే ఈ గురుశిష్యుల పాత్రను జాతిని సముద్ధ రింపచేసే అత్యంత కీలకమైన అంశాలలో ఒకటిగా భావిస్తారు. వారి పాత్ర ఎంతో అమూల్యమైనది. అపురూపమైనది. మనిషి నైతిక వర్తనానికి అవసరమయ్యే ఎన్నో సుగుణాలకు ఆలవాలం గురువు అనే ఆర్యోక్తి నిజమయ్యేందుకు పునరంకితం కావాలి. అందుకు సమాజం సహకరించాలి. ●

# కౌలు రైతులకు ఏదీ ప్రభుత్వ సాయం!


కె.బాపురావు

భారతదేశంలో అన్ని రాజకీయ పార్టీలు రైతుల పక్షాన మాట్లాడుతాయి. వారి ఆదాయాన్ని రెట్టింపు చేయడానికి తమ ప్రభుత్వం ఉన్నదని చెప్తాయి. ఈ క్రమంలోనే కేంద్ర ప్రభుత్వం రైతుల ఆదాయాన్ని 'డబుల్' చేస్తామని ప్రకటిస్తే, రైతుల కోసమే తమ ప్రభుత్వం ఎన్నో పథకాలు అమలు చేస్తున్నదని రాష్ట్ర ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటున్నది. కానీ రాష్ట్రంలో కౌలు రైతులను కనీసం రైతులుగా సర్కార్ ప్రకటించకపోవడం. వారికి రావలసిన ప్రయోజనాలను అందించకపోవడం అమానవీయమే. 2018 నుంచి రాష్ట్రంలో ప్రవేశపెట్టిన రైతులకు రైతుబంధు కార్యక్రమం పెట్టుబడి సాయంగా పంటలు పండించే రైతులకు అందిస్తామని సర్కార్ ప్రకటించింది. కానీ కౌలు రైతులను మాత్రం గుర్తించడం లేదు. రాష్ట్ర రైతాంగంలో 40 శాతంగా ఉన్న కౌలు రైతులకు ఎలాంటి ప్రభుత్వ సాయం అందని కారణంగా అప్పుల పాలై ఆత్మహత్యలకు పాల్పడుతున్న సందర్భాలు కనబడుతున్నాయి. ఆత్మహత్యలకు పాల్పడుతున్న వాళ్లలో కౌలు రైతులే ఎక్కువగా ఉండడాన్ని ఇప్పటికీ ప్రభుత్వం అంగీకరించకపోతే ఇక ఆ ప్రభుత్వాన్ని రైతులు ఎప్పుడూ గుర్తించరు. అనేక సందర్భాల్లో కౌలు రైతులు తమకు ప్రభుత్వం నుండి పెట్టుబడి సాయం అందాలని ఆశిస్తుంటే రైతు స్వరాజ్య వేదిక వంటి అనేక స్వచ్ఛంద సంస్థలు కూడా ప్రభుత్వానికి సిఫారసు చేస్తున్నాయి. అయినప్పటికీ కౌలు రైతులను అర్థం చేసుకోకపోవడం, ఆలోచించకపోవడం, మొండిగా వ్యవహరించడం తాత్కాలికంగా ప్రభుత్వానికి ప్రయోజనం కావచ్చు. కానీ శాశ్వతంగా రైతు వ్యతిరేకి ప్రభుత్వమని ముద్రపడక తప్పదు. ప్రభుత్వ నిబంధనల మేరకు కౌలు రైతులకు ప్రభుత్వం తప్పనిసరిగా గుర్తింపు కార్డు ఇవ్వాల్సి ఉన్న అమలులో లేదు. భూ యజమానులు కౌలునామా పత్రాలు రాసిచ్చి అంగీకారం తెలిపినట్లయితే కౌలు రైతులకు గుర్తింపు కార్డులను ఇవ్వవచ్చునని అనేక మందిచెప్తున్నారు. అయితే ఈ రకమైన ఆలోచన ప్రభుత్వం చేయకపోవడం కొంతమంది రైతులు నిరాకరించడంతో కౌలునామా పత్రాలు కనుమరుగైనట్లుగా కొందరు రైతులు అనుభవం ద్వారా తెలుస్తున్నది. భూములు లేకపోయి



నప్పటికీ కష్టించి పంట పండించి భారతదేశ ఉత్పత్తిలో క్రియాశీలక పాత్ర పోషిస్తూ దేశానికి తిండిపెడుతున్న రైతులను కూడా నిబంధనల ప్రకారం గుర్తించి వారికి రుణ అర్హత కార్డులు అందచేసి బ్యాంకు రుణాలు కూడా అందించే ఏర్పాటు ప్రభుత్వం చేయవలసి ఉన్నది. వీరిని అసలు రైతులుగానే గుర్తించినటు వంటి ప్రభుత్వం, అధికార యంత్రాంగం నిర్లక్ష్యం బాధ్యతారాహిత్యం వల్ల ఎంతోమంది పేద వర్గాలకు చెందిన రైతులు 'రైతుబంధు' రైతుబీమా, రుణమాఫీ వంటి సౌకర్యాలకు దూరమవుతున్నారు. పూర్తిగా భూమి లేని వారు అరకొర సౌకర్యాలతో అత్యల్పస్థాయిలో చిన్నకమతాలు కలిగిన వాళ్లు బతుకుతెరువు కోసం ఇతరుల భూములను కౌలుకు తీసుకొని పెట్టుబడి పెట్టి పంటలు పండించుకుంటారు. అలాంటి రైతులకు రాష్ట్రంలో ఎలాంటి పథకాలు వర్తించడం లేదు. కార్యక్షేత్రంలో పనిచేస్తూ వారు అనేక ప్రమాదాలు, ఇబ్బందులు పడుతున్న సంగతి మనం గమనించొచ్చు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా అంగీకరించిన ప్రకారంగా యజమానికి అతను కౌలు చెల్లించవలసిందే. పెరుగుతున్న ఎరువులు, క్రిమిసంహారక మందుల ధరలు, పెట్టుబడి గణనీయంగా పెరుగుతూ ఉంటే పండించిన పంట ఏమూలాకు సరిపోకపోవడంతో చివరికి కౌలు చేసిన రైతు తనకు తానే బలవుతున్నాడు. మానసిక వేదనకు గురవుతూ అక్కడక్కడ ఆత్మహత్యలు కూడా చేసుకుంటున్నారు. రైతుబంధు, రైతుబీమా, రుణమాఫీ వంటి సౌకర్యాలు ఈ రైతులకు అందని ద్రాక్షగానే మిగిలిపోయాయి. చివరికి పంటలుపండించిన కౌలు రైతులు కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని అమ్మాలంటే కూడా పట్టాదారు పేరు పైననే అమ్మాల్సిన పరిస్థితులు ఎదుర్కోవడం చాలా దయనీయమైన విషయం. విక్రయ కేంద్రాల ద్వారా రావలసినటువంటి డబ్బు పట్టాదారు ఖాతాలోనే జమ కావడంతో కూడా ఆరుగాలం కష్టించి పనిచేసిన కౌలు రైతులు పరాన్న జీవులుగానే బతకాల్సినటువంటి పరిస్థితులను ప్రభుత్వం గుర్తిస్తే మంచిది. రైతులకు కల్పించే అన్ని పథకాలు, సౌకర్యాలు కూడా కౌలు రైతులకు వర్తించేవిధంగా పథకాల్లో మార్పులు చేయాలి. రైతుబంధు, రైతుబీమా వంటి పథకాలు కైలు రైతులకు కూడా వర్తించేలా ఏర్పాట్లు చేయాలి. కౌలు రైతులకు రుణాలు అందించాలి. పంటలు అమ్మినప్పుడు వచ్చే డబ్బు నేరుగా కౌలురైతుల ఖాతాలో జమ అయ్యేలా చూడాలి. కష్టపడి పంట పండించే కౌలు రైతులను ప్రభుత్వం గుర్తించాలి. ●

# మహిళా బిల్లుకు మోక్షమెప్పుడు?



ఫిరోజ్‌ఖాన్

భారత రాష్ట్ర సమితి అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల జాబితాను ఇటీవల విడుదల చేసింది. 115 మందితో కూడిన ఫస్ట్‌లిస్ట్‌లో ఏడుగురు మహిళలకు మాత్రమే చోటు కల్పించింది. ఈ అంశం అధికార పార్టీని విమర్శించడానికి విపక్షాలకు ఒక అస్త్రంలా మారింది. కాగా మహిళలకు అధిక స్థానాలను కేటాయించిన చరిత్ర గులాబీ పార్టీకి గతంలోనూ లేదు. అయితే చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే చట్టాన్ని పార్లమెంట్‌లో ఆమోదించాలని డిమాండ్ చేస్తూ సిఎం కేసిఆర్ కూతురు, ఎమ్మెల్సీ కల్వకుంట్లకవిత ఢిల్లీ వేదికగా ధర్నాలు చేయడంతో 'కారు' పార్టీపై అంచనా పెరిగింది. ఈసారి మహిళలకు అత్యధిక టికెట్లు ఇస్తారనే ప్రచారం జరిగింది. అయితే ఏడుగురు మహిళలకు మాత్రమే టికెట్లు కేటాయించడంతో మహిళా రిజర్వేషన్ల అంశం మరోసారి తెరపైకి వచ్చింది. బిఆర్ఎస్ ఫస్ట్ లిస్టును ప్రకటించాక కవితను బిజెపి స్టేట్ చీఫ్ కిషన్‌రెడ్డి, ఎంపి ధర్మపురి అర్వింద్, బిజెపి నేత డికె అరుణతోపాటు టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, ఇతర కాంగ్రెస్ నేతలు తీవ్రస్థాయిలో విమర్శించారు. మహిళా రిజర్వేషన్లపై ఇదేనా చిత్తశుద్ధి అని ప్రశ్నించారు. మహిళలకు ఇంకా ఎక్కువ టికెట్లు ఇవ్వాలని తండ్రి కెసిఆర్‌ను ఎందుకు అడగడం లేదని నిలదీశారు. ఈ విమర్శలపై కవిత సైతం ఘాటుగానే రిప్లయ్ ఇచ్చారు. మహిళా రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్, బిజెపి నేతలు అనవసరంగా తనపై విమర్శలు చేస్తున్నారని పేర్కొన్నారు. మహిళలకు ఏ పార్టీలు ఎన్ని సీట్లు కేటాయించాయనేది ముఖ్యంకాదని, చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించిన తర్వాతే వారికి న్యాయం జరుగుతుందని చెప్పారు. స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించిన తర్వాతే వారి ప్రాతినిధ్యం పెరిగిందని గుర్తు చేశారు. అయితే 2010లో రాజ్యసభలో ఆమోదం పొందిన చట్టసభల్లో మహిళా రిజర్వేషన్ బిల్లు 2023 వచ్చినా ఎందుకు ఆమోదం పొందడం లేదని ప్రశ్నించారు. తాను ఈ అంశాన్ని ఎత్తుకున్న తర్వాతే రాజకీయ పార్టీల్లో కదలిక వచ్చిందని చెప్పారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాల సమయంలో డిసెంబర్‌లో మరోసారి ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద దీక్ష చేపడతామని సోనియాగాంధీ, ప్రియాంక గాంధీ, స్మృతిఇరానీ వంటి మహిళా నేతలను సైతం ఆహ్వానిస్తానని చెప్పారు. ఈ పార్లమెంట్ సమావేశాల్లో అయినా మహిళా రిజర్వేషన్ బిల్లును సభలో ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే లక్ష్యంతో




2008మేలో మహిళా రిజర్వేషన్ బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టారు. స్టాండింగ్ కమిటీ సిఫార్సులకు పంపించారు. ఆ తర్వాత 2010లో రాజ్యసభలో ఈ బిల్లును ఆమోదించారు. లోక్‌సభకు పంపినా ఆమోదం పొందలేదు. 15వ లోక్‌సభలోనే ఇది వీగిపోయింది. పలుమార్లు ఈ బిల్లు మీద రాజకీయ పార్టీల మధ్య చర్చ జరిగినా ఇందుకు పార్టీలు ఏకాభిప్రాయానికి రాకపోవడంతో ఈ బిల్లు అక్కడితో ఆగిపోయింది. దీంతో మహిళా రిజర్వేషన్ బిల్లు దశాబ్దాలుగా ఒక రాజకీయ అంశంగా ఉపయోగపడుతున్నది. కేంద్రాన్ని ఇరుకున పెట్టేందుకు రాజకీయంగా సెంటిమెంట్‌ను రగిలించేందుకు ఈ బిల్లును నేతలు తరచూ ఉపయోగించుకుంటున్నారు. తాజాగా ఎమ్మెల్సీ కవిత ఢిల్లీ వేదికగా జంతర్ మంతర్ వద్ద మహిళా రిజర్వేషన్‌పై ధర్నా చేసే సమయంపైనా విమర్శలు వచ్చాయి. ఢిల్లీ లిక్కర్‌స్కాంలో ఆమె పేరు బయటకు రావడం, ఆ వేళలోనే ఆమె ఈ అంశాన్ని తెరమీదకి తీసుకురావడంపై విమర్శలు వచ్చాయి. 2014లో ఎంపిగా ఉన్న కవిత అప్పుడు మహిళా రిజర్వేషన్ బిల్లు గురించి పార్లమెంటులో ఎందుకు మాట్లాడలేదని విపక్షాలు ప్రశ్నించాయి. మహిళా రిజర్వేషన్ల కోసం చేసే పోరాటానికి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలంటే కవిత బిఆర్ఎస్ టికెట్ల విషయంలోనూ తండ్రిని ప్రశ్నించాల్సింది. అలా కాకపోయినా పొగడకుండా మౌనంగా ఉన్నా సరిపోయేది. అయితే 'దందార్ లీడర్ ధమాకే దార్ డెసిషన్' అంటూ కవిత ట్వీట్ చేయడం కూడా అనేక విమర్శలకు తావిచ్చింది. చట్టం చేసేవరకు చూడకుండా పార్టీలు స్వతహాగా మహిళలకు 33 శాతం టికెట్లు కేటాయించే స్వాతంత్ర్యం వారికున్నది. ఈ అంశంపై పోరాటం చేస్తున్నామని చెప్పేవాళ్లయితే కచ్చితంగా 33శాతం టికెట్లు కేటాయించి మహిళలు, ప్రజల విశ్వాసం గెలుపొందే అవకాశమున్నది. అయితే గుర్తింపు పొందిన ప్రతి రాజకీయ పార్టీ చట్టసభలకుపోటీ చేసే వారిలో నిర్ణీత శాతంలో మహిళలు ఉండేటట్లు చూడాలన్న ప్రతిపాదనకూ ఆమోదం లభించడం లేదు. దీనివలన ఓడిపోయే చోట్ల వారిని పోటీకి దింపుతారనే విమర్శలు సైతం ఉన్నాయి. కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమే అన్ని పార్టీలు మహిళా రిజర్వేషన్ల అంశాన్ని వాడుకుంటున్నట్లు స్పష్టమవుతున్నది. ప్రస్తుతం పార్లమెంటులో సభ్యుల సంఖ్య543. మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పిస్తే 181 మంది మహిళలు లోక్‌సభలో అడుగుపెడతారు.అయితే ప్రస్తుతం లోక్‌సభలో ఉన్న మహిళా ఎంపిలసంఖ్య 78 మంది మాత్రమే అంటే 14.3 శాతం.చాలా రాష్ట్రాల అసెంబ్లీల్లోనూ అడుగుపెడుతున్న మహిళల శాతం తొమ్మిది లోపే ఉంటున్నది. అన్ని రాష్ట్రాలను కలుపుకొని దేశం మొత్తం మీద 4235 అసెంబ్లీ స్థానాలుంటే అందులో మహిళా ఎమ్మెల్యేల సంఖ్య 476 మాత్రమే. అంటే ఇది 11 శాతం మాత్రమే. తెలంగాణలో 2014లో తొమ్మిదిగా ఉన్న మహిళా ఎమ్మెల్యేల సంఖ్య 2018 ఎన్నికల తర్వాత ఐదుకు పడిపోయింది. అయితే మహిళలకు 33 శాతం టికెట్లు ఇవ్వాలని ఎమ్మెల్సీ కవిత తండ్రి కెసిఆర్‌పై ఒత్తిడి తీసుకువస్తే బిఆర్ఎస్ నుంచి కనీసం 39 నుంచి 40 స్థానాలకు మహిళలకు కేటాయించాల్సి వచ్చేంది. వీరిలో సగం మంది మహిళలు గెలిచినా అసెంబ్లీలో అడుగుపెట్టే ఎమ్మెల్యేల సంఖ్య 20 వరకు ఉండే అవకాశముండేది. ●

# ఆహ్వానం ఉన్నా హాజరు కాలేను


## జన్ఆశీర్వాద్ యాత్రపై ఫైర్‌బ్రాండ్‌నేత ఉమాభారతి



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 4:** మధ్యప్రదేశ్‌లో జరిగే మెగా యాత్ర జన్‌ఆశీర్వాద్ యాత్రకు తనను ఆహ్వానించకపోవడంపై సీనియర్ బిజెపి నాయకురాలు ఉమా భారతి మాట్లాడుతూ తనకు ఆహ్వానం వచ్చినా కూడా ఈ యాత్రలో పాల్గొనక పోవచ్చని పేర్కొన్నారు. మాజీ సీఎం కూడా అయిన ఉమాభారతి ముందురోజే తన వ్యాఖ్యలతో మధ్యప్రదేశ్ బిజెపిలో అంతర్యుద్ధానికి తెరతీసారు. యాత్రలో తాను పాల్గొనడం పట్ల బిజెపి నాయ కులకు భయం పట్టుకుందని అందువల్లనే తనకు ఆహ్వానం పంపించలేదని, యాత్రలో తాను పాల్గొంటే అందరిదృష్టి తనపైనే ఉంటుందని ఇతర నేతలకు ఇది ఎంతమాత్రం నచ్చనందువల్లనే తనకు ఆహ్వానంరాలేదన్నారు. 64 ఏళ్ల ఉమాభారతి మాట్లాడుతూ రాష్ట్ర బిజెపి నాయకత్వంపై సోషల్‌మీడియాలో తనదైన శైలిలో ధ్వజమెత్తారు. తనకు జన్ ఆశీర్వాద్ యాత్రకు ఆహ్వానం రాలేదన్నది వాస్తవమని, అయితే తనకు వచ్చిందా లేదా అని కూడా తాను పట్టిం చుకోనని, అది ముఖ్యం కాదని, తనను ఆహ్వానించినా తానువెళ్లేదాన్ని కాదని అన్నారు. ఈనెల 25వ తేదీజరిగే ముగింపు యాత్రకు కూడా తనను ఆహ్వా నించినా, ఆహ్వానించకపోయినా వెళ్లే పరిస్థితి లేదని ఆమె సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. బిజెపి జాతీయ అధ్య క్షుడు జెపినడ్డా ఆదివారం ఈ యాత్రను ఎన్నికలకు వస్తున్న మధ్యప్రదేశ్‌లో ప్రారంభించారు. రాష్ట్రంలోని వింధ్య ప్రాంతంనుంచి ఈ యాత్ర ప్రారంభంఅయింది. ఈప్రాంతం లోనే గత 2018 ఎన్నికల్లో బిజెపి 30 స్థానాలకుగాను 24 స్థానాలు గెలుచుకుంది. 2003లో ఉమాభారతి ఆధ్వర్యంలోనే బిజెపి వెల్లువలాంటి విజయం నమోదుచేసింది. కాంగ్రెస్‌పార్టీ పదేళ్ల పాలనకు స్వస్తిచెప్పి బిజెపికి పట్టం కట్టారు. దిగ్విజయ్‌సింగ్ ఆధ్వర్యంలోనే ఎంపిలో పదేళ్లపాటు కాంగ్రెస్‌పాలన కొనసాగింది. ఉమాభారతి అధ్వర్యంలో గెలిచినా 2005లో క్రమశిక్షణ వేటు వేసి పార్టీనుంచి ఉమాభారతిని సస్పెండ్ చేసారు. తిరిగి 2011లో మళ్లీ పార్టీలోనికి ఆహ్వానించారు. రాష్ట్రబిజెపి యూనిట్‌పై ఆమె విమర్శలుచేయడమే కాకుండా ఈ బిజెపి ఫైర్‌బ్రాండ్‌కు ముఖ్యమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌తో మంచి సంబంధాలున్నాయి. పార్టీ కోరితే ఎప్పుడయినా ప్రచారంచేస్తానని ఆమె పేర్కొన్నారు. ఎంపి రాజకీయ నాయకుల్లో ఇపుడు ఫైవ్‌స్టార్ హోటల్ సంస్కృతి పెరిగిపోయిందన్నారు. ఎమ్మెల్యేలు, ఎంపి, మంత్రులు, ముఖ్యమంత్రులు, అందరు అధికారులను ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే చికిత్స అందించాలని, మన పిల్లల్ని కూడా ప్రభుత్వ పాఠశాలల్లోనే చదువులకు పంపించాలని అప్పుడే వ్యవస్థలు మెరుగుపడతాయని అన్నారు. తాను ఎప్పుడూ అట్టహాసంగా పెళ్లిళ్లకు వృధా వ్యయం, నాయకులు ఫైవ్‌స్టార్ హోటళ్లలో బసచేయడాన్ని తప్పుగానే భావిస్తానన్నారు. ప్రధాని మోడీకి సైతం ఇలాంటి జీవనశైలి నచ్చదన్నారు. భవిష్యత్తులో కూడా ఇదే తాను చెపుతా నన్నారు. మహాత్మాగాంధీ, దీన్‌దయాల్ ఉపాధ్యాయ్, ప్రధానిమోడీ చెపుతున్న హితబోధలను విస్మరించకూడదన్నారు. 230 మంది సభ్యులున్న మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలు ఈ ఏడాదిలోనే జరగ నున్నాయి. ఈనెల 25వ తేదీ దీన్‌దయాల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా ప్రధాని మోడీ భోపాల్‌లో బిజెపి కార్యకర్తలనుద్దేశించి ప్రసంగిస్తారు.

# నడిచి నరకం నుంచి బయటపడాలని

## బురద ఎడారిలో వేల మంది అవస్థలు



**వాషింగ్టన్, సెప్టెంబరు 4:** అమెరికాలోని నెవాడలో బురద మయంగా మారిన బ్లాక్‌రాక్ ఎడారి నుంచి బయటపడేందుకు వేల మంది నరకయాతన పడుతూ నడుస్తున్నారు. బర్నింగ్ మ్యాన్ ఫెస్టివల్‌కు వచ్చి ఇక్కడ చిక్కుకుపోయి ఇబ్బందిపడిన వారిలో హాలీవుడ్ కమేడియన్ క్రిస్‌రాక్, డిజె డిప్లో వంటి ప్రముఖులు కూడా ఉన్నారు. వీరు దాదాపు నాలుగు గంటల పాటు బురదలో నడిచారు. చివరికి ఓ అభిమాని వీరిని తన పికప్ ట్రక్‌లో ఎక్కించుకునేందుకు ముందుకు రావడంతో బయటపడ్డారు. ఈ విషయాన్ని డిజె డిప్లో తన ఇన్‌స్టాలో పంచుకొన్నారు. ప్రస్తుతం బ్లాక్‌రాక్ ఎడారిలోని బురదపై ప్రయాణించేందుకు వాహనాలను అనుమతించడం లేదు. దీంతో కొందరు మాత్రం సుమారు 6 మైళ్లు బురదలోనే నడుచుకుంటూ ప్రయాణించేందుకు సిద్ధపడ్డారు. బ్లాక్ రాక్ ఎడారి బురదలో వేల మంది చిక్కుకుపోయిన విషయాన్ని ఆదివారం అధికారులు దేశాధ్యక్షుడు జోబైడెన్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ విషయాన్ని శ్వేతసౌధం కూడా ధృవీకరించింది. ఆయన కార్యవర్గం స్థానిక అధికారులతో కలిసి పరిస్థితిని పర్యవేక్షిస్తోంది. బర్నింగ్ మ్యాన్ నిర్వాహకుల సూచనలను అనుసరించి అక్కడే ఉండిపోయిన వారికి సెల్‌ఫోన్, వైఫై సౌకర్యాలను అందించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. నడుచుకుంటూ బయటపడేందుకు ప్రయత్నిస్తున్న వారిని ఎక్కించుకోవడానికి కొన్ని బస్సులను నెవాడ సమీపంలోని గెర్లాచ్ వద్ద సిద్ధంగా ఉంచారు. వైద్యపరమైన అత్యవసర పరిస్థితులు నెలకొంటే స్పందించేందుకు వీలుగా వీలైనన్ని ఫోర్-వీల్ డ్రైవ్ వాహనాలను, ఆల్ టెర్రైన్ ట్రైలర్లను సిద్ధంగా ఉంచాలని నిర్వాహకులు కోరారు. బర్నింగ్ మ్యాన్ ఫెస్టివల్ ప్రతియేటా బ్లాక్‌రాక్ ఎడారిలో జరుగుతుంది. ఈ ఫెస్టివల్ చివరి రోజున భారీ మనిషిబొమ్మను దహనం చేస్తారు. ఈ వేడుకకు భారీ సంఖ్యలో ప్రజలు హాజరవుతారు. ఈ యేడాది ఇన్ని ఇబ్బందులున్నా, సోమవారం రాత్రి వాతావరణం అనుకూలిస్తే, మనిషి బొమ్మను దహనం చేసే అవకాశం ఉందని నిర్వాహకులు పేర్కొన్నారు.

## ఉక్రెయిన్ రక్షణ మంత్రిపై వేటు..ప్రకటించిన జెలెన్‌స్కీ



**కీవ్, సెప్టెంబరు 4:** రష్యాతో జరుగుతున్న యుద్ధం కీలకమైన ఎదురుదాడి దశలో ఉండగా, ఉక్రెయిన్ రక్షణ మంత్రి ఒలెక్సీ రెజ్నికోవ్‌ని పదవి నుంచి తొలగించారు. ఈ విష యాన్ని ఆ దేశాధ్యక్షుడు జెలెన్‌స్కీ స్వయంగా ప్రకటించారు. రష్యా యుద్ధం మొదలుపెట్టడానికి ముందు 2022లో రెజ్నికోవ్ బాధ్యతలు చేపట్టారు. తాజాగా రెజ్నికోవ్ స్థానంలో ఉక్రెయిన్ స్టేట్ ఫండ్‌ను నిర్వహిస్తున్న రెస్టెమ్ ఉమెరోవ్‌కు ఈ బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా జెలెన్‌స్కీ మాట్లాడుతూ, ' రక్షణ మంత్రిత్వ శాఖ సరికొత్త విధానాన్ని అనుసరిస్తుందని, సమాజం, సైన్యం ఒక్కటిగా కలిసి పనిచేస్తాయని నును నమ్ముతున్నాను' అని పేర్కొన్నారు. తాజాగా రెజ్నికోవ్ యూకేలో ఉక్రెయిన్ దౌత్యాధికారిగా బాధ్యతలు స్వీకరించవచ్చని ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే ఆయనకు అక్కడ రాజకీయ నాయకత్వంతో బలమైన సంబంధా లున్నాయి. వాస్తవానికి తనను పదవి నుంచి తప్పిస్తారని రెజ్నికోవ్‌కు ముందే సమాచారం ఉన్నట్లు తెలుస్తోంది. ఆయన గత వారం ఓ సమావేశంలో మాట్లాడుతూ జెలెన్‌స్కీ ఏదైనా సరికొత్త బాధ్యతలు అప్పగిస్తే చేసేందుకు తాను సిద్ధంగా ఉన్నానని ప్రకటించారు. తాజాగా జెలెన్‌స్కీ నిర్ణయం ఉక్రెయిన్ ఎదురుదాడిపై పెద్దగా ప్రభావం చూపకపోవచ్చని నిపుణులు చెబుతున్నారు. తాజాగా ఉక్రెయిన్‌లో భారీ స్థాయిలో అవినీతి వ్యతిరేక చర్యలు చేపడుతున్న సమయంలో రక్షణ మంత్రిపై వేటు పడడం విశేషం. ఉక్రెయిన్ నాటో, ఐరోపా సమాఖ్య వంటి వాటాల్లో చేరేందుకు అవినీతి నిర్మూలన చర్యలు తప్పనిసరి. ప్రస్తుతం ట్రాన్స్‌పరెన్సీ ఇంటర్నేషనల్ విడుదల చేసిన సూచీలో ఉక్రెయిన్ మొత్తం 180 దేశాల్లో 116వ స్థానంలో ఉంది. ఈ నేపథ్యంలో తన స్థానం మెరుగుపర్చుకోవడానికి చర్యలు చేపట్టింది. రక్షణ మంత్రి రెజ్నికోవ్‌పై నేరుగా అవినీతి ఆరోపణలు లేకపోయినా, ఆయన శాఖలో పలు కుంభకోణాలు బయటపడ్డాయి. చాలా వరకు ఆయుధ కొనుగోళ్లకు సంబం ధించినవే వీటిల్లో ఉన్నాయి.

## పేకమేడలా కూలిన మూడంతస్తుల భవనం శిథిలాల కింద చిక్కుకుపోయిన పలువురు



**లక్నో, సెప్టెంబరు 4:** ఉత్తరప్రదేశ్‌లోని బారాబంకి జిల్లాలో ఘోర ప్రమాదం జరిగింది. మూడంతస్తుల భవనం కుప్పకూలింది. ఈ ఘటన జరిగినప్పుడు భవనంలోని వాంతా గాఢ నిద్రలో ఉన్నారు. సోమవారం తెల్లవారుజామున జరిగిన ఈ ప్రమాదంతో శిథిలాల కింద పడి ఇద్దరు మృతి చెందినట్లు తెలిసింది. ఇంకా చాలా మంది భవనం శిథిలాల కిందే చిక్కుకుపోయినట్లుగా తెలుస్తోంది. కాగా శిథిలాల్లో చిక్కుకుపోయిన మరో 12 మందిని రక్షించారు. ప్రమాద స్థలంలో రెస్క్యూ ఆపరేషన్ జరుగుతోంది. బిల్డింగ్ కూలిన ప్రమాదం తర్వాత, ఎస్పీ దినేష్ కుమార్ సింగ్, సిడిఓ ఏక్తా సింగ్, ఎడిఎం అరుణ్ కుమార్ సింగ్ సమక్షంలో పోలీసులు, ఎస్‌డిఆర్‌ఎఫ్ స్థానిక ప్రజలు సహాయక చర్యలు ప్రారంభించారు. శిథిలాల కింద చిక్కుకుని రక్షించిన సహాయక సిబ్బంది హుటాహుటినా వారిని ఆసుపత్రికి తరలించారు. కాగా వారిలో ఇద్దరు చనిపోయినట్లు వైద్యులు ప్రకటించారు. ఎనిమిది మందిని లక్నోకు రిఫర్ చేశారు. శిథిలాలలో చిక్కుకున్న వారిని రక్షించేందుకు ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందాలు ప్రయత్నిస్తున్నాయి. ఫతేపూర్ పట్టణంలోని నగర పంచాయతీ కార్యాలయం ఎదురుగా ఉన్న మొహల్లా కాజీపూర్ వార్డు 2లో హాషీమ్ అనే వ్యక్తికి చెందిన మూడంతస్తుల ఇల్లు తెల్లవారుజామున 3 గంటల ప్రాంతంలో పూర్తిగా కూలిపోయింది. సోమవారం తెల్లవారుజామున 3 గంటల సమయంలో పూర్తిగా కుప్పకూలింది. ఆకస్మిక ప్రమాదం గురించి సమాచారం అందిన వెంటనే, పోలీసు బలగాలతో అధికారులందరూ. పలు పోలీస్ స్టేషన్‌ల ఎస్‌డిఆర్‌ఎఫ్ బృందం సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు ప్రారంభించారు. సుమారు రెండు గంటల పాటు శ్రమించి శిథిలాల కింద చిక్కుకున్న వారిని బయటకు తీసి జిల్లా ఆసుపత్రికి తరలించారు. వీరిలో హాషీం కుమార్తె రోష్నీ (22), హాకీముద్దీన్ (25) కుమారుడు ఇస్లాముద్దీన్ మృతి చెందారు. కాగా హాషీం భార్య షకీలా (55), కుమార్తెలు జైనాబ్ (10), మెహక్ (12), కుమారులు సమార్ (18), సల్మాన్ (25), సుల్తాన్ (28), జఫరుల్ హాసన్ (35), కుమారుడు ఇస్లాముద్దీన్, అతని తల్లి ఉమ్ కుల్సుమ్ (60) లకు తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన వారందరినీ జిల్లా ఆసుపత్రి నుంచి లక్నోకు తరలించారను. వారిలో ఇస్లాముద్దీన్ హాషీం పొరుగువారు కూడా ఉన్నారు. అతని కుటుంబం ఇంటి ఆరుబయట నిద్రిస్తున్నట్లుగా తెలిసింది. భవనం కూలిపోవడంతో శిథిలాల వల్ల గాయపడ్డారు. శిథిలాల కింద మరో ఇద్దరు చిక్కుకున్నట్లు భావిస్తున్నారు. సోమవారం తెల్లవారుజామున 3 గంటల సమయంలో ఈ ఘటన జరిగిందనీ ఎస్పీ బారాబంకి దినేష్ సింగ్ తెలిపారు.

## విమానాన్ని ఢీకొన్న పక్షి..అత్యవసర ల్యాండింగ్!

**భువనేశ్వర్, సెప్టెంబరు 4:** ఇండిగో సంస్థకు చెందిన ఒక విమానాన్ని టేకాఫ్ అయిన కాసేపటికే పక్షి ఢీకొట్టడంతో అత్యవసర ల్యాండింగ్ చేయాల్సి వచ్చింది. ఈ ఘటన భువనేశ్వర్ నుంచి ఢిల్లీ వెళుతున్న విమానంలో సోమవారం చోటు చేసుకుంది. ఇండిగో సంస్థకు చెందిన 6ఇ2065 విమానం 180 మంది ప్రయాణికులతో భువనేశ్వర్ నుంచి ఢిల్లీకి బయలుదేరింది. టేకాఫ్ అయిన 20 నిమిషాలకు ఒక పక్షి విమానాన్ని ఢీకొట్టింది. దీంతో విమానం ఎడమ రెక్కలో తలెత్తిన సాంకేతిక లోపాన్ని పైలట్ గుర్తించారు. విమానాన్ని అత్యవసరంగా భువనేశ్వర్ లోని బిజూ పట్నాయక్ అంతర్జాతీయ విమానాశ్రయానికి మళ్లించారు. సురక్షితంగా విమానాన్ని ల్యాండ్ చేశారు. దీంతో ప్రత్యామ్నాయ మార్గాల్లో ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర వేసేందుకు ఏర్పాట్లు చేశారు. ఇదిలా




ఉండగా, ఇటీవల ఇండిగో విమానంలో ఒక ప్రయాణికుడు రక్తపు వాంతులు చేసు కోవడంతో అత్యవసరంగా ల్యాండ్ చేసిన విషయం విదితమే.

# ఆమె వాయిస్ ఓవర్ ఇక వినిపించదు

## షార్‌లో కౌంట్‌డౌన్ చెప్పే వలర్మతి ఆకస్మిక మృతి

### శాస్త్రవేత్తలు, షార్ అధికారుల సంతాపం

**శ్రీహరికోట (తడ), సెప్టెంబర్ 4 ప్రభాతవార్త** ఆమె వాయిస్ ఓవర్ ఇక వినిపించదు. ప్రతి రాకెట్ ప్రయోగ సమయంలో ఖంగుమని మైకు ద్వారా కౌంట్‌డౌన్ చెప్పే వలర్మతి (55) ఆకస్మికంగా మృతిచెందారు. గుండెపోటుతో చెన్నైలోని ఒక ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం సాయంత్రం మరణించారు. వలర్మతి మృతితో పలువురు షార్ శాస్త్రవేత్తలు, అధికారులు దిగ్భ్రాంతికి గురయ్యారు. గత ఏడేళ్లుగా ఆమె శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రంలో పనిచేస్తున్నారు. మంచి వాయిస్‌తో పాటు మంచితనం ఆమెకు బాగా గుర్తింపు తెచ్చింది. ఎక్కువగా మిషన్ కంట్రోల్ సెంటర్‌లో మైక్‌తోనే గడపాల్సి ఉంది. రాకెట్ ప్రయోగ సమయాన మైనస్ 5, మైనస్ 4, మైనస్ 3, మైనస్ 2, మైనస్ వన్, జీరో, ప్లస్ వన్, ప్లస్ టూ.. అంటూ ఆమె మాటలు వినిపిస్తేనే మీడియా వారు సైతం తమ కెమెరాలకు, సెల్‌ఫోన్లకు పనిచెప్పడానికి సిద్ధంగా ఉంటారు. కేవలం మీడియా సెంటరే కాకుండా షార్‌లోని వివిధ విభాగాలలో రాకెట్ ప్రయోగాన్ని వీక్షించడానికి సిద్ధంగా ఉన్న వారు సైతం వలర్మతి



వాయిస్ ఓవర్‌ను ఆలకించి రాకెట్ ప్రయోగాన్ని చూసేవారు. కేవలం ప్రయోగ సమయంలో మాత్రమే కాకుండా రాకెట్ ప్రయోగ వేదికకు చేరిన తర్వాత జరిగే వివిధ తనిఖీలు, లాంచ్ రిహార్సల్స్, కౌంట్‌డౌన్ ప్రక్రియలోనూ ఆమె వాయిస్ ఓవర్ వినిపించేదని శాస్త్రవేత్తలు తెలిపారు. ఎప్పటికప్పుడు టైమ్ మెయింటెన్ చేయడంలో మైకుల ద్వారా అప్రమత్తం చేయడం కూడా ఆమె విధి నిర్వహణలో ఒక భాగం. ఫలహారాలు, భోజనం వంటివి సకాలంలో అందించడానికి ఏఏ ప్రాంతాలకు ఎంత పంపిస్తున్నామన్నది కూడా ఆమె ద్వారా తెలుసుకునేవారు. సూళ్లూరుపేటలోని షార్ ఉద్యోగులు నివాసం ఉండే కెఆర్ పాలెం కాలనీలో నివసిస్తున్న వలర్మతి ఇటీవల చంద్రయాన్-3 ప్రయోగానికి కూడా తన వాయిస్ ఓవర్ వినిపించారు. ఆ తర్వాత చివరిసారి జూలై 30న జరిగిన పిఎస్‌ఎల్‌వి సి-56 రాకెట్ ప్రయోగ సమయంలో ఆమె మాటలు వినిపించాయి. ఆదిత్య ఎల్1 ప్రయోగానికి ఆమె అనారోగ్యం కారణంగా అందుబాటులో లేరు. ఆదివారం సాయంత్రం వలర్మతి మృతిచెందిన సమాచారం తెలుసుకొని షార్ అధికారులు కొందరు చెన్నైకి వెళ్లి నివాళి అర్పించినట్లు తెలిసింది. తమిళనాడులోని అరియలూరులో జన్మించిన వలర్మతి 30 ఏళ్లకు పైగా ఇస్రోలో పనిచేస్తున్నారు. భారతదేశపు మొట్టమొదటి స్వదేశీ రాడార్ ఇమేజింగ్ ఉపగ్రహం రీశాట్1 ప్రాజెక్టులో కీలకపాత్ర పోషించారు. మాజీ రాష్ట్రపతి అబ్దుల్‌కలామ్ పేరిట ఏర్పాటు చేసిన పురస్కారాన్ని 2015లో ఆమె అందుకున్నారు.

## జిన్‌పింగ్ భారత్ రావట్లేదు: వెల్లడించిన చైనా విదేశాంగ శాఖ

**బీజింగ్, సెప్టెంబరు 4:** భారత్ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తోన్న జి20 సదస్సుకు చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ హాజరు కావడం లేదు. ఈ విషయాన్ని సోమవారం చైనా విదేశాంగ శాఖ ధ్రువీకరించింది. ఆయన స్థానంలో ప్రధాని లీ చియాంగ్ భారత్ వస్తున్నారు.' భారత ప్రభుత్వం ఆహ్వానం మేరకు సెప్టెంబరు 9, 10 తేదీల్లో ఢిల్లీలో జరిగే జి20 శిఖరాగ్ర సదస్సులో ప్రధాని లీ చియాంగ్ పాల్గొంటారు. చైనా బృందానికి ఆయన నాయకత్వం వహిస్తారు' అని చైనా విదేశాంగ ప్రతినిధి మావో నింగ్ మీడియాకు వెల్లడించారు. 2020 జూన్‌లో తూర్పు లడఖ్‌లోని గల్వాన్ లోయలో భారత్, చైనా సైనికులు ఘర్షణ పడ్డారు. ఈ ఘటనలో 20 మంది భారత జవాన్లు అమరులయ్యారు. ఈ ఘటనతో చైనా, భారత్ మధ్య ఉద్రిక్తతలు పెరిగిపోయాయి. తాజాగా భారత్ ఒకవైపు జీ20 సదస్సుకు ఏర్పాట్లు చేస్తుంటే, చైనా సరికొత్త మ్యాప్‌తో వివాదం మొదలుపెట్టింది. సరిహద్దుల్లోని వివాదాస్పదప్రాంతాలతో పాటు అరుణాచల్ ప్రదేశ్, అక్సాయ్ చిన్, తైవాన్, దక్షిణ చైనా సముద్రాలను తమ దేశంలోని భూభాగాలుగా అందులో పేర్కొంది. దీనిపై భారత్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ పరిణామాల మధ్య ఆయన భారత్ రావడం లేదు. ఇదిలా ఉండగా, ప్రపంచ నేతలు నిత్యం బిజీ షెడ్యూల్‌లో ఉంటారని, ప్రతి సంవత్సరం జరిగే ప్రతి సదస్సుకు హాజరుకావడం సాధ్యం కాదని సంబంధిత అధికారులు అభిప్రాయ పడ్డారు. అలాగే ఈ పరిణామాలు ఆతిథ్య దేశంపై ఎలాంటి ప్రభావం చూపవని పేర్కొన్నాయి.

# పోలీస్ లాఠీఛార్జిపై వెల్లువెత్తిన మరాఠాల నిరసన

## జల్నా, బారామతి, పుణేల్లో భారీ ర్యాలీలు




**పూణె, సెప్టెంబరు 4:** మరాఠా రిజర్వేషన్ ఆందోళనకారులపై పోలీసులు అమానుషంగా లాఠీఛార్జి చేయడంపై పూణెజిల్లాలోకూడా నిరస నలు వ్యక్తం అయ్యాయి. పలు మరాఠా సంఘాలు సోమవారం బారామతి నగరంలో లాఠిఛార్జిని నిరసిస్తూ భారీ నిరసన ప్రదర్శనలు చేసాయి. జల్నాలో జరిగిన ప్రదర్శనలో ఆందోళనకారులు డిప్యూటి సిఎం అజిత్ పవార్ శివసేన బిజెపి ప్రభుత్వంనుంచి బయటికి రావాలని డిమాండ్ చేసారు. పూణెనగరంలో శివసేన యుబిటి, ఎన్సీపి శరద్‌పవార్‌గ్రూప్, కాంగ్రెస్ పార్టీలు కొత్రూడ్‌ప్రాంతంలో ర్యాలీలునిర్వహించాయి. మరాఠా వాసుల సహనాన్ని పరీక్షించవద్దని ప్రభుత్వాన్ని హెచ్చరించాయి. బారామతిలోకూడా మరాఠా సంఘాలు స్థానిక ఎన్సీపీ ఎమ్మెల్యే డిప్యూటిసిఎం అజిత్‌పవార్ ప్రభుత్వంనుంచి బయటికి రావాలని డిమాండ్‌చేసాయి. బిజెపి నాయకుడు, మరో డిప్యూటిసిఎం దేవేంద్ర ఫడ్నవిస్‌కు నిరసనగా కూడా నినాదాలుచేసారు. ఫడ్నవిస్ రాష్ట్రంలో హోంశాఖను పర్యవేష్తు న్నఅన్నారు. ఏక్‌నాథ్‌షిండే ప్రభుత్వంలో ఫడ్నవిస్ మరాఠా రిజర్వేషన్ల సమస్యను పరిష్కరించడంలో విఫలం అయ్యారని, మరాఠాల సహనాన్ని పరీక్షింవద్దని శరద్‌పవార్ వర్గం ఎన్సీపీ నాయకుడు అంకుష్ కాకడే హెచ్చరించారు. జల్నాజిల్లాలో మరాఠాల ఆందోళనను అణిచి వేయాలని పోలీసులకు ఆదేశాలు అందాయని అన్నారు. పూణెనగరంలో ఉన్న స్థానిక కాంగ్రెస్, శివసేన థాకరే వర్గం నాయకులు కూడా ఆందోళనల్లో పాల్గొన్నారు. జల్నాజిల్లాలోని అంతర్వాలి సారథి గ్రామంలో రెండురోజులక్రితం పోలీసులు మరాఠా రిజర్వేషన్లపై ఆందోళన చేస్తున్న నిరసనకారులపై లాఠీఛార్జి నిర్వ హించారు.

నిరసనకారులు మరాఠాకోటాకోసం నిరసనదీక్షచేస్తున్న నాయకుడిని ఆసుపత్రికి తరలించేందుకు నిరాకరించడంపై పోలీసులు లాఠీఛార్జిచేసి వారిని చెదరగొట్టారు. అనేకమంది నిరసనకారులు 40 మంది పోలీసు సిబ్బందికిసైతం గాయాలయ్యాయి. 15 ఆర్టీసీ బస్సులు కూడా ఈ హింసలో దగ్ధంచేసారు. ఫడ్నవిస్ ప్రభుత్వంలో మరాఠాలకు కల్పించిన రిజర్వేషన్ల కోటాను సుప్రీంకోర్టు 2021 మేనెలలో కొట్టివేసింది. మొత్తం రిజర్వేషన్లు పదిశాతానికి మించి ఉండకూడదని నిర్దేశించింది. దీనితో మరాఠాల్లో ఆందోళనలు మిన్నంటాయి.

# జాబిలమ్మపై కిక్‌స్టార్ట్ ప్రయోగం

### – చంద్రునిపై మనిషిని పంపిస్తే క్షేమంగా తిరిగి రావడానికి

### – నిద్రలోకి జారుకోకముందు కూడా చంద్రయాన్-3 పరిశోధనలు

**శ్రీహరికోట (తడ), సెప్టెంబర్ 4 ప్రభాతవార్త** అంతరిక్ష పరిశోధనలో సరికొత్త చరిత్ర సృష్టించిన చంద్రయాన్-3 చివరి క్షణాల్లోనూ సరికొత్త ప్రయోగం చేసింది. ప్రస్తుతం జాబిల్లిపై చంద్రయాన్3లోని విక్రమ్ ల్యాండర్, ప్రజ్ఞాన్ రోవర్‌లు నిద్రావస్థ స్థితిలో ఉన్నాయి. అయితే అవి నిద్రలోకి జారుకోకముందు ఇస్రో శాస్త్రవేత్తలు ఒక కీలక ప్రయోగాన్ని చేపట్టారు. చంద్రుడిపై విక్రమ్‌ను మరోసారి ల్యాండింగ్ చేయించారు. ప్రస్తుతానికి విక్రమ్ ల్యాండర్‌లో ఉన్న ఇంధనం దీనికి ఉపయోగపడింది. శాస్త్రవేత్తలు ఇంజన్లను మండించి దాదాపు 40 సెంటీమీటర్ల వరకు పైకి లేపి మళ్లీ సురక్షితంగా జాబిల్లిపై దించారు. భవిష్యత్‌లో మనుషులను చంద్రమండలం పైకి పంపిస్తే వారిని భద్రంగా తిరిగి తీసుకురావడానికి ఇటువంటి ప్రయోగాలు ఉపయోగపడతాయని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. ప్రస్తుతానికి విక్రమ్ ల్యాండర్‌లోని అన్ని వ్యవస్థలు సక్రమంగా పనిచేస్తున్నాయంటూ ఇస్రో ట్విట్టర్ ఎక్స్‌లో ట్వీట్ చేసింది. ఇది మానవ సహిత ప్రయోగాల్లో క్షేమంగా మనుషులను తీసుకురావడానికి కిక్‌స్టార్ట్ వంటిదని ఇస్రో పేర్కొంది.

# కేంద్ర మంత్రి అమిత్‌షాతో అసోం సిఎం హిమంత భేటీ



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 4:** కేంద్ర హోమ్‌మంత్రి అమిత్‌షాతో సోమవారం అసోం ముఖ్యమంత్రి హిమంత బిస్వాశర్మ భేటీ అయ్యారు. రాష్ట్రం నుంచి పూర్తిస్థాయిలో ఆర్మ్‌డ్ ఫోర్సెస్ (స్పెషల్ పవర్స్) యాక్ట్ (ఎఎఫ్‌ఎస్‌పిఎ)ను ఉపసంహరించే సాధ్యాసాధ్యాలపై అమిత్‌షాతో హిమంత బిస్వాశర్మ చర్చించారు. తమ ప్రభుత్వం కేంద్రమంత్రి అమిత్‌షా ఇచ్చే సూచనల ఆధారంగా ఈ విషయంలో ముందడుగు వేస్తుందని అసోం సిఎం శర్మ అన్నారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' (ట్విటర్)లో పోస్టు చేశారు. 1958లో సాయుధ దళాల సిబ్బందికి ఈ వివాదాస్పద ఆర్ మ్డ్ ఫోర్సెస్ (స్పెషల్ పవర్స్) యాక్ట్ దఖలు పడింది. ఈ చట్టం ప్రకారం ప్రజల సౌకర్యార్థం కల్లోలిత ప్రాంతాల్లో అవసరమైతే కాల్పులు జరపడంసహా గాలింపు చేపట్టడం, అరెస్టు చేయడం వంటివి సాయుధ దళాలు నిర్వహిస్తాయి. ఒక ప్రాంతాన్ని లేదా జిల్లాను కల్లోలిత ప్రాంతంగా గుర్తిస్తే ఎఎఫ్‌ఎస్‌పిఎ ప్రకారం సాయుధ దళాలు తమ కార్యకలాపాలు సాగించేందుకు వీలు కలుగుతుంది. సాయుధ దళాలకు ఈ చట్టం ద్వారా సర్వాధికారాలు దఖలు పడడాన్ని చాలా సంస్థలు ఈ చట్టాన్ని క్రూరమైనదిగా అభవర్ణిస్తూ దాన్ని రద్దు చేయాలని చాలా కాలంగా డిమాండ్ చేస్తున్నారు. అయితే 1990 నుంచి అసోం అంతటా అమలులో ఉన్న ఈ వివాదాస్పద చట్టం చాలాకాలం కేంద్ర ప్రభుత్వం పొడిగిస్తూ వస్తున్నది. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం కూడా అదేబాటలో పయనిస్తున్నది. ఎఎఫ్‌ఎస్‌పిఎ చట్టం ప్రకారం కల్లోలిత ప్రాంతం అనే టాగ్‌ను గతేడాది ఏప్రిల్ 1 నుంచి తొమ్మిది జిల్లాలు, ఒక జిల్లాలోని ఒక సబ్ డివిజన్ మినహా అసోం రాష్ట్రమంతటా తొలగించారు. ప్రస్తుతం ఇది కేవలం 8 జిల్లాలకు మాత్రమే పరిమితయ్యారు.

# ఉదయనిధి స్టాలిన్‌పై బీహార్‌లో కేసు



**ముజఫరాపూర్,సెప్టెంబరు 2:** తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకెస్టాలిన్ కుమారుడు ఉదయనిధిస్టాలిన్‌పై బీహార్‌లోని ఒక కోర్టులో పిటిషన్ దాఖలు చేసారు. సనాతన ధర్మంపై ఉదయనిధి చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై చర్యలు తీసుకోవాలంటూ న్యాయవాది సుధీర్‌కుమార్ ఓఝా ఈ పిటిషన్ దాఖలుచేసారు. హిందూత్వ వాదుల సెంటిమెంట్లను దెబ్బతీసేలా స్టాలిన్ వివాదాస్పద వ్యాఖ్యలుచేసారని, ఆయనపై చర్యలకు ఆదేశించాలని కోరుతూ న్యాయవాది చీఫ్ జ్యుడిషియల్‌మేజిస్ట్రేట్‌పంకజ్‌కుమార్‌లాల్ ఎదుట పిటిషన్ అందచేసారు. అదేవిధంగా న్యాయవాదిపైనా విస్తృత ప్రచారం జరుగుతోంది. తరచూ రాజకీయ ప్రముఖులు, ఇతర సెలబ్రిటీలపై పిటిషన్లు వేస్తుంటారని ఆయనపై ఒక ప్రచారం నడుస్తోంది. తమిళనాడు ముఖ్యమంత్రి, ఆయన కుమారుడు కేబినెట్‌మంత్రి ఉదయనిధి స్టాలిన్‌లను ఐపిసికింద విచారణచేయాలనికోరారు. కాగా న్యాయమూర్తి ఈనెల 14వ తేదీకి ఈ కేసును వాయిదావేసారు. డిఎంకె యువజన విభాగం కార్యదర్శి తమిళనాడు యువజన సంక్షేమం క్రీడలశాఖమ ంత్రి ఉదయనిధి స్టాలిన్ శనివారం మాట్లాడుతూ సమానత్వం, సామాజిక న్యాయానికి వ్యతిరేకంగా సనాతనధర్మం ఉందని, ఇదొక కరోనా వైరస్, మలేరియా, డెంగ్యూ వైరస్‌ల వంటిదని వ్యాఖ్యలుచేసారు.

# వానాకాలం సాగు 1.16 కోట్ల ఎకరాలు

- అంచనాలో తగ్గిన 23.60 లక్షల ఎకరాలు
- లక్ష్యం 1.40 కోట్ల ఎకరాలు
- గతేడాది కంటే తగ్గిన ప్రధాన పంటలు
- సాగులో వెనుకబడిన 19 జిల్లాలు

**హైదరాబాద్, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:** ప్రస్తుత వానాకాలం సీజనులో తెలంగాణలో వివిధ పంటలు అన్నీ కలిపి మొత్తం 1,16,34,925 ఎకరాల్లో సాగయ్యాయి. వ్యవసాయ శాఖ సాగుపై వేసిన అంచనాల లక్ష్యం కంటే 23.60 లక్షల ఎకరాలు తగ్గింది. ప్రధాన పంటల విషయానికి వస్తే గత ఏడాది కంటే ఈ సారి తక్కువ విస్తీర్ణంలో సాగయ్యాయి. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో వ్యవసాయ శాఖ అంచనాలన్నీ తలకిందులయ్యాయి. పత్తి, మొక్కజొన్న, వరి, కంది తదితర పంటల సాగు విస్తీర్ణం వ్యవసాయ శాఖ ప్రణాళికలో వేసిన అంచనాల కంటే తక్కువగా నమోదైంది. సీజనులో రాష్ట్రం మొత్తం మీద 1,40,00,000 ఎకరాల్లో వివిధ పంటలు సాగు చేయాలని వ్యవసాయశాఖ లక్ష్యంగా పెట్టుకుంది. ఇందులో అత్యధికంగా 60 లక్షల ఎకరాల్లో వరి పటను సాగు చేయాలనే లక్ష్యం కాగా, 4 లక్షల ఎకరాలు తగ్గి 55,90,978 ఎకరాల్లో నాట్లు పడ్డాయి. అలాగే రెండో అతి పెద్ద పంటగా 55 లక్షల ఎకరాల్లో పత్తిని పండించాలని నిర్ణయించగా, భారీగా 10 లక్షల ఎకరాలు తగ్గి 44,70,360 లక్షల ఎకరాలకే పరిమితమైంది. ఇంకా మొక్కజొన్న 8 లక్షల ఎకరాలకు గాను 5,21,337 ఎకరాల్లో, కంది 8 లక్షల ఎకరాలకు 4,58,608 ఎకరాల్లోను, సోయాబీన్ 5 లక్షల ఎకరాలకు 4,43,775 ఎకరాల్లోను, పెసర లక్ష ఎకరాలకు భారీగా 53,474 ఎకరాల్లోను, మినుములు 50 వేల ఎకరాల్లో సాగు చేయాలని ప్రతిపాదించగా 19,427 ఎకరాల్లో సాగు చేశారు. కాగా గత ఏడాది కంటే ప్రస్తుత వానాకాలం సాగులో 19 జిల్లాలు వెనుకబడ్డాయి. వానాకాలం సాగు విస్తీర్ణం పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నా కనీసం గత ఏడాది ఇదే సమయంలో సాగైన విస్తీర్ణం కంటే తక్కువ కావడం గమనార్హం. రాష్ట్రంలోని కరీంనగర్ జిల్లాలో గత ఏడాది ఇదే సమయానికి 3,53,130 ఎకరాల్లో వివిధ పంటలు సాగు కాగా, ఈసారి 3,17,112 ఎకరాల్లో, పెద్దపల్లిలో 3,03,246 ఎకరాలకు గాను 2,65,408 ఎకరాల్లో, సిరిసిల్లాలో 2,40,423 ఎకరాలకు 2,27,884 ఎకరాల్లోను, మెదక్‌లో 4,18,608 ఎకరాలకు 3,43,524 ఎకరాల్లో, వరంగల్‌లో 2,53,220 ఎకరాలకు 2,49,087 ఎకరాలు, హన్మకొండలో 2.28.499 ఎకరాలకు 2.12.367 ఎకరాల్లోను, మహబూబాబాద్‌లో 3,83,687 ఎకరాలకు 3,42,300 ఎకరాల్లోను, ములుగులో 1,88,839 ఎకరాలకు 68,182 ఎకరాల్లోను, భూపాలపల్లిలో 2,18,246 ఎకరాలకు 1,76,145 ఎకరాలు, జనగాంలో 3,55,537 ఎకరాలకు 3,48,491 ఎకరాల్లోను, ఖమ్మంలో 4,72,803 ఎకరాలకు 4,12,365 ఎకరాల్లోను, మల్కాజిగిరిలో 24,842 ఎకరాలకు 17,422 ఎకరాల్లో, మహబూబ్‌నగర్‌లో 3,53,271 ఎకరాలకు 2,94,511 ఎకరాలు, నారాయణపేట్‌లో 4,48,842 ఎకరాలకు 3,86,848 ఎకరాలు, గద్వాల్‌లో 3,12,958 ఎకరాలకు 2,13,692 ఎకరాల్లో, నల్గొండలో 9,98,090 ఎకరాలకు 9,68,557 ఎకరాల్లో, సూర్యాపేట్‌లో 5,23,096 ఎకరాలకు 4,26,630 ఎకరాల్లో, భువనగిరి జిల్లాలో గత ఏడాది ఇదే సమయానికి 4,53,617 ఎకరాలు వివిధ పంటలు సాగు కాగా, ఈ సీజనులో ఇప్పటి వరకూ 4,06,823 ఎకరాల విస్తీర్ణంలో సాగు చేసినట్లు వ్యవసాయ శాఖ లెక్కలు వెల్లడిస్తున్నాయి. ఈ విధంగా ప్రస్తుత వానాకాలం సీజనులో వ్యవసాయ శాఖ వేసిన ప్రణాళికకు, వాస్తవంగా సాగైన విస్తీర్ణానికి ఎక్కడా పొంతన లేకుండా పోయింది.

## అప్పుల బాధతో ఇద్దరు రైతుల బలవన్మరణం

**హైదరాబాద్, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:** వ్యవసాయం కలిసి రాక, అప్పుల ఊబిలో కూరుకుపోయిన తెలంగాణలోని వివిధ ప్రాంతాలకు చెందిన ఇద్దరు రైతులు వాటిని తీర్చే అవకాశం కనిపించక బలవన్మరణానికి పాల్పడ్డారు. కరీంనగర్ జిల్లా రామడుగు మండలం దేశరాజుపల్లి గ్రామానికి చెందిన రైతు వెలుమల కుమార్ (34) తనకు ఉన్న రెండు ఎకరాల భూమితో పాటు, మరో నాలుగు ఎకరాలను కౌలుకు తీసుకుని వ్యవసాయం చేస్తున్నారు. ఈ క్రమంలో పొలాల్లో వరి, పత్తి సాగు చేస్తున్నారు. రెండేళ్ల క్రితం వివిధ పనులకై చేసిన అప్పు 7 లక్షల రూపాయలకు చేరింది. అయితే వ్యవసాయం కలిసిరాక అప్పులు భారం భరించ లేక తన వ్యవసాయ భూమిని అమ్మకానికి పెట్టారు. దానికి కూడా సరైన ధర రాకపోవడంతో మనోవేదనకు గురై పురుగుల మందును తాగి ఆత్మహత్యకు పాల్పడ్డారు. అలాగే భూపాలపల్లి జిల్లా కలికోటపల్లి గ్రామానికి చెందిన కె అశోక్ (35) అనే రైతుకు ఎకరం భూమి ఉండగా, పంటల నిమిత్తం అప్పులు చేసి వాటిని తీర్చడానికి అర ఎకరం పొలాన్ని అమ్మారు. మిగిలిన భూమితోపాటు, రెండేళ్లుగా మరో 10 ఎకరాలను కౌలుకు తీసుకుని వ్యవసాయం చేస్తున్నారు. ఈ సారి వరి, పత్తి వేయగా, ఇటీవల కురిసిన వర్షాలకు పంటలన్నీ పూర్తిగా నాశనమయ్యాయి. దీంతో దాదాపు 7 లక్షల రూపాయల మేర అప్పులు మిగిలాయి. పంట దెబ్బ తిని, చేసిన అప్పులు తీరే మార్గం కనిపించక పురుగులమందు తాగి ప్రాణాలు తీసుకున్నారు.



చైర్మన్ రఘుమారెడ్డిని సన్మానిస్తున్న నాయకులు

## కర్మన్‌ఘాట్ ధ్యానాంజనేయస్వామి దేవాలయ చైర్మన్‌గా నల్ల రఘుమారెడ్డి

**హైదరాబాద్ (సైదాబాద్), సెప్టెంబరు 4, ప్రభాతవార్త:** చారిత్రక నేపథ్యం కలిగిన శ్రీ కర్మన్‌ఘాట్ ధ్యానాంజనేయ స్వామి దేవాలయం పాలక మండలి చైర్మన్‌గా నల్ల రఘుమారెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. దేవాదాయ శాఖ రంగారెడ్డి జిల్లా అసిస్టెంట్ కమిషనర్ టి.శేఖర్, ఇన్‌స్పెక్టర్ ప్రణీత్‌కుమార్‌లు రఘుమారెడ్డిచే ప్రమాణ స్వీకారం చేయించి ధర్మకర్తల సమక్షంలో చైర్మన్‌గా బాధ్యతలు అప్పగించారు. అనంతరం రఘుమారెడ్డి మాట్లాడుతూ కర్మన్‌ఘాట్ ధ్యానాంజనేయస్వామి అత్యంత మహిమాన్వితుడని అన్నారు. చైర్మన్‌గా అవకాశం రావడం తన అదృష్టంగా భావిస్తానని, స్వామి వారికి సేవ చేసుకునే భాగ్యం కలిగిందన్నారు. దేవాలయ అభివృద్ధికి తన శాయశక్తులా కృషి చేస్తానని అన్నారు. భక్తులకు మరిన్ని మెరుగైన సౌకర్యాలు కల్పించడానికి కృషి చేస్తానని అన్నారు. పాలక మండలి చైర్మన్‌గా తన నియామకానికి సహకరించిన ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, ఇంద్రకరణ్‌రెడ్డిలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, దేవాలయ ధర్మకర్తలు గోగిరెడ్డి అంజిరెడ్డి, మేక సురేందర్‌రెడ్డి, ఛాతిరి మధుసాగర్, నారగోని శ్రీనివాస్ యాదవ్, గూడూరు మధుసూదన్‌రెడ్డి, చీర తిరుమలేష్, చేగోని సురేష్‌గౌడ్, బిల్లకంటి కిరణ్ కుమార్, బీసుకుంట్ల సతీష్‌గౌడ్, మేకల యాదగిరి, ముద్ద కళ్యాణ్ చక్రవర్తి, బబ్బురి ఆనంద్ కుమార్ గౌడ్, సంబరాజు శైలజ పాల్గొన్నారు.

## మారిన ధాన్యం టెండర్ల మార్గదర్శకాలు

**హైదరాబాద్, సెప్టెంబరు 4, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని ధాన్యం నిల్వలను వేలం వేసే ప్రక్రియలో మార్పులు చోటు చేసుకున్నాయి. టెండర్ల నిబంధనలకు సంబంధించిన మార్గదర్శకాలపై విమర్శలు రావడంతో వాటిలో మార్పులు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ధాన్యం పరిమాణం, బిడ్డర్ల వార్షిక లావాదేవీలు, నికర విలువను గణనీయంగా తగ్గింది. రాష్ట్రంలో నిల్వ ఉన్న ధాన్యంలో 25 లక్షల టన్నులను ఈ టెండర్ పద్దతిన అమ్మకం చేయాలని నిర్ణయించిన ప్రభుత్వం వాటిని ఆరు లాట్లుగా టెండర్లు పిలిచింది. అయితే ప్రస్తుతం మారిన నిబంధనలతో వాటిని 25 లాట్లుగా విభజించింది. అలాగే ఈ టెండర్ల ప్రక్రియలో పాల్గొనే సంస్థలకు 1,000 కోట్ల రూపాయల టర్నోవర్, నెట్ వర్త్ 100 కోట్ల రూపాయల ఉండాలనే నిబంధనలను సవరించింది. దీని ప్రకారం టెండర్లలో పాల్గొనే కంపెనీల వార్షిక లావాదేవీలు 200 కోట్ల రూపాయలు, బిడ్డర్ నెట్ వర్త్ 20 కోట్ల రూపాయలు ఉంటే సరిపోతుందని మార్పులు చేసింది. మారిన నిబంధనల నేపథ్యంలో ఈ నెల 14వ తేదీ వరకూ బిడ్డింగ్ దాఖలు చేసేందుకు గడువు విధించింది. అదే రోజు సాయంత్రం 5 గంటలకు టెక్నికల్ బిడ్ తెరుస్తుంది. 16వ తేదీ ఉదయం 11 గంటలకు ఫైనాన్షియల్ బిడ్‌ను తెరుస్తుంది. వీటిల్లో ఎక్కువ బిడ్‌ను కోట్ చేసిన సంస్థకు టెండర్‌ను అప్పగించనుంది.



ధర్నానుద్దేశించి ప్రసంగిస్తున్న ఎంపి ఆర్.కృష్ణయ్య

## 25వేల టీచర్ పోస్టులు భర్తీ చేయాలి

రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య

నిరుద్యోగ జెఎసి ఆధ్వర్యంలో ధర్నా

**హైదరాబాద్(ధర్నాచౌక్), సెప్టెంబరు 4, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం తక్షణమే 25 వేల టీచర్ పోస్టు భర్తీకై నోటిఫికేషన్ విడుదల చేయాలని బీసీ సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. సోమవారం నిరుద్యోగ జేఏసీ ఛైర్మన్ నీల వెంకటేష్, బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు ముఖ్య అతిధిగా హాజరై ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో 25వేల టీచర్ పోస్టులు ఖాళీగా ఉండగా కేవలం ఐదు వేల పోస్టులు భర్తీ చేస్తామని విద్యాశాఖా మంత్రి సబితాఇంద్రారెడ్డి ప్రకటించటం అన్యాయమని, పీఆర్‌సీ కమిటీ రిపోర్ట్‌లో ఉన్న ప్రకారం తక్షణమే 25వేల టీచర్ పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. టీచర్ పోస్టులు ఖాళీగా ఉండటంతో ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులు తీవ్రంగా నష్ట పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇతర రాష్ట్రాలలో ప్రతి సంవత్సరం టీచర్ పోస్టులు భర్తీ చేస్తున్నప్పటికీ మన రాష్ట్రంలో మాత్రం నామమాత్రంగా కొన్ని పోస్టులు భర్తీ చేస్తూ చేతులు దులుపుకుంటున్నారని ఆరోపించారు. ప్రతి పాఠశాలకు కంప్యూటర్‌లు పంపించారు కానీ కంప్యూటర్ టీచర్‌లను మాత్రం నియమించలేదని, తక్షణమే నాలుగు వేల మంది కంప్యూటర్ టీచర్లను, ప్రతి పాఠశాలకు ఒక అసిస్టెంట్‌ను, ఒక స్వీపర్‌ను నియమించాలని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మీద నిరుద్యోగులు ఆగ్రహంతో ఉన్నారని, తక్షణమే ఖాళీగా ఉన్న పోస్టులన్నీ భర్తీ చేయాలని, లేనిపక్షం ఉద్యమం తీవ్రరూపం దాలుస్తుందని హెచ్చరించారు. ఈ ధర్నా కార్యక్రమంలో నాయకులు వేముల రామకృష్ణ, అనంతయ్య, నందగోపాల్, రాజ్‌కుమార్, మోడి రాందేవ్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# రుణ మాఫీకి రూ.2 వేల కోట్లు

- బ్యాంకులకు నిధులు విడుదల చేసిన ఆర్థిక శాఖ

**హైదరాబాద్, సెప్టెంబరు 4, ప్రభాతవార్త :** లక్ష రూపాయల వరకూ పంట రుణాలు ఉన్న వారికి మాఫీ చేసే ప్రక్రియను అధికారులు వేగవంతం చేశారు. ఇందులో భాగంగా రుణ మాఫీ నిమిత్తం రాష్ట్ర ఆర్థిక శాఖ తాజాగా 2 వేల కోట్ల రూపాయలను బ్యాంకులకు విడుదల చేసింది. దీంతో సోమవారం నుండి రాష్ట్రంలోని బ్యాంకుల నుండి నేరుగా రైతుల ఖాతాల్లోకి రుణానికి సంబంధించిన మాఫీ సొమ్ము జమ అయినట్లు మొబైల్ ఫోన్లకు సమాచారం వస్తోంది. ఇప్పటికే పలువురు రైతుల ఖాతాల్లో జమ అయినట్లు సమాచారం రావడంతో వారంతా బ్యాంకులకు క్యూకడుతున్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినట్లు ఈ నెల 15వ తేదీ నాటికి లక్ష రూపాయల వరకూ ఉన్న పంట రుణాలను మొత్తంగా మాఫీ చేసే ప్రక్రియను పూర్తి చేసేందుకు ఆర్థిక శాఖ అధికారులు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టారు. ప్రభుత్వ లెక్కల ప్రకారం లక్ష రూపాయల వరకూ పంట రుణాలు ఉన్న వారిలో దాదాపు 20 లక్షల మంది ఉన్నట్లు అంచనా. వీరికి పంట రుణాల మాఫీ నిమిత్తం సుమారు 11 వేల కోట్ల రూపాయల మేర విడుదల చేయాల్సి ఉంటుంది.

# జమిలి ఎన్నికలంటే విపక్షాలకు భయమెందుకు?

- ఒబిసి జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్



మహిళలకు కుట్టుమిషన్‌ల అందజేస్తున్న ఎంపి కె.లక్ష్మణ్

**హైదరాబాద్ (సికిందరాబాద్), సెప్టెంబరు 4, ప్రభాతవార్త:** జమిలి ఎన్నికలంటే ప్రతిపక్షాలు ఉలిక్కి పడుతున్నాయని ఒబిసి జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె. లక్ష్మణ్ అన్నారు. సీతాఫల్‌మండిలోని మధురానగర్‌లో మేకల కీర్తి హర్షకిరణ్ ఆధ్వర్యంలో మహిళలకు కంప్యూటర్ శిక్షణ సెంటర్ ప్రారంభంతో పాటు కుట్టుశిక్షణ అనంతరం ఉచిత కుట్టుమిషన్‌ల పంపిణీ కార్యాక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఉపయోగపడే పలు బిల్లులను పార్లమెంట్‌లో ప్రవేశపెట్టడానికి ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేస్తున్నారని, ప్రత్యేక సమావేశాలు పెడితే ప్రతిపక్షాలు ఎందుకు బయపడుతున్నాయని ప్రశ్నించారు. జమిలి ఎన్నకల మీద విమర్శలు చేస్తున్న పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి తమిళనాడు సీఎం కొడుకు తమిళనాడు మంత్రి ఉదయనిధి స్టాలిన్ సనాతన ధర్మాన్ని నిర్మూలించాలని వ్యాఖ్యలు చేస్తే నోరు విప్పకపోవడం శోచనీయమని అన్నారు. ప్రతిపక్షాలకు హిందువుల ఓట్లు అవసరం లేదా అన్ని ప్రశ్నించారు. ప్రధాని మోడీ ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట వేస్తున్నారని తెలిపారు. మహిళలకు చట్టసభల్లో సముచిత స్థానం కల్పించారని, మహిళలకు ఆత్మగౌరవ నిలయాలుగా స్వచ్ఛ భారత్‌లో భాగంగా ఇంటింటికి మరుగుదొడ్లు నిర్మించారని తెలిపారు. పేద ప్రజలకు అండగా నిలబడే బీజేపీకి వచ్చే ఎన్నికల్లో తప్పకుండ పట్టం కడతారని అన్నారు. కార్యాకర్తలు అందరూ బీజేపీ విజయం కోసం కృషి చేయాలన్నారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో అధికారం రావడం ఖాయమన్నారు. మహిళలకు కంప్యూటర్ కోర్సు, కుట్టుశిక్షణ కేంద్రాన్ని నిర్వహిస్తున్న మేకల కీర్తిహర్షకిరణ్‌లను అభినందించారు. ఈ కార్యాక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు బూర్గుల శ్యాంసుందర్ గౌడ్, ప్రధానకార్యాదర్శి మేకల సారంగ పాణి, ఉపాధ్యక్షుడు రాచమల్ల కృష్ణమూర్తి, విజయ్, హరి, నాగేశ్వర్‌రెడ్డి, కన్నాభిరామ్, శ్యాంసుందర్, భిక్షపతి యాదవ్, ఆకుల శ్రీనివాస్, రమేష్ ముదిరాజ్, పర్మ, దత్తు ఇతర నేతలు పాల్గొన్నారు.

# ఎసిబికి పట్టుబడిన మహిళాఎఎస్ఐ, మరో కానిస్టేబుల్

## రూ.5వేలు లంచం తీసుకుంటూ దొరికిన వైనం

**హైదరాబాద్ (ఎల్.బి.నగర్), సెప్టెంబరు 4, ప్రభాతవార్త:** మహిళా పోలీస్‌స్టేషన్‌లో ఓ మహిళ ఏఎస్ఐ మరో కానిస్టేబుల్ ఏసీబీకి చిక్కారు. ఈ సంఘటన సరూర్‌నగర్ మహిళ పోలీస్‌స్టేషన్ పరిధిలో సోమవారం చోటు చేసుకుంది. ఏసీబీ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. ఐపిసి 498(ఎ) ప్రకారం నమోదైన కేసులో ఫిర్యాదుదారుడైన కంచన్‌బాగ్ పోలీస్‌స్టేషన్లో హోంగార్డుగా విధులు నిర్వహిస్తున్నాడు. అయితే ఈ కేసులో తన పేరును తొలగించాలని సరూర్‌నగర్ మహిళా పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఏఎస్ఐ సరళ, హెడ్‌కానిస్టేబుల్ నరసింహలను సంప్రదించాడు. నమోదైన కేసులో ఫిర్యాదుదారు పేరును ఉన్నతాధికారులకు నివేదిక సమర్పించాలని వారు రాముతో చెప్పారు. ఈ విషయంలో చాలా ఇబ్బందులు అవుతాయని ఇరువురి మధ్య చర్చ జరిగింది. అయితే ఈ కేసు విషయంలో హోంగార్డు రాము పేరును తొలగించేందుకు ఫిర్యాదుదారుడైన రామును రూ.5వేలు లంచం కావాలని ఏఎస్ఐ సరళ, హెడ్‌కానిస్టేబుల్ నరసింహ డిమాండ్ చేశారు. దీంతో తాను కూడా పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తానని తననే నేరుగా డబ్బులు డిమాండ్ చేయడంతో హోంగార్డు రాము ఏసీబీ అధికారులను సంప్రదించి జరిగిన విషయాన్ని వెల్లడించారు. వెంటనే అప్రమత్తమైన ఏసీబీ అధికారులు ప్రణాళిక బద్ధంగా ఒక కవర్లో రూ.5వేల నగదును పెట్టి రాముకు అప్పగించగా అతడు సోమవారం మధ్యాహ్నం ఏఎస్ఐ సరళ, హెడ్‌కానిస్టేబుల్ నరసింహకు ఆ కవర్‌ను ముట్టచెప్పాడు. ఏఎస్ఐ, కానిస్టేబుల్ కవర్ తీసుకున్న వెంటనే సిటీ రేంజ్ 1 ఏసీబీ బీఎస్పీ కే.శ్రీనివాస్‌రెడ్డి ఇతర బృందం వారిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్గ్గా పట్టుబడ్డ ఇద్దరిపై కేసు నమోదు చేసుకుని ఏసీబీ ప్రత్యేక న్యాయస్థానం ముందు హాజరు పరిచినట్లు ఎసిబి అధికారులు తెలిపారు. ఏ ప్రభుత్వ శాఖ ఉద్యోగైన తమ విధులను సక్రమంగా నిర్వహించకుండా ప్రజలను ఇబ్బందులకు గురి చేసి లంచం డిమాండ్ చేస్తే ఏసీబీ టోల్ ఫ్రీ ఫోన్ నంబర్ 1064 కు సమాచారం ఇవ్వాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఏసీబీ అధికారులు తెలిపారు.

# టాస్క్‌ఫోర్స్‌కు చిక్కిన అంతరాష్ట్ర డ్రగ్స్ స్మగ్లర్లు

## నిందితుల్లో రాజస్థాన్ హోంగార్డు

## రూ.10 లక్షల విలువైన ఎండిఎంఎ జప్తు

**హైదరాబాద్, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో మాదకద్రవ్యాల దందా ఆగడం లేదు. ఓవైపు గంజాయి, మరోవైపు ఇతర మాదకద్రవ్యాలు నిత్యం ఏదో ఒక చోట పట్టుబడుతూనే వుంది. ఈ క్రమంలో పశ్చిమ మండల పరిధిలో ఇద్దరు అంతరాష్ట్ర డ్రగ్స్ స్మగ్లర్లు టాస్క్‌ఫోర్స్ పోలీసులకు దొరికిపోయారు. ఈ సందర్భంగా వీరి వద్ద నుంచి పది లక్షల రూపాయల విలువచేసే ఎండిఎంఎ మాదకద్రవ్యాన్ని, రెండు సెల్‌ఫోన్లను జప్తు చేశారు. కాగా పట్టుబడ్డ ఇద్దరు స్మగ్లర్లలో ఒకతను రాజస్తాన్‌లో హోంగార్డుగా ఉద్యోగం చేస్తున్నాడని తేలింది. దీనికి సంబంధించిన వివరాలను పశ్చిమ మండల డిసిపి జోయల్ డేవిస్ సోమవారం మీడియాకు వెల్లడించారు. రాజస్తా న్‌లోని ప్రతాప్‌ఘర్‌కు చెందిన ప్రదీప్ శర్మ అలియాస్ కమల్ రానా (37) ప్రతాప్‌ఘర్ పోలీసు స్టేషన్‌లో హోంగార్డుగా పనిచేస్తున్నాడు. అయితే ఇతనికి ఏం పోయేకాలం దాపురించిందో తెలియదు కానీ కొంతకాలంగా మాదకద్రవ్యాల స్మగ్లింగ్‌లో దిగి డబ్బులు సంపాదించసాగాడు.

రాజస్తాన్‌లో కొందరు స్మగ్లర్ల నుంచి తక్కువ ధరకు లభించే ఎండిఎంఎ డ్రగ్స్‌ను ఖరీదు చేసి దానిని తెలంగాణలో తనకు నమ్మకంగా వుండే వారికి ఎక్కువ ధరకు అమ్మసాగాడు. ఈ క్రమంలో ఇతను రాజస్తాన్ నుంచి హైదరాబాద్‌కు పలుమార్లు వచ్చి ఎండిఎంఎ డ్రగ్స్ అ మ్మి దండిగానే సంపాదించాడు. కాగా ఇతని మిత్రుడు, అనుచరుడు కూడా అయిన కామారెడ్డిలోని బిచుకుందకు చెందిన మాతంవీర్ వీరేందర్ అలియాస్ వీరు (43)తో కలిసి పలుమార్లు తెలంగాణలో డ్రగ్స్ దందా నడిపాడు. ఈ క్రమంలో వీరు కూడా ఈ దందాలో మంచిగానే సంపాదించాడు. వీరు ఇటీవలే మాదాపూర్ పోలీసులకు డ్రగ్స్ కేసులో దొరికిపోగా ఇదే కేసులో ప్రదీప్ శర్మ పరారీలో వున్నాడు. కాగా కొన్ని నెలలుగా రాజస్తాన్‌లోనే వున్న ప్రదీప్ శర్మకు ఇటీవలే బెయిలుపై బయటకు వచ్చిన వీరు కొన్ని రోజుల క్రితం ఫోన్ చేసి తనకు అర్జంటుగా ఎండిఎంఎ డ్రగ్స్ కావాలని కోరాడు. దీంతో దీనిని తీసుకు ని సోమవారం నాడు హైదరాబాద్ వచ్చిన ప్రదీప్ శర్మ జూబ్లీహిల్స్‌లో తన మిత్రుడి కోసం కాపుకాశాడు. కాగా దీనిపై పక్కా సమాచారం అందుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీ సులు, స్థానిక పోలీసులు మొదట ప్రదీప్ శర్మను పట్టుకున్నారు.



అంతర్రాష్ట డ్రగ్స్ స్మగ్లర్ల అరెస్టు వివరాలను వెల్లడిస్తున్న పశ్చిమ మండల డిసిపి జోయల్ డేవిస్. చిత్రంలో టాస్క్‌ఫోర్స్ డిసిపి రాధాకిషన్‌రావు తదితరులున్నారు

అనంతరం అతన్ని విచారించగా వీరు కూడా దొరికిపోయాడు. వీరి వద్ద నుంచి 215 గ్రాముల ఎండిఎ ంఎ డ్రగ్స్‌తో పాటు ఎనిమిదిన్నర వేల రూపాయల నగదు, రెండు సెల్‌ఫోన్లు జప్తు చేశారు. పట్టుబడ్డ డ్రగ్స్ విలువ పది లక్షల రూపాయలుగా తేలింది. ఇద్దరు నిందితు లను తదుపరి విచారణ నిమిత్తం జూబ్లీహిల్స్ పోలీసులకు అప్పగించారు. ఈ సమావేశంలో టాస్క్‌ఫోర్స్ డిసిపి రాధాకిషన్ రావుతో పాటు జూబ్లీహిల్స్ ఎసిపి హరిప్రసా ద్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు జి.చెన్నయ్య

## వర్గీకరణకు వ్యతిరేకంగా 18 నుంచి 'హాలో మాల-చలో ఢిల్లీ'

మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు చెన్నయ్య

**హైదరాబాద్(సైఫాబాద్), సెప్టెంబరు 4, ప్రభాతవార్త:** ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణకు వ్యతిరేకంగా ఈ నెల 18వ తేదీ నుంచి జరగనున్న పార్లమెంట్ సమావేశాల నేపథ్యంలో 'హాలో మాల-చలో ఢిల్లీ' ఆందోళన కార్యక్రమం చేపడుతున్నామని మాల మహానాడు జాతీయ కమిటీ తెలిపింది. 18 తేదీ నుంచి 22వ తేదీ వరకు పార్లమెంట్ ఎదుట మాల ఉద్యోగులు, మాల మేధావులు, మాల జర్నలిస్టులు, మాల కళామండలి, మాల న్యాయవాదుల ఫోరం, తదితర అనుబంధ సంఘాలు ధర్నాలు, నిరసన ప్రదర్శనలు చేపడతాయని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు జి.చెన న్నయ్య తెలిపారు. సోమవారం నాడిక్కడ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణపై రాజకీయ పార్టీలు తమ వైఖరిని మార్చుకోవాలని, ఓటు బ్యాంక్ రాజకీయాలకు పాల్పడరాదని హెచ్చరించారు. వర్గీకరణకు మద్దతు ఇచ్చే రాజకీయ పార్టీలకు వచ్చే అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెపుతామని ఆ పార్టీలను భూస్థాపితం చేస్తామన్నారు. వర్గీకరణ సాధ్యం కాదని, సుప్రీంకోర్టు, పార్లమెంట్‌లో కేంద్ర మంత్రి, జాతీయ ఎస్సీ కమిషన్ గతంలో ఆనేక మార్లు ప్రకటించినప్పటికి రాజకీయ పార్టీలు సిగ్గు లేకుండా వర్గీకరణ చేస్తామని ప్రకటించి మాల, మాదిగల మధ్య చిచ్చు పెడుతున్నారని ఆయన ధ్వజమెత్తారు. ఇటీవల కాలంలో కేంద్ర మంత్రి నారాయణస్వామి రాజ్యసభ వేదికగా వర్గీకరణ సాధ్యం కాదని చెప్పారని, 13 రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతం తీవ్రంగా వ్యతిరేకిస్తునాయని చెప్పారు. వర్గీకరణకు మద్దతు ఇవ్వరాదని ఢిల్లీలో కేంద్ర మంత్రులు, వివిధ రాజకీయ పార్టీల అధ్యక్షులు, పార్లమెంట్ సభ్యులకు వినతి పత్రాలను సమర్పిస్తామన్నారు. ఈ సమావేశంలో మాల మహానాడు నాయకులు జంగా శ్రీనివాస్, వెంకటేష్, ఇంద్రన్న, బైండ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కొందుర్గులో పృథ్వీగౌడ్ అంత్యక్రియలు

తరలివచ్చిన బంధుమిత్రులు.. పాల్గొన్న గ్రామస్థులు

**కొందుర్గు, సెప్టెంబరు 4, ప్రభాతవార్త :** హైదరాబాద్‌లో అక్కను రక్షించబోయి ఉన్మాది చేతిలో కత్తిపోట్లకు గురై మృతి చెందిన గుండుమళ్ల పృథ్వీగౌడ్ (24) అంత్యక్రియలు సోమవారం సాయంత్రం కొందుర్గు అశ్రునాయనాల మధ్య కుటుంబ సభ్యులు నిర్వ హించారు. పృథ్వీగౌడ్ మరణ వార్త తెలుసుకొన్న గ్రామస్థులు, బంధుమిత్రులు సోమవారం ఉదయం నుంచే అతని ఇంటి వద్దకు చేరుకున్నారు. సోమవారం సాయంత్రం పృథ్వీగౌడ్ మృతదేహం కొందుర్గు రాగానే సైకో శివకుమార్‌ను వెంటనే ఉరితీయాలని లేదా ఎన్‌కౌంటర్ చేయాలని స్థానిక చౌరస్తాలో యువజన సంఘాలు, వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు, యువకులు గ్రామస్తులు రాస్తారోకోచేసి బైఠాయించారు.

## రెండు రోజులు గడుస్తున్నా తెలియని మహిళ ఆచూకీ

నాలాలో పడి ఉండవచ్చునని కుటుంబసభ్యుల అనుమానం

**హైదరాబాద్ (ధర్నాచౌక్), సెప్టెంబరు 4, ప్రభాతవార్త:** గాంధీనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని దామోదరం సంజీవయ్యనగర్‌లో నివసించే జి.లక్ష్మి (55) అనే మహిళ హఠాత్తుగా అదృశ్యం అయ్యింది. ఆదివారం ఆమె కూతురు సుజాత తల్లి వద్దకు వచ్చింది. తల్లి కనిపిం చక పోవటంతో ఖంగారు పడిన ఆమె పరిసరాలు వెతికినా ఫలితం లేకపోయింది. వంట ఇంట్లో స్టవ్‌పై అన్నం వుడుకుతూ ఉండటం, ఫోన్ చార్జింగ్ పెట్టి ఉండటం, తల్లి ఎంత సేపటికీ కనిపించకపోవటంతో కంగారు పడిన ఆమె సోదరి సునీతతో కలసి గాంధీనగర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు లక్ష్మి నివసించే ఇంటి వెనుకాల గోడ కూలి ఉండటం, నాలాకు రిటర్నింగ్ వాల్ లేకపోవటం, ఆమె కాలకృత్యాలకు అక్కడకే వెళ్తూ ఉండేదని తెలియటంతో ప్రమాదవశాత్తూ నాలాలో పడి పోయి ఉండవచ్చునని కుటుంబసభ్యులు, పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తూ లక్ష్మి కోసం ముమ్మరంగా గాలింపు ప్రారంభించారు. ప్రత్యేక డీఆర్ఎఫ్ సిబ్బందితో సోమవారం గాలించినప్పటికీ లక్ష్మి ఆచూకీ తెలియలేదు. స్థానిక ఎమ్మెల్యే ముఠా గోపాల్, కార్పోరేటర్ రచనశ్రీ తదితరులు సంఘటనా స్థలిని పర్యవేక్షించి, ఆమె కుటుంబసభ్యులకు ధైర్యం చెప్పారు.

## లారీ ఢీకొని విద్యార్థిని దుర్మరణం

మరొకరికి తీవ్రగాయాలు



శివాని(ఫైల్)

**హైదరాబాద్ (ఉప్పల్), సెప్టెంబరు 4, ప్రభాతవార్త** :ద్విచక్రవాహనంపై వెళుతున్న ఇద్దరు విద్యార్థినులను గుర్తుతెలియని లారీ ఢీకొట్టడంతో ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా, మరొకరు తీవ్రంగా గాయపడిన సంఘటన ఉప్పల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్ఐ శంకర్ తెలిపిన వివరాల ప్రకారం.. ఉప్పల్ గణేశనగర్‌లో నివసించే తాండ శ్రీనివాస్ కుమార్తె శివాని (19), ఆమె స్నేహితురాలు సారిక(19) హబ్సిగూడలోని శ్రీమేధ డిగ్రీ కళాశాలలో బికాం చదువుకుంటున్నారు. సోమవారం కళాశాలకు వెళ్లి హబ్సిగూడ నుంచి ఉప్పల్‌లోని తిరిగి ఇంటికి ఇస్తుండగా ఉప్పల్ స్టేడియం మెట్రో స్టేషన్ వద్దకు రాగానే వెనుకనుంచి వచ్చిన గుర్తు తెలియని లారీ ఢీకొట్టి వెళ్లినట్లు తెలిపారు. దీంతో వాహనంపై కిందపడిన శివాని అక్కడికక్కడే మృతి చెందగా, మరో యువతికి తీవ్రగాయాలు అయినట్లు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం గాంధీ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. గాయపడిన సారికను యశోద ఆసుపత్రిలో చేర్పించినట్లు తెలిపారు. ప్రమాదానికి కారణమైన లారీ కోసం గాలిస్తున్నామని ఎస్ఐ శంకర్ తెలిపారు. ఈ మేరకు ఉప్పల్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## వైద్యం ముసుగులో వివాహితపై అత్యాచారం

### భూతవైద్యుడి అరెస్ట్

**హైదరాబాద్ (చాంద్రాయణగుట్ట), సెప్టెంబరు 4, ప్రభాతవార్త :** హైదరాబాద్ పాతబస్తీలో భూతవైద్యం పేరుతో ఆరోగ్యం సరిచేస్తానని మాయమాటలు చెప్పి వివాహితపై అత్యాచారం జరిపిన దొంగబాబాను బండ్లగూడ పోలీసులు సోమవారం అరెస్ట్‌చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ కేసును సంబంధించిన వివరాలను బండ్లగూడ ఎసిపి మనోజ్‌కుమార్ మీడియా సమావేశంలో వెల్లడించారు. హుస్సేనీ ఆలం ప్రాంతానికి చెందిన ఓ యువతికి కొద్ది రోజులక్రితం పాతబస్తీ భవానీనగర్‌కు చెందిన యువకుడితో వివాహం జరిగింది. కాగా ఆ యువతికి ఆరోగ్యం సరిగ్గా లేనందున బండ్లగూడ రెహ్మత్ కాలనీ, నఫీస్ గార్డెన్ సమీపంలో ఉన్న మజహార్ ఖాన్ (33) అనే మంత్రగాడి వద్దకు కుటుంబసభ్యులు వైద్యం కోసం తీసుకెళ్లారు. అత్త, భర్తను బయట ఉంచి వైద్యం పేరుతో ఆ యువతిని గదిలోకి తీసుకెళ్లి కడుపుపై ఆయిల్‌తో మజహార్ ఖాన్ మర్దన చేశాడు. అనంతరం ఆ వివాహితతో అసభ్యకరంగా ప్రవర్తించాడు. ఈ విషయాన్ని ఎవరికి చెప్పవద్దని, చెబితే కుటుంబ సభ్యులు చనిపోతారని భూదవైద్యుడు ఆ యువతిని బెదిరించాడు. భూత వైద్యుడు భర్తను పిలిచి యువతి ఒంటిపై దెయ్యాలు ఉన్నాయని అబద్ధం చెప్పాడు. ఇంటికివెళ్లిన తర్వాత ఆ యువతి భర్త, అత్తలకు బాబా చేసిన చేష్టలు గురించి వివరించింది. ఒంటిపై దయ్యాలు ఉన్నందున ఈ విషయాన్ని భర్త పట్టించుకోలేదు. కొద్దిరోజుల తర్వాత యువతి తన సోదరితో భూతవైద్యుడు బాబా చేసిన చేష్టలు గురించి తెలియజేసింది. వెంటనే బాధితురాలి సోదరి, తల్లిదండ్రులు గత జూలై 16న బాబాపై భవానీనగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కాగా సంఘటన బండ్లగూడలో జరగటంతో కేసును భవానీనగర్ పోలీసులు పాతబస్తీ బండ్లగూడ పోలీస్‌స్టేషన్‌కు బదలీ చేశారు. బండ్లగూడ పోలీసులు సోమవారం భూతవైద్యుడు మజహార్‌ఖాన్‌ను అరెస్ట్‌చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ కేసును బండ్లగూడ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## రామాయంపేట ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో అడ్మిషన్లకు స్థానికంగా నోటిఫికేషన్ జారీ

### నాలుగు కోర్సుల్లో ప్రవేశాలు

**హైదరాబాద్, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది మూడు ప్రభుత్వ డిగ్రీ కాలేజీలకు అనుమతి ఇచ్చింది. అందులో మెదక్ జిల్లా రామాయంపేటలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో ఈ ఏడాది 2023-24 విద్యా సంవత్సరంలో అడ్మిషన్లు చేపట్టడం కోసం ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు చేపట్టిన వారు వెంటనే స్థానిక వార్తపత్రికల్లో అడ్మిషన్ల భర్తీకి నోటిఫికేషన్‌ను జారీ చేయాలని కళాశాల విద్య కమిషనర్ వాకాటి కరుణ ఆదేశాలు జారీ చేశారు. ఈ ఏడాది నుంచే అడ్మిషన్లను తీసుకోనున్న నేపథ్యంలో వెంటనే అడ్మిషన్ల నోటిఫికేషన్‌ను స్థానికంగా జారీ చేయాలని కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. అలాగే కొత్తగా ఏర్పాటు కానున్న ప్రభుత్వ డిగ్రీ కాలేజీని ఎక్కడ ఏర్పాటు చేయాలో ప్రాంతాన్ని, అవసరమైన భవనాన్ని ఎంపిక చేయాలని ఆదేశించారు. ఈ ఏడాది నుంచి కొత్తగా ప్రారంభం కానున్న రామాయంపేట ప్రభుత్వం డిగ్రీ కాలేజీల్లో 4 కోర్సుల్లో అడ్మిషన్లను తీసుకోనున్నారు. బీఏ సీబీసీఎస్(ఇంగ్లీష్ మీడియం)లో 60 సీట్లు, బీకామ్(కంప్యూటర్ అప్లికేషన్స్) సీబీసీఎస్(ఇంగ్లీష్ మీడియం) 60 సీట్లు, బీఎస్సీ(లైఫ్ సైన్సెస్) సీబీసీఎస్(ఇంగ్లీష్ మీడియం)లో 60 సీట్లు, బీఎస్సీ(ఫిజికల్ సైన్సెస్) సీబీసీఎస్(ఇంగ్లీష్ మీడియం)లో 60 సీట్లలో అడ్మిషన్లను చేపట్టనున్నారు.

## మహిళలు, చిన్నారులపై అఘాయిత్యాల నివారణకు డబ్ల్యుఎస్‌డబ్ల్యు మరో ముందడుగు

- బాధితుల రక్షణకు బిబిఎతో కీలక ఒప్పందం

**హైదరాబాద్, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:** మహిళలు, చిన్నారుల రక్షణకు వారిపై జరిగే నేరాలను నివారించేందుకు ఏర్పాటైన మహిళా భద్రతా విభాగం (డబ్ల్యుఎస్‌డబ్ల్యు) మరో కీలక ముందడుగు వేసింది. మహిళలు, చిన్నారుల పట్ల జరిగే లైంగిక నేరాలు, ఆన్‌లైన్ ద్వారా జరిగే అఘాయిత్యాలను అరికట్టేందుకు, ఈ క్రమంలో బా ధితులకు అన్ని విధాల అండగా వుండేందుకు బచ్‌బన్ బచావో ఆందోళణ్ (బిబిఎ)తో ఒక ఒప్పందం కుదుర్చుకుంది. స్వచ్ఛంద సంస్థ అయిన బిబిఎ చిన్నారులపై జరిగే లైంగిక నేరాల నివారణకు తనవంతుగా కృషి చేయడంతో పాటు బాధితులకు న్యాయ సహాయం చేయడం, వారికి చేయూత నివ్వడం, విద్యావకాశాలు వుండేలా చేయ డం, నేరగాళ్లకు శిక్షలు పడేందుకు న్యాయపరంగా సహాయం చేయడంలో తనవంతు కృషిని అందిస్తుంది. ఇదే సమయంలో మహిళలు బాధితులయితే వారికి ఉపాధి అ వకాశాలు కల్పించడంతో పాటు రక్షణ కూడా కల్పిస్తుంటుంది. ఈ క్రమంలోనే డబ్ల్యుఎస్‌డబ్ల్యు, బిబిఎతో సోమవారం నాడు ఒప్పందం కుదుర్చుకుంది. లక్డికాపూల్‌లోని డబ్ల్యుఎస్‌డబ్ల్యు కార్యాలయంలో జరిగిన ఓ కార్యక్రమంలో ఈ విభాగం అదనపు డిజి శిఖా గోయల్‌తో పాటు డిఐజి సుమతి సహా ఇతర అధికారులు బిబిఎ ప్రతినిధులు ఇందులో పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా శిఖా గోయల్ మాట్లాడుతూ బిబిఎ సేవలను కొనియాడారు. లైంగిక దాడులకు గురైన బాధితులకు సహాయం చేయడంలో బి బిఎ చేస్తున్న కృషిని ఆమె ప్రశంసించారు. బిబిఎ గత ఏడాది మొదటిసారిగా ఒప్పందం జరగగా ఈసారి రెండవసారి జరిగిందని ఆమె తెలిపారు. ఈ సంస్థ బాధితులకు ఆర్థికంగా కూడా చేయూతని వ్వడం అభినందనీయమని ఆమె అన్నారు.



**మహిళలపై అఘాయిత్యాల నివారణకు బిబిఎ ప్రతినిధులతో జరిగిన ఒప్పందంలో పాల్గొన్న మహిళా భద్రతా విభాగం అదనపు డిజి శిఖా గోయల్, డిఐజి సుమతి తదితరులు**

## మహబూబాబాద్, పాలేరు ప్రభుత్వ ఇంజినీరింగ్ కాలేజీల్లో ప్రవేశాలకు ప్రత్యేక హెల్ప్‌లైన్ సెంటర్లు

### సీట్ల కోసం 8 వరకు దరఖాస్తు.. వెబ్‌ఆప్షన్లకు అవకాశం

**హైదరాబాద్, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది కొత్తగా మహబూబాబాద్, పాలేరు ప్రాంతాల్లో కొత్తగా ప్రభుత్వ ఇంజనీరింగ్ కాలేజీలకు అనుమతి ఇచ్చిన సంగతి తెలిసిందే. అయితే ఈ కాలేజీల్లో అడ్మిషన్ల కోసం ఎంసెట్-2023లో కేవలం స్పెషల్ ఫేజ్‌లోనే అవకాశం కల్పించినందున.. మిగిలిన సీట్లను భర్తీ చేయడం కోసం మూడు ప్రత్యేక హెల్ప్‌లైన్ సెంటర్లను ఏర్పాటు చేశారు. మహబూబాబాద్ కాలేజీతోపాటు, పాలేరు కాలేజీల్లో సెంటర్లను ఏర్పాటు చేసి ప్రత్యేకంగా హైదరాబాద్‌లోని మాసబ్‌ట్యాంక్‌లో ఉన్న ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీలో మరో హెల్ప్‌లైన్ సెంటర్‌ను ఏర్పాటు చేశారు.

ఈ మూడు కేంద్రాల్లోనూ విద్యార్థులు తాము చేరాలనుకునే కోర్సులో చేరడం కోసం ప్రాసెసింగ్ ఫీజు చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ వాకాటి కరుణ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విద్యార్థులు ఈ నెల 8 వరకు సర్టిఫికెట్ వెరిఫికేషన్‌లో పాల్గొనవచ్చని.. అదేవిధంగా ఈ నెల 8 వరకు విద్యార్థులు వెబ్ ఆప్షన్లను ఇవ్వడానికి అవకాశం కల్పించినట్టు ప్రకటనలో పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకొని సీట్ల కోసం వెబ్ ఆప్షన్లు ఇచ్చిన వారికి ఈ నెల 10న సీట్ల కేటాయింపు చేయనున్నట్టు కమిషనర్ ప్రకటనలో స్పష్టం చేశారు. మహబూబాబాద్ కాలేజీలో సీఎస్‌డీలో 61 సీట్లు, సీఎస్‌ఈలో 43 సీట్లు, ఈసీఈలో 65 సీట్లు ఉన్నాయని.. అలాగే పాలేరు కాలేజీలో సీఎస్‌డీలో 59 సీట్లు, సీఎస్‌ఈలో 31 సీట్లు, ఈసీఈలో 65 సీట్లు అందుబాటులో ఉన్నట్టు ప్రకటించారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

## శ్రీనివాస్‌గౌడ్ ఎలక్షన్ పిటిషన్‌పై అడ్వకేట్ కమిషన్‌ను నియమించిన హైకోర్టు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 4:** మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ఎలక్షన్ పిటీషన్‌పై అడ్వకేట్ కమిషన్‌ను తెలంగాణ హైకోర్టు నియమించింది. ఈనెల 11వ తేదీలోపు విచారణ పూర్తి చేయాలని అడ్వకేట్ కమిషనర్‌కు హైకోర్టు ఆదేశించింది. సాక్షుల విచారణ, ఎవిడెన్స్‌ను అడ్వకేట్ కమిషనర్ పరిశీలించనున్నారు. సాక్ష్యాలను వ్యక్తిగతంగా నోటీసులు జారీ చేయాలని రిజిస్ట్రీకి హైకోర్టు ఆదేశించింది. ఈనెల 8వ తేదీన ప్రస్తుత మెదక్ జిల్లా ఆర్డీవో స్టేట్‌మెంట్‌ను అడ్వకేట్ కమిషనర్ రికార్డ్ చేయనున్నారు. నల్లగొండ అడిషనల్ కలెక్టర్ స్టేట్‌మెంట్‌ను ఈనెల 11వ తేదీన రికార్డ్ చేస్తారు. తదుపరి విచారణ సెప్టెంబర్ 12వ తేదీకి హైకోర్టు వాయిదా వేసింది.

## మాపై నమ్మకం ఉంచినందుకు కృతజ్ఞతలు

### కాంగ్రెస్ పెద్దలకు ధన్యవాదాలు: టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబరు 4, ప్రభాతవార్త :** సిడబ్ల్యుసి సమావేశాలు హైదరాబాద్‌లో నిర్వహిండానికి ఒప్పుకున్న కాంగ్రెస్ పెద్దలకు దన్యవాదాలు అని టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ కాంగ్రెస్‌పై ఏఐసిసి పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటామన్నారు. పార్టీ జాతీయ అధ్యక్షులు ఖర్గే రాష్ట్రానికి చెందిన వ్యక్తి అన్నారు. రజాకార్ల చేతిలో ఖర్గే కుటుంబం చనిపోయిందన్నారు. రాష్ట్ర రాజకీయాలు మాత్రమే కాకుండా దేశవ్యాప్తంగా అనేక అంశాలపై సిడబ్ల్యుసి సమావేశంల్లో చర్చ జరుగుతుందన్నారు. సెప్టెంబరు 17న తెలంగాణ ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. జాతీయ రాజకీయాల చర్చకు సిడబ్ల్యుసి సమావేశం వేదిక కానుందన్నారు. సిడబ్ల్యుసి సమావేశాల్లో ఐదు రాష్ట్రాల ఎన్నికలు, పార్లమెంటు ఎన్నికలు, పొత్తులు, వ్యూహాలు, కాంగ్రెస్ పార్టీ బలోపేతంపై నిర్ణయాలు ఉంటాయన్నారు. కాంగ్రెస్ నాయకులమంతా కలిసి సిడబుల్యుసి సమావేశాలను విజయవంతం చేస్తామన్నారు. ఇండియా కూటమీ గెలవడానికి వ్యూహం తెలంగాణలో రూపొందుతుందన్నారు. ఇక్కడ ఏర్పాటు చేయడంపై సోనియాగాంధీ, మల్లిఖార్జున ఖర్గే, రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీ, కెసి వేణుగోపాలచారికు కృతజ్ఞుతలు తెలిపారు. 60 సంవత్సరాల తెలంగాణ కలను నిజం చేసిన కాంగ్రెస్ పార్టీ చారిత్రకంగా తెలంగాణకు ఎంతో ముఖ్యమైన సెప్టెంబరు 17 సందర్భంలో కాంగ్రెస్ పార్టీ అత్యున్నత నిర్ణయాక మండలి సిడబ్ల్యుసి సమావేశాలకు ఎంచుకోవడం అంటే తెలంగాణ పట్ల కాంగ్రెస్ పార్టీకున్న గౌరవానికి నిరద్శనం అన్నారు.

## విద్యార్థుల్లోని ప్రతిభను ఉపాధ్యాయులే వెలికితీయాలి

- ఉత్తమ ఉపాధ్యాయులతో మంత్రి సబితా ఇంద్రారెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:** తెలంగాణ విద్యార్థులు తమ భవిష్యత్ ఆశయాలను సాధించే విధంగా ఉపాధ్యాయులు స్ఫూర్తిదాయకంగా వ్యవహారించాలని విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. విద్యార్థుల్లో అంతర్లీనంగా దాగిఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఉపాధ్యాయులతో మంత్రి సబితా ఇంద్రారెడ్డి సోమవారం ముచ్చటించారు. మర్రిచెన్నారెడ్డి మానవ వనరుల కార్యాలయంలో రాష్ట్రంలోని పాఠశాల స్థాయి నుంచి యూనివర్సిటీ స్థాయి వరకు ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఉపాధ్యాయులతో మంత్రి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి, వైస్‌ఛైర్మన్లు ప్రొఫెసర్ వెంకటరమణ, మహమూద్, పాఠశాల విద్య డైరక్టర్ శ్రీదేవసేనతోపాటు ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారికి మంత్రి సబితా ఇంద్రారెడ్డి అభినందించారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారి అనుభవాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. దేశ భవిష్యత్తు ఉపాధ్యాయుల చేతుల్లో సురక్షితంగా ఉంటుందని మంత్రి పేర్కొన్నారు. ప్రతి వ్యక్తి జీవితంలో ఉపాధ్యాయుల పాత్ర ప్రముఖంగా ఉంటుందన్నారు.

## ఓటరు జాబితా తయారీలో పార్టీల ప్రతినిధులు సహకరించాలి

### ఎన్నికల అధికారి, జిహెచ్‌ఎంసి కమిషనర్ రోనాల్డ్‌రోస్

**హైదరాబాద్, సెప్టెంబరు 4, ప్రభాతవార్త :** ముసాయిదా ఓటరు జాబితా విడుదల అయిన నేపథ్యంలో తప్పులు లేకుండా స్వచ్ఛమైన ఓటరు జాబితా తయారీలో రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ వంతు సహకారం అందించాలని హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి, జిహెచ్‌ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ కోరారు. ఓటరు జాబితాలో తప్పుల సవరణపై జాతీయ, రాష్ట్ర స్థాయి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, రిటర్నింగ్ అధికారులు, జిహెచ్‌ఎంసి ఎన్నికల సంబంధించిన నోడల్ అధికారులతో హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి సోమవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఆయా పార్టీల ప్రతినిధులు ఓటరు జాబితాలో తెలియజేసిన అభ్యంతరాలను పోలింగ్ బూతల్ మార్పులపై పరిశీలించి లిచత పూర్వకంగా సమాధానం అందజేయాలని ఆర్‌ఓలను, ఈఆర్‌ఓలను ఆదేశించారు. సెకండ్ సమ్మరి రివిజన్‌లో భాగంగా చేపట్టిన ప్రత్యేక ఓటరు క్యాంపేయిన్‌లో ప్రత్యేంకగా బిఎల్‌ఓ ఆప్ అందుబాటులో ఉందని తెలియజేశారు. ఎవరైనా బిఎల్‌ఓలు విధులు సక్రమంగా నిర్వహించని వారిపై చర్యలు తీసుకుంటామన్నారు.

హైదరాబాద్ జిల్లాలో 15 నియోజకవర్గాలో వివిధ రకాల తప్పులు, సవరణలు ఉన్న 4.61లక్షల ఓటర్లకు సంబంధించిన ఫారం.8 ద్వారా తీసుకోవాల్సి ఉండగ ఇప్పటి వరకు 4,20,499 దరఖాస్తులు సేకరించినట్లు, మిగిలిన 41.269 మంది కలెక్ట్ చేయాల్సి ఉందన్నారు. ఓటరు నమోదు ప్రత్యేక క్యాంపేయిన్ సందర్భంగా 12,147 దరఖాస్తులు వచ్చాయన్నారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన ప్రకారంగా నియోజకవర్గ స్థాయిలో ప్రతి బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు ఈఆర్‌ఓల అధ్యక్షతన ఆర్‌ఓలతో పాటు అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం జరుగుతుందన్నారు. గత నెల 26,27 తేదీలలో, సెప్టెంబరు 2, 3 తేదీలలో జరిగిన ప్రత్యేక సమ్మరి రివిజన్ క్యాంపేయిన్ కార్యక్రమానికి విశేష స్పందన వచ్చిందన్నారు.

మరో రెండు తేదీలలో ప్రత్యేక క్యాంపేయిన్ ఏర్పాటు చేయాలని ఆల్ పార్టీల ప్రతినిధులు జిల్లా ఎన్నికల అధికారి కోరగా, రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారికి నివేదించడం జరుగుతుందని, అనుమతి రాగానే నిర్వహించనున్నట్లు తెలిపారు. ఓటరు అవగాహనకు జిహెచ్‌ఎంసి పరిధిలో 10 లక్షల మంది ఆస్తిపన్ను దారులకు మొబైల్ ఫోన్ ఎస్‌ఎంఎస్ పంపించినట్లు జరిగిందని, ప్రధాన కూడళ్ళ, బస్టాండ్‌లు, రైల్వేస్టేషన్‌లలో ప్రచారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## మళ్లీ మ్యాచ్‌కు వర్షం అంతరాయం

- డక్‌వర్త్‌లూయిస్ పద్ధతిలో భారత్ నేపాల్ మ్యాచ్
- 23 ఓవర్లు..145 లక్ష్యం 6 -వికెట్ నష్టపోకుండా భారత్ గెలుపు



**పల్లెకేలే, సెప్టెంబరు 4 :** ఆసియాకప్‌లో భారత్‌నేపాల్‌జట్లమధ్య జరుగుతున్న మ్యాచ్‌ను మళ్లీ వర్షం నిలిపివేసింది. నేపాల్ ఇన్నింగ్స్ ముగిసి భారత్ బ్యాటింగ్‌కు దిగి నాలుగు ఓవర్లుగడిచేసరికే వర్షం ఆటంకంకలిగించింది. శ్రీలంకలోని పల్లెకేలే ప్రాంతంలో భారీ వర్షం కురియడంతో మైదానం మొత్తం కవర్లతో కప్పి ఉంచారు. పదిగంటలకు మళ్లీ మ్యాచ్‌ను ప్రారంభించాలనినిర్ణయించిన అంపైర్లు మ్యాచ్‌ను 50 ఓవర్లనుంచి 23 ఓవర్లకు కుదించారు. డక్‌వర్త్‌లూయిస్ ప్రకారం భారత్ లక్ష్యం 145గా నిర్దేశించారు. రాత్రి పదిగంటల ప్రాంతంలో మైదానాన్ని అంపైర్లు పరిశీలించారు. 10.20 నిమిషాల్లోపు ప్రారంభం కాకుంటే మ్యాచ్‌రద్దయేపరిస్థితి ఉంది. అంతకుముందే ప్రారంభిస్తే 20 ఓవర్లమ్యాచ్‌నిర్వహించేందుకు సిద్ధం అయ్యారు. భారత్ టార్గెట్‌ను 145గా నిర్దేశించారు. చివరకు 16.6 ఓవర్లు పూర్తయ్యేసరికి భారత్ ఒక్క వికెట్‌కూడా నష్టపోకుండా 140 పరుగులుచేసింది. 24 బంతుల్లో కేవలం ఐదు పరుగులు మాత్రమే అవసరం అయిన దశలో భారత్ తన బ్యాటింగ్ పట్టును పెంచింది. టాస్‌గెలిచిన భారత్ తొలుత బౌలింగ్‌ను ఎంచుకోవడంతో నేపాల్ బ్యాటర్లు 230 పరుగులకు ఆలౌట్ అయ్యారు. భారత్‌కు 231 పరుగుల లక్ష్యంనిర్దేశించినా వర్షం ఆటంకం కలిగించడంతో 23 ఓవర్లకే మ్యాచ్‌ను కుదించి లక్ష్యం 145గా అంపైర్లు నిర్ణయించారు. డక్‌వర్త్‌లూయిస్ విధానంలో జరుగుతున్న మ్యాచ్‌లో భారత్ గెలుపు సునాయాసమేనని తేలి పోయింది. చివరకు 20.1 ఓవర్లలో ఒక్క వికెట్‌కూడా నష్టపోకుండా భారత్ 147 పరుగులుచేసి లక్ష్యాన్నిఛేదించి విజయం సాధించింది.

## కుహానా కాంగ్రెస్ రాజకీయాలకు బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే..

### వన్ నేషన్ వన్ ఎలక్షన్‌పై రేవంత్‌రెడ్డి విమర్శలు అర్థరహితం

### బిజెపి ఓబిసి మోర్చా జాతీయ అధ్యక్షుడు, ఎంపి కె.లక్ష్మణ్

**హైదరాబాద్, సెప్టెంబరు 4, ప్రభాతవార్త :** కుహనా లౌకికవాదం ముసుగులో కాంగ్రెస్ చేసే రాజకీయాలకు బుద్ధి చెప్పే రోజులు దగ్గరల్లోనే ఉన్నాయని బిజెపి ఎంపి, ఓబిసి జాతీయ అధ్యక్షులు డా.లక్ష్మణ్ అన్నారు. సోమవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ కుమారుడు, మంత్రి ఉదయనిధి సనాతన ధర్మంపై విద్వేషపూరితంగా, అవమానకరంగా మాట్లాడటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. సనాతన ధర్మం మలేరియా, డెంగ్యూవంటిందని, ఆ ధర్మాన్ని నిర్మూలించాలని నావనం చేయాలని వ్యాఖ్యలు చేయడం దుర్మార్గం అన్నారు. మలేరియా, డెంగ్యూవంటి వ్యాధులతో పోల్చి యావత్ హిందువులను అవమానపరిచారన్నారు. కాంగ్రెస్ లాంటి కొన్ని పార్టీలు కూడా వ్యాఖ్యలను సమర్ధిస్తూ 100కోట్ల మంది హిందువులను అవమానపరస్తున్నారన్నారు. వన్ నేషన్ వన్ ఎలక్షన్ గురించి టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి అనవసర విమర్శలతో బుదరజల్లే ప్రయత్నం చేస్తున్నారన్నారు. సనాతన ధర్మాన్ని కించపరిచే వారి గురించి మాత్రం ఎందుకు సమర్ధిస్తున్నట్లు అంటూ ప్రశ్నించారు. కాంగ్రెస్ వ్యవహారిస్తున్న వైఖరిపట్ల సనాతన ధర్మాన్ని విశ్వసించే హిందువులు, ప్రజలు ఆలోచించుకోవాలని, రాజకీయాలకు అతీతంగా బుద్ధిచెప్పాలన్నారు. సన్మాతన ధర్మంపై విషయం కక్కిన ఉదయనిధి క్షమాపణ చెప్పాలని, లేకపోతే డిఎంకి పార్టీకి, ఆ పార్టీతో అంటకాగే కాంగ్రెస్ వంటి పార్టీలకు ప్రజలే బుద్ధి చెప్తారన్నారు.

## గ్రేటర్ పరిధిలో భారీ వర్షం.. ట్రాఫిక్‌కు తప్పని ఇక్కట్లు

### రోడ్లపైకి వరద నీరు.. ఫ్లైఓవర్లపైనా నిలిచిన వర్షం నీరు

**హైదరాబాద్, సెప్టెంబరు 4, ప్రభాతవార్త :** జంట నగరాలలో సోమవారం ఉదయం నుంచి కురుస్తున్న భారీ వర్షం ట్రాఫిక్ వ్యవస్థను కుదేలు చేసింది. జంట నగరాలతో పాటు శివారు ప్రాంతాలలో ఏకధాటిగా కురుస్తున్న వర్షం ధాటికీ రోడ్లన్నీ జలమయమై వరదనీరు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో వాహనదారులు ఎక్కడికక్కడ ట్రాఫిక్ జాంలో ఇరుక్కుపోయి తీవ్ర ఇక్కట్లకు గురయ్యారు. భారీ వర్షం కారణంగా హైదరాబాద్ నుంచి శంషాబాద్ విమానాశ్రయానికి వెళ్లే పి.వి నరసింహారావు ఫ్లై ఓవర్ సహా నగరంతో పాటు శివార్లలోని అన్ని ఫ్లై ఓవర్లపై చాలా చోట్ల వరద నీరు నిలిచి పోవడంతో అక్కడ కూడా వాహనాలు సాఫీగా వెళ్లలేక పోయాయి. వాహనదారుల ఇక్కట్లను తొలగించేందుకు, ప్రజల అవస్థలను దూరం చేసేందుకు అధికారులు చేస్తున్న ప్రయత్నాలు కొంతమేరకే ఫలితాలు ఇస్తుండడం గమనార్హం.

హైదరాబాద్ మహా నగరాన్ని మరోసారి వర్షం ముంచెత్తింది. ఈ ఏడాది జూలై నెల తరువాత ఆగస్టు నెలలో చినుకుజాడే లేకుండా పోగా సెప్టెంబర్ మొదటి వారం లో వాతావరణ విభాగం అధికారుల అంచనాలను నిజం చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా భారీ వానలు కురవసాగాయి. వర్షాకాలానికి తోడుగా బంగాళాఖాతంలో వాయుగుండం ఏర్పడడంతో రాష్ట్ర వ్యాప్తంగా ఆదివారం తెల్లవారుజాము నుండి వర్షాలు కురవసాగాయి. ఆదివారం మధ్యాహ్నానికి కాస్త తెరిపి ఇచ్చినా సోమవారం ఉదయం నుంచి మళ్లీ వానలు మొదలయ్యాయి. ఉదయం ఆరు గంటల నుంచి ఏకధాటిగా కురుస్తున్న భారీ వర్షం గ్రేటర్ హైదరాబాద్‌ను నిండా ముంచింది. చిన్నపాటి వర్షానికే సిటీ రహదారులన్నీ చెరువులను తలపించడం తెలిసిందే. ఇక భారీ వర్షం పడితే అంతే సంగతులన్నది విదితమే. గత జూలై నెలలో పలుమార్లు కురిసిన వర్షాల వల్ల తలెత్తిన కష్టాలను ప్రజలు ఇంకా మరచిపోక ముందే మళ్లీ వానలు దంచికొడుతుండడంతో అనేక ప్రాంతాలు జలమయమయ్యాయి. నిన్నమొన్నటి వరకు ముంబాయి, బెంగళూరు నగరాలలో కురిసిన భారీ వర్షాలకు ఆయా నగరాలలో ప్రజల అవస్థలను టీవీలలో చూసిన భాగ్యనగర వాసులకు ఈ కష్టాలు నిజంగా ఎలా వుంటాయనేది మరోమారు తెలిసి వచ్చింది. బంగాళాఖాతంలో వాయుగుండం వల్ల జంట నగరాలతో పాటు శివార్లలో సోమవారం ఉదయం ఆరు గంటల నుంచే వర్షం మొదలవగా గంట వ్యవ ధిలోనే అన్ని ప్రాంతాలలో భారీగా మారడంతో రోడ్లన్నీ ఏర్లుగా మారాయి. భారీ వర్షం వల్ల అనేక చోట్ల కాలనీలు నీట మునగగా పల్లపు ప్రాంతాల్లో వరదనీరు ముంచెత్తి ఇళ్లను ముంచేశాయి. భారీ వర్షం ధాటికి హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పరిధుల్లో ట్రాఫిక్ వ్యవస్థ అస్తవ్యస్థంగా మారిపోయింది. నగరంలోని ప్రధాన రహదారులైన అఫ్జల్‌గంజ్, ఉస్మాన్‌గంజ్, మోజంజాహీ మార్కెట్, లక్డికాపూల్, ఖైరతాబాద్, పంజగుట్ట, సనత్‌నగర్ మార్గం, చార్మినార్, అఫ్జల్‌గంజ్ కోఠి, ముషీరాబాద్ మీదుగా సికింద్రాబాద్ మార్గం, దిల్‌సుక్‌నగర్, కోఠి మీదుగా మోజంజాహీ మార్కెట్, సనత్‌నగర్ మార్గం, సికింద్రాబాద్ బాలానగర్ మీదుగా పటాన్‌చెరు వెళ్లే మార్గం, దిల్‌సుక్‌నగర్, మూసారాంబాగ్, కోఠి మీదుగా సికింద్రాబాద్ వైపు వెళ్లే మార్గం ఒక్కసారిగా కూనారిల్లాయి. ఇదే సమయంలో వివిఐపిలు, ఐటి కంపెనీలు ఎక్కువగా వుండే మాదాపూర్, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, ఫిలింనగర్ ప్రాంతాలలోనూ వర్షం ధాటికి వరద నీరు రోడ్లను ముంచెత్తింది. దీంతో పాటు మొహదీపట్నం, గచ్చిబౌలి, లింగంపల్లి మార్గం సైతం పూర్తిగా జలమయమయ్యింది. దీంతో పాటు ఇతర ప్రాంతాలలోని సబ్ వేలలోనూ ఇదే పరిస్థితి నెలకొంది, ఇక హైదరాబాద్ నుంచి విజయవాడ, బెంగళూరు, ముంబాయికి వెళ్లే జాతీయ రహదారులపై పలుచోట్ల వరద నీరు భారీగా చేరింది. జంట నగరాలతో పాటు శివారు ప్రాంతాలలో గత జూలై నెలలో కురిసిన భారీ వర్షం కారణంగా రహదారులు చాలా ప్రాంతాలలో దెబ్బతిన్నాయి. అనేకచోట్ల గోతులు ఏర్పడగా వాటిని ఆర్ అండ్ బి, బల్దియా కారులు తాత్కాలికంగా సరిదిద్దగా మళ్లీ వర్షం మొదలవడంతో పరిస్థితులు మొదటికి వచ్చాయి. ఈ ఏడాది వర్షాకాలం మొదలైన తరువాత గత జూలై నెలలో కొన్ని రోజుల పాటు వరుసగా వా నలు కురవడం తెలిసిందే. దీని తరువాత ఆగస్టు నెలలో వానల జాడలేక పోగా ఎండలు సుర్రుమని వేసవి కాలాన్ని తలపించాయి. నెల రోజుల తరువాత ఇప్పుడు మ రోసారి వానలు దంచికొడుతుండడంతో వాతావరణం ఒక్కసారిగా చల్లబడగా లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. కాగా ఈ వానల గురిఇంచి వాతావరణ శాఖ ముందుగానే హెచ్చరించడం, ప్రజలు అవసరం అనుకుంటేనే బయటకు రావాలని పోలీసులు కోరడం జరుగుతున్నా కార్యాలయాలకు వెళ్లిన వారు, ఉద్యోగాలు చేస్తున్న వారు, వ్యాపార వర్గాలు, కూలీలు, తప్పనిసరిగా బయటకు రావాల్సి వుండడంతో వీరంతా ట్రాఫిక్ జాంలో ఇరుక్కుపోయారు. ప్రధాన రహదారులతో పాటు వాటికి అనుసంధానంగా వుండే సమాంతర మార్గాలలో కూడా వరదనీరు నదులను తలపించి ప్రవహిం చడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులను చవిచూశారు. గచ్చిబౌలి, షేక్‌పేట్, గుడిమల్కాపూర్, మొహదీపట్నం, అత్తాపూర్, డైరీఫాం, బెంగ ళూరు జాతీయ రహదారిపై గల మీర్ ఆలం చెరువు మార్గం, రామాంతపూర్, ఉప్పల్ రింగు రోడ్డు, నాగోల్ తదితర మార్గాలలో వరద నీరు భారీగా చేరడంతో చాలాచోట్ల వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారింది. మరో మూడురోజులపాటు భారీవర్షాలు కురిసే వీలుందని వాతావరణ శాఖ చెబు తుండడంతో ట్రాఫిక్ ఇక్కట్లు, ప్రజల అవస్థలు అప్పటి వరకు తీరేలా లేవు.


**ఫ్లైఓవర్లు అండర్ పాస్‌ల్లోనూ వరదనీరు..**

ఇదిలావుండగా ఫ్లై ఓవర్ బ్రిడ్జిలతో పాటు అండర్ పాస్‌లలోనూ వరదనీరు నిలిచి పోవడంతో ట్రాఫిక్‌జాంలు తప్పడంలేదు పివి నరసింహారావు ఎక్స్‌ప్రెస్ హైవే పైనా వరద నీరు నిలిచి పోవడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఇతర ప్రాంతాలలోని ఫ్లై ఓవర్లపైనా వరదనీరు భారీగా నిలిచిపోవడంతో వాహనాలు సాఫీగా వెళ్లలేక పోయాయి. ఇదే సమయంలో పలుచోట్ల అండర్ పాస్‌ల మార్గాలలోనూ వరదనీరు నిలిచిపోయి ట్రాఫిక్ జాంలకు ఆస్కారం ఏర్పడింది.

## ఆరు రాష్ట్రాల్లోని ఏడు అసెంబ్లీ స్థానాలకు ఉపఎన్నికలు

### ప్రచారం సమాప్తం నేడే పోలింగ్

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 4:** ఆరురాష్ట్రాల్లో ఏడు అసెంబ్లీ స్థానాలకు నిర్వహించనున్న ఉప ఎన్నికలకు ప్రచారం గడువు ముగిసింది. మంగళవారం ఈస్థానాలకు పోలింగ్ నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తిచేసారు. ఇండియా కూటమి ఆవిర్భావం తర్వాత జరుగుతున్న మొట్టమొదటి ఉప ఎ న్నికలు కావడంతో ఈసారి అందరి దృష్టి ఈ ఎన్నికలపైనే ఉంది. బిజెపికి ఈసారి ఇండియా బ్లాక్‌తో గట్టిపోటీ ఉం టుందని అంచనా. 28 ప్రతిపక్ష పార్టీలు సమిష్టిగా ముందుకు వచ్చి తమ కూటమికి ఇండియాగా నామకరణం చేసుకున్న తర్వాత ఈ ఏడు అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలు జరుగుతున్నాయి. ఉత్తరప్రదేశ్, జార్ఖండ్, కేరళ, త్రిపుర, పశ్చిమబెంగాల్, ఉత్తరాఖండ్‌లలో ఈ ఎన్నికలున్నాయి. యుపి, జార్ఖండ్‌లలో బిజెపి ఇండియా కూటమికి గట్టిపోటీ ఉంది. కేరళలో పనిరయి విజయన్ ఎల్‌డిఎఫ్‌ప్రభుత్వం, కాంగ్రెస్ ఆధ్వర్యంలోని యుడిఎఫ్ ప్రభుత్వం ఈసారి పోటీపడుతున్నాయి. పశ్చిమబెంగాల్‌లో తృణమూల్‌కాంగ్రెస్, సిపిఎంల మధ్యనే పోటీ ఉంటుంది. జార్ఖండ్‌లోని దుమ్రి, కేరళలోని పుతుపల్లి, త్రిపురాలో బాక్సానగర్, త్రిపురలోనే ధన్‌పూర్; పశ్చిమబెంగాల్‌లో ధుప్‌గురి, ఉత్తరప్రదేశ్‌లోని ఘోసి, ఉత్తరాఖండ్‌లోని భాగేశ్వర్‌స్థానాలకు ఉప ఎన్నికలు జరుగుతున్నాయి. వీటిలో ఐదు నియోజకవర్గాల ఎమ్మెల్యేల మృతితో ఉప ఎన్నికలు అనివార్యం అయ్యాయి. ఇక ధన్‌పూర్, ఘోసి స్థానాల్లో ప్రతిమా భౌమిక్, ధారాసింగ్ చౌహాన్‌ల రాజీనామాతో ఉప ఎన్నికలు జరుగుతున్నాయి. కేరళలో మాజీ సిఎం ఊమెన్‌చాండిప్రాతినిధ్యం వహి స్తున్న పుతుపల్లి ఆయన మరణంతో ఉప ఎన్నిక అనివార్యం అయింది.



# ‘మిస్ శెట్టి-మిస్టర్ పోలిశెట్టి’ యూనిక్ రొమాంటిక్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్



నవీన్ పోలిశెట్టి, స్టార్ హీరోయిన్ అనుష్కశెట్టి కాంబినేషన్‌లో రూపొందిన రొమాంటిక్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ మిస్‌శెట్టి మిస్టర్ పోలిశెట్టి.. ఈసినిమాను ప్రముఖ నిర్మాణ సంస్థ యూవీ క్రియేషన్స్ బ్యానర్‌పై మహేష్‌బాబు.పి దర్శకత్వంలో వంశీ, ప్రమోద్ నిర్మించారు. ఈనెల7వ తేదీన ఈచిత్రం తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో ప్రపంచ వ్యాప్తంగా విడుదలకానుంది. ఈనేపథ్యంలో మూవీటీం మీడియాతో మాట్లాడింది.. ఈసందర ంగా మీడియా మిత్రులతో టికెట్ బుకింగ్స్ అనౌన్స్‌చేయించారు. హీరో నవీన్ పోలిశెట్టి మాట్లాడుతూ, ట్రైలర్‌ను రిలీజ్ చేసిన తర్వాత ఆ ట్రైలర్‌ను ప్రేక్షకులు రిసీవ్ చేసుకున్న తీరు చూస్తుంటే మాకు కాన్ఫిడెన్స్ పెరిగిందన్నారు. సినిమాలో చెప్పబోతున్నపాయింట్ ప్రేక్షకులకు కనెక్ట్ అవుతుందని అన్పించిందన్నారు. కృష్ణాష్టమి రోజున మా మూవీ రిలీజ్ అవుతుందన్నారు. ఈ కథలో హీరోకున్న స్టాండప్ కామెడీ క్యారెక్టర్ నన్ను ఆకట్టుకుందన్నారు. స్టాండప్ కామెడీకి బయట చాలా డిమాండ్ ఉందన్నారు. దర్శకుడు, బ్యానర్, హీరో అన్నింటికంటే కథ అనేది ముఖ్యం అన్నారు. మంచి క్యారె క్టర్లు, ఎంటర్‌టైన్‌మెంట్ ఉండాలని, ఆ కథ మా సినిమాలో ఉందన్నారు. కాబట్టి మా దర్శకుడు సీనియరా జూనియరా అని అలోచించలేదన్నాను. రొమాంటిక్ ఎంటర్‌టైనర్స్‌లో ఒక కొత్తయాంగిల్ ఉంటుందన్నారు. అది నాకూ, అనుష్క గారికి ఇంప్రెసివ్‌గా అన్పించిందన్నారు.నాగార్జునగారికి మాట్రైలర్ చూపించామని, ఆయనకు నచ్చిందన్నారు. దర్శకుడు పి.మహేష్‌బాబు మాట్లాడుతూ, ఈచిత్రం సక్సెస్‌పై నమ్మకంతో ఉన్నామని అన్నారు.శెట్టితో పోలిశెట్టి అనే హెడ్డింగ్ పేపర్‌లో చదివానని, ఆ రైమింగ్‌తో మిస్‌శెట్టి మిస్టర్ పోలిశెట్టి అనే టైటిల్‌ను ఫిక్స్‌చేయటం జరిగిం దన్నారు. మాట్రైలర్‌లో చూసింది 30శాతమే అనుకుంటే సినిమాలో70శాతం ఎమోషన్, ఎంటర్‌టైన్‌మెంట్ ఉంటుందన్నారు. మూవీ అంతా ఒక బ్యూటిఫుల్ జర్నీ అన్పిస్తుందని తెలిపారు.



## రూ.70.23 కోట్ల కలెక్షన్స్

టాలీవుడ్ లేటెస్ట్ బ్లాక్‌బస్టర్‌మూవీ ఖుషి... కలెక్షన్ల జోరు కొనసాగుతోంది.. విజయ్ దేవరకొండ, సమంత జంటగా నటించిన ఈచిత్రం గత శుక్రవారం ప్రేక్షకుల ముందుకొచ్చింది.. లవ్,ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా అందరినీ ఆకట్టుకున్న ఈచిత్రం వసూళ్ల వర్షం కురిపిస్తోంది.. మూడు రోజుఏల్లో రూ.70.23 కోట్లు రాబట్టింది.. యుఎస్ బాక్సాఫీసు వద్ద కూడ ఖుషి హల్‌చల్ చేస్తోంది.. అక్కడ 1.38 మిలియన్ డాలర్స్ కలెక్షన్స్‌తో బ్రేక్ ఈవెన్ సాధించిది. 2 మిలియన్ మార్క్‌కు ఖుషి పరుగులు తీస్తోంది.. థియే టర్స్ డల్‌గా ఉండేసోమవారం కూడ ఖుషి నైజాం, ఏపిలోని అన్ని ఏరియాల్లో చెప్పుకోదగిన కలెక్షన్స్‌ను రాబట్టిందని తెలిపారు. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌లో నవీన్ యెర్నేని,వై.రవిశంకర్ నిర్మాణంలో దర్శకుడు శివ నిర్వాణ రూపొందించారు.





## ట్రైలర్ విడుదలకు చీఫ్‌గెస్ట్‌గా సచిన్ టెండూల్కర్

టెస్ట్ క్రికెట్ చరిత్రలో 800 వికెట్లు తీసిన ఏకైక బౌలర్, లెజండరీ ఆఫ్ స్పిన్నర్ ముత్తయ్య మురళీధరన్ జీవితం ఆధారంగా రూపొందిన చిత్రం 800. మూవీ ట్రైన్ మోషన్ పిక్చర్స్ సంస్థ నిర్మిస్తోంది. మురళీధరన్ పాత్రలో మధుర్ మిట్టల్, మదిమలర్ పాత్రలో మహిమా నంబియార్ నటించారు. ఎంఎస్ శ్రీపతి దర్శకత్వం వహించారు. బుకర్‌ప్రైజ్ (2022) అవార్డు గ్రహీత షెహన్ కరుణతిలకతో కలిసి ఆయన స్క్రి ప్టు అందించారు.. క్రికెట్ గాడ్ సచిన్ టెండూల్కర్ ముఖ్యఅతిథిగా సెప్టెంబర్ 5న ముంబైలో ‘800’ ట్రైలర్ విడుదల కార్యక్రమం నిర్వహించటానికి ఏర్పాటు లచేశారు. ఈచిత్రం ఆలిండియా పంపిణీ హక్కులను ప్రముఖ నిర్మాత, శ్రీదేవి మూవీస్ అధినేత శివలెంక కృష్ణప్రసాద్ దకి ్కంచుకున్న సంగతి తెలిసిందే.. తమిళంలో రూపొందిన ఈచిత్రాన్ని తెలుగు, హిందీ, ఇంగ్లీషు భాషల్లో విడుదలచేయను న్నారు. ట్రైలర్‌విడుదల తర్వాత ప్రచార కార్యక్రమాలను ముమ్మరం చేయనున్నారు. అక్టోబర్‌లో ఈచిత్రాన్ని విడుదలచేయటానికి సన్నాహాలు చేస్తున్నారు. నిర్మాత మాట్లాడుతూ, పోస్ట్‌ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయని త్వరలోనే విడుదల తేదీని ప్రకటిస్తామన్నారు.

## పవన్ కళ్యాణ్ ‘వీరమల్లు’ అపుడే: ఎఎం రత్నం



పవర్‌స్టార్ పవన్‌కళ్యాణ్ దే కాల్ హిమ్ ఓజీ మరియు ఉస్తాద్ భగత్‌సింగ్ చిత్రాల్లో తదుపరి కన్పించనున్నారు. మరోవైపు క్రిష్ జాగర్లమూడి దర్శ కత్వంలో హరిహర వీరమల్లు అనే పీరియాడిక్ పిక్ చేస్తున్నారు. రూర్స రంజన్ ప్రెస్‌మీట్ సందర్భంగా చిత్ర నిర్మాత ఎఎం రత్నం కొన్ని ఆసక్తికరమైన విష యాలు పంచుకున్నారు. హరిహర వీరమల్లు సినిమా షూటింగ్ , విడుదల తేదీకి సంబంధించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.. పవన్‌కళ్యాణ్ గారు ఇతర సినిమాలు , రాజకీయాల్లో కూడా బిజీగా ఉన్నారని, ఈలోగా హెచ్‌హెచ్‌విఎం ఒకపీరియాడికల్ డ్రామా కాబట్టి సెట్స్ వేయటానికి సమయం పడుతుంద న్నారు. కాబట్టి సినిమా పూర్తి కావటానికి ఇంకొన్ని నెలలు పడుతుంద న్నారు. 2023 చివరి నాటికి షూటింగ్‌పూర్తిచేసి, ఎన్నికల లోపు సినిమాను విడుదల చేస్తామన్నారు. ఈ అప్‌డేట్స్ విన్న అభిమానులు సంతో షం వ్యక్తంచేస్తుందన్నారు బాబీ డియోల్ కీలకపాత్రలోనటిస్తున్నారు. నిధి అగర్వాల్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఆస్కార్ విజేత ఎంఎం కీరవాణి సంగీతం అందిస్తున్నారు.

## పరువాల మోత!

మీనాక్షి చౌదరి.. ఇపుడు సూపర్‌స్టార్ మహేష్‌బాబు ‘గుంటూరు కారం’లో నటిస్తోంది.. ఈచిత్రానికి త్రివిక్రమ్ దర్శకత్వం వహిస్తున్నారు.. దీంతో మీనాక్షి చౌదరికి సోషల్‌మీడియాలో ఫుల్‌క్రేజ్ వచ్చేసింది.. ఇపుడు ఆ క్రేజ్‌కు తగ్గట్టుగా అమ్మడి గ్లామరస్ ఫొటోలు కొన్ని సోషల్‌మీడియాను వేడెక్కిస్తున్నారు. ముఖ్యంగా మీనాక్షి మెరిసిపోతూ కన్పిస్తోంది. ప్రస్తుతం హాట్‌ఫొటో షూట్‌తో కుర్రాళ్ల కంటికి కునుకు అనేది లేకుండా చేస్తున్నాయి. మతి పోగొట్టేఅందాల తో రచ్చ చేస్తోందీ భామ.. రెడ్ కలర్ డ్రెస్‌లో పరువాల మోత మోగించేస్తోంది..

## ‘ఓటు’ నుంచి ఎవర్‌గ్రీన్ క్లాసిక్ రీమిక్స్

హార్తిక్ శౌర ్య హీరోగా పరిచయం అవుతున్న చిత్రం ఓటు... ఫ్లిక్ నౌన్ స్టూడియోస్ నిర్మాణంలో రవి దర్శకత్వంలో రూపొందుతున్నఈ చిత్రంలో తన్వీ నేగి హీరోయిన్‌గా నటిస్తోంది.. ఈచిత్రం ఫస్ట్‌లుక్, టీజర్‌కు మంచి స్ప ందన వచ్చింది.. తాజాగా ఈచిత్రం మ్యూజికల్ ప్రమోషన్స్ స్టార్ట్‌చేశారు.. లెజండరీ దర్శకుడు కె.రాఘవేంద్రరావు ఈచిత్రంలోని సిరిమల్లె పువ్వా.. పాటను లాంచ్ చేశారు. ఈ పాటకు కోసం పదహారేళ్ల వయసు

### ‘సిరిమల్లె పువ్వా’ లాంచ్





సినిమాలోని ఎవర్ గ్రీన్ చార్ట్‌బస్టర్ మెలొడీ సిరిమల్లె పువ్వా సాంగ్‌ను రీమిక్స్ చేశారు. ఒరిజినల్ పాటలోని మాధుర్యాన్ని మరింతగా పెంచుతూ చాలా అద్భుతంగా ఈ పాటను రీమిక్స్ చేశారు సిద్ధార్ధ్. పాపులర్ సింగర్ సునీత మెస్మరైజింగ్‌గా ఆలపించారు.. ఈ పాటలో హీరోయిన్ తన్వీ నేగి బ్యూటిఫుల్‌గా కన్పించింది.. విజువల్స్ గ్రాండ్‌గా ఉన్నాయి. ఫ్లిక్ ఫిలిమ్స్ నిర్మిస్తున్న ఈచిత్రానికి అగస్త్య సంగీతం అందిస్తున్నారు. రామకృష్ణ ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు.

## అసిస్టెంట్ పెళ్లికి హాజరైన రష్మిక మందన్న



సౌత్ మూవీస్‌తోపాటు బాలీవుడ్ సినిమాలు, పాన్‌ఇండియా సినిమాల్లో నటిస్తూ నేషనల్ క్రష్ ఇమేజ్‌తో తనదైన ఇమేజ్ సొంతం చేసుకున్న శాండిల్‌వుడ్ బ్యూటీ రష్మిక మందన్న. రీసెంట్‌గా బహుదూర్ పల్లి,హైదరాబాద్‌లో జరిగిన తన అసిస్టెంట్ సాయి పెళ్లికి రష్మిక హాజరయ్యారు. ఆమె రాకతో అక్కడున్న వారు ఆనందంతో పొంగిపోయారు. నూతన జంటను ఆమె ఆశీర్వ దించారు. దానికి సంబంధించిన ఫొటోలు,



వీడియో వైరల్ అవుతున్నాయి.. ఇక ఆమె కెరీర్ విషయానికొస్తే, రష్మిక హీరోయిన్‌గా నటించిన యానిమల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఇందులో రణబీర్ కపూర్ హీరో. సందీప్ వంగా దర్శకత్వం వహించారు. అలాగే ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్ పాన్‌ఇండియా మూవీ పుష్ప2లో నటిస్తు న్నారు. ధనుష్, శేఖర్ కమ్ముల మూవీలో రష్మిక నటిస్తు న్నారు. వీటితోపాటు రష్మిక ప్రధాన పాత్రలో రెయిన్‌లో చిత్రం కూడ రూపొందుతున్న సంగతి తెలిసిందే.

## 28న కిరణ్ అబ్బవరం ‘రూల్స్‌రంజన్’

విభిన్న కథా చిత్రాలతో తనకుంటూ గుర్తింపుతెచ్చుకున్న యంగ్ హీరో కిరణ్ అబ్బవరం తాజా చిత్రం రూల్స్ రంజన్ కోసం ప్రేక్షకులు ఎదురుచూస్తున్నారు. రత్నం కృష్ణ దర్శకత్వం వహిస్తు న్నారు. ఈచిత్రంలో నేహాశెట్టి హీరోయిన్‌గా నటిస్తోంది. ప్రముఖ నిర్మాత ఎఎం రత్నం సమర్పణలో స్టార్‌లైట్ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై దివ్యాంగ్ లవానియా , మురళికృష్ణ వేమూరి ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. రింకు కుక్రెజ సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. అమ్రిష్ గణేష్ సంగీతం అందిస్తు న్నారు. ఇప్పటికే విడుదలైన మూడు పాటలకు మంచి స్పందన వచ్చింది. తాజాగా మేకర్స్ రిలీజ్ డేట్‌ను ప్రకటించారు. ఇంట్రడక్షన్ ఆఫ్ రూల్స్ రంజన్ పేరుతో సోమవారం మీడియాతో మాట్లాడారు. మీడియాకోసం ప్రత్యేకంగా నాలుగో పాటను ప్రదర్శించారు. ఈచిత్రాన్ని సెప్టెంబర్28న విడుదల చేస్తున్నట్టు ఏఎం రత్నం చేతులమీదుగా విడుదల తేదీని వెల్లడించారు. అనంతరం ఏఎం రత్నం మాట్లాడారు. ఈ కథనునమ్మి నిర్మించటానికి ముందుకు వచ్చిన నిర్మాతలు దివ్యాంగ్, మురళికి అభిన ందనలు అన్నారు. ఈసినిమా క్రెడిట్ వారికే దక్కుతుందనానరు. వినోదాత్మక చిత్రాలకు ఎక్కువగా విజయావకాశాలు ఉంటాన్నాయన్నారు. ఇప్పటికే సినిమానుచూశానని, కుటుంబ సమేతంగా చూడగలిగేలా ఉన్న ఈచిత్రం కచ్చితంగా విజయం సాధిస్తుందనే నమ్మకం ఉందన్నారు. కార్యక్రమంలో హీరో కిరణ్ అబ్బవరం, హీరోయిన్ నేహాశెట్టి, దర్శకుడు రత్నం కృష్ణ, నిర్మాతలు దివ్యాంగ్ లవానియా, మురళికృష్ణ వేమూరి, సంగీత దర్శకుడు అమ్రిష్ గణేష్ తదితరులు మాట్లాడారు.




## ‘శశివదనే’ నుంచి లిరికల్ సాంగ్ డీజే పిల్లా...

నా దిల్లే నీ వల్లే టూరింగు టాకీసులా మారెనే.. అని కుర్రాడు తన ప్రేయసి తన మనసులోని ప్రేమను పాట రూపంలోచెప్పేస్తున్నాడు. ఇంతకీ అబ్బాయి, అమ్మాయి మధ్య ఎందుకు ప్రేమ పుట్టింది.. వారి ప్రేమ మజిలీ ఏంటి? అనేది తెలుసుకోవాలంటే శశివదనే సినిమా చూడాలిసందే అంటున్నారు మేకర్స్... రక్షిత్ అట్లూరి, కోమలి ప్రసాద్ జంటగా నటించారు.. డీజేపిల్లా... పాటకు కిట్టు విస్సా ప్రగడ సాహిత్యాన్ని అందించారు. వైపాగ్ పాటను పాడారు.



శరవణ వాసుదేవన్ ఈసినిమాకు సంగీతం అందిస్తున్నారు.. సోమవారం ఈచిత్రం నుంచి డీజే పిల్లా. పాటను విడుదల చేశారు. గౌరి నాయుడు సమర్పణలో ఎజి ఫిల్మ్ కంపెనీ ఎస్‌వి ఎస్ స్టూడియోస్ బ్యానర్లపై అహితేజ బెల్లంకొండ,అభిలాష్ రెడ్డి ఈసినిమాను నిర్మిస్తున్నారు. సాయి మోహన్ ఉబ్బన దర్శకత్వం వహిస్తున్నారు. గోదావరి బ్యాక్‌డ్రాప్‌లో అందమైన ప్రేమకథగా దీని రూపొందిస్తున్నారు. ఈసం దర్భంగా చిత్ర నిర్మాతలు అహితేజ బెల్లంకొండ, అభిలాష్ మాట్లాడారు.. మా శశివదనే సినిమా విడుదలకు సన్నద్ధమవుతుందని హార్ట్ టచింగ్ లవ్ కాన్సెప్ట్‌తో సినిమా తెరకెక్కిందనాన్రు. మంచి లవ్ మూవీ వచ్చి చాలా రోజులు అవుతోందని అందరూ అనుకుంటున్నారని వారి కోరిక ఈ సినిమాతో తీరుతుందని అన్నారు. త్వరలో రిలీజ్ డేట్‌ను ప్రకటిస్తామన్నారు.

## ‘టైగర్ నాగేశ్వరరావు’ ప్రోమో




మాస్ మహారాజా రవితేజ ప్రధానపాత్రలో, రైటర్, డైరెక్టర్ వంశీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ టైగర్ నాగేశ్వరావు.. అక్టోబర 20న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో విడుదలకానుంది.. ఈసినిమాపై ప్రేక్షకుల్లో, అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.. ఈచిత్రానికి సంబంధించిన ప్రమోషన్స్‌ను వేగవంతం చేయటం జరిగింది. ఏక్ ధమ్ అంటూ సాగే పాటకు సంబంధించిన ప్రోమోను మేకర్స్ సోమవారం విడుదల చేశారు. తెలుగు భాషలో మాత్రమే కాకుండా, హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో కూడ ప్రోమోను రిలీజ్ చేశారు. పూర్తి పాట మంగళవారం విడుదల కానుంది. అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ బ్యానర్‌పై అభిషేక్ అగర్వాల్ నిర్మిస్తున్న ఈచిత్రానికి జీవి ప్రకాష్ సంగీతం అందిస్తున్నారు. గాయత్రి భరద్వాజ్, నుపూర్ సనన్, రేణు దేశాయ్, అనుపమ్ ఖేర్, నాజర్ , మురళీశర్మ, జిషు సేన్ గుప్తా తదితరులు నటిస్తున్నారు.



## విరాట్ కర్ణ పెదకాపు-1

సెన్సిబుల్ డైరెక్టర్ శ్రీకాంత్ అడ్డాల ప్రస్తుతం న్యూ ఏజ్ పొలిటికల్ థ్రిల్లర్ పెదకాపు-1ను రూపొందిస్తున్నారు. అఖండ లాంటి మాసీవ్ బ్లాక్‌బస్టర్ ను అందించిన ద్వారకా క్రియేషన్స్‌పై మిర్యాల రవీందర్‌రెడ్డి ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. ఈచిత్రంతో విరాట్ కర్ణ హీరోగా పరిచయం అవుతున్నారు. ప్రగతి శ్రీవాస్తవ హీరోయిన్‌గా నటిస్తోంది. పెదకాపు-1ని సెప్టెంబర్29న విడుదలచేస్తున్నట్టు మేకర్స్ సోమవారం తెలిపారు.. దసరా పండుగ సందర్భంగా భారీ పోటీ ఉండటంతో ఇది పర్ఫెక్ట్ డేట్ అన్నారు. ఇంతకుముందు విడుదల చేసిన టీజర్, పాటలకు మంచి స్పందన వచ్చిందన్నారు. రానున్న రోజుల్లో ప్రమోషన్స్ మరింత ముమ్మరం చేసేందుకు ప్లాన్ చేస్తున్నామని మేకర్స్ తెలిపారు.

న్యూ ఫొటో షూట్ శాలినీపాండే



# గిల్టు నగలు పడట్లేదా ?



ఎన్ని నగలు, చీరలున్నాన కొత్తవి కనిపిస్తే అవీ కావాలనిపిస్తుంది. కొత్త దుస్తులపైకి.. మ్యాచింగ్ నగలు కొనేస్తాం. అన్నీ బంగారమే కొనలేం కాబట్టి గిల్టువి తీసుకుంటాం. కానీ చాలా మందికి అవిపడవు. అలర్జీలు వస్తుంటాయి. వాటిని తగ్గించేయండిలా...

- వీటిని ధరించే ముందు మాయిశ్చరైజర్, ఫౌడర్, పెట్రోలియం జెల్లీ రాసి వేసుకుంటే సమస్య ఉండదు.
- వేసుకున్న తర్వాత శుభ్రపరచకుండా అలాగేదాచిపెడుతున్నారా? వీటిపై చేరే దుమ్ము, చెమట వల్ల నగలు త్వరగా పాడవ్వడమే కాదు అలర్జీలు వచ్చే అవకాశం ఉంది. అందుకే వేసుకున్న తర్వాత వీటిని బ్రష్ లేదా మెత్తటి వస్త్రంతో శుభ్రం చేసి భ్రపరచాలి.
- కొంతమంది ఇవి వేసుకుని తీసిన తర్వాత మంట, దురద, దద్దుర్లు, చర్మం నల్లగా మారడం లాంటివి కనిపిస్తాయి. అలా జరగకుండా ఉండాలంటే కింది భాగాన పారదర్శకంగా ఉండే రంగు వేస్తే సమస్య ఉండదు. మార్కెట్లో ప్లాటినం కోటింగ్ అని వేస్తారు. అది వేయించుకున్నా మంచిదే. అలాగే దురద అనిపించిన చోట కలబంద గుజ్జును రాయాలి. దీనిలో ఉండే యాంటీఆక్సిడెంట్లు చర్మానికి ఉపశమనం కలిగిస్తాయి. ❑

# మిద్దె చేనుల్లో మహిళల చేపల సాగు..

**మిద్దె తోటల పెంపకం గురించి విన్నాం. మరి మిద్దె చేపల పెంపకం గురించి విన్నారా? కుటుంబానికి చేదోడు వాదోడుగా ఉండాలనీ, పిల్లలకు మంచి భవిష్యత్తునివ్వాలన్న తల్లుల తపన కామారెడ్డిలో కొత్త సంప్రదాయానికి తెరలేపింది. మిద్దె, చేనుల్లో చేపల పెంపకానికి నాంది పలికింది. ఈ ఆలోచన ఎలా వచ్చిందీ, కార్యాచరణ వాళ్ల మాటల్లోనే..**

చేపల పెంపకం అంటే గుర్తొచ్చేవి.. చెరువులే. ముత్యాలనే పెరట్లో పెంచుతున్నప్పుడు.. చేపల్ని ఎందుకు పెంచలేం? అనే ఆలోచన చేశారు కామారెడ్డి జిల్లా స్వశక్తి సంఘాల మహిళలు, మిద్దెలు, పెరళ్లలో చేపలు పెంచుతూ తోటి మహిళలకు స్ఫూర్తిగా నిలుస్తున్నారు. స్త్రీ నిధి రుణాలతో మీనాల పెంపకం చేపడుతూ.. తమ ఇంట మత్స్యసిరులు సృష్టిస్తున్నారు. మొదట్లో అధికారులు చేపల పెంపకం గురించి చెప్పినప్పుడు అయ్యేపని కాదనుకున్నారు. సాధ్యాసాధ్యాలు వివరించి, రుణం ఇస్తామన్నా. బెడిసి కొడితే పరిస్థితి ఏంటి? అనేదీ ఆలోచించారు. ఇలా అనేక అనుమానాల మధ్య మొదలైన వీరి మిద్దె చేపలసాగు ప్రయాణం ఇప్పుడు విజయవంతంగా నడుస్తోంది. మొదట లింగంపేటలో తర్వాత దోమకొండ, గాంధారి, సదాశివనగర్, రాజంపేట, నాగిరెడ్డిపేట, ఎల్లారెడ్డి మండలాకు చెందిన 53 మంది మహిళలు గ్రామీనాభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో మిద్దె చేపల పెంపకం మొదలు పెట్టారు.

**యూట్యూబ్ ఇచ్చిన ఆలోచన...** గ్రూప్ సమావేశంలో చేలల్లో చేపల సాగు గురించి చెప్పినప్పుడు ఆసక్తిగా అనిపించింది. నేనూ ప్రయత్నించాలనుకున్నా. అందరూ చేలల్లో షెడ్లు వేసుకుంటున్నారు. మాకేమో పొలం లేదు. వేరే దారుల గురించి వెతికితే.. చిన్న చిన్న ట్యాంకుల్లో చేపల్ని పెంచే బయోఫ్లాక్ విధానం గురించి తెలిసింది. అధికారులకు చెబితే ఆలోచన బాగుందన్నారు. కానీ సంరక్షణ సవాల్‌తో కూడుకున్న విషయం అన్నారు. నీటి వినియోగం, మార్పిడి అంశాలపై ప్రత్యేక తరగతులు చెప్పారు. పర్యవేక్షణ కాస్త కష్టంగానే ఉన్నా పట్టుదలగా ముందుకు వెళ్తున్నా అంటోంది మిద్దెపై చేపల్ని పెంచుతున్న చందాపురం రేణుక. ఆసక్తి ఉన్నా అనువైన స్థలం లేదు. యూట్యూబ్లో మార్గాలు వెతికా. అప్పుడే ముత్యాలసాగు వీడియో కనిపించింది. ఆ పద్ధతిలో చేపలు పెంచితే? అన్న ఆలోచన వచ్చింది. రేణుకా ఇదే బాటలో వెళ్తున్నట్లు తెలుసుకున్నా. మిద్దెపై ట్యాంకుల నిర్మాణం చేయించా. ఇదేం కొత్త పద్ధతి కాదు. విదేశాల్లో అమలులో ఉన్నదే. అధికారులు ఎప్పటికప్పుడు మా సందేహాలను నివృత్తి చేస్తూనే ఉన్నారు. చుట్టుపక్కల వారంతా మా ఆలోచన భేష్ అంటూ ప్రశంసించారు. అని చెబుతోంది మరో పెంపకందారు నీలం రాజ్యలక్ష్మి.

**భయంగానే మొదలు...** మిద్దె చేపల పెంపకం జరుగుతున్న గ్రామాలని చూశా. చేపలు పట్టడమే మా జీవనాధారం. పడితేనే తిండి, లేదంటే పస్తులే. ప్రయోగాత్మకంగా అనిపించి, ప్రయత్నిస్తే బాగుండు అనిపించింది. మావారూ ఒప్పుకొన్నారు. స్త్రీనిధి కింద రుణం మంజూరైంది. షెడ్ల నిర్మాణానికి కొంత చేతిడబ్బును పెట్టుకున్నా. నెల రోజుల శ్రమించి ట్యాంకులు కట్టాం. దాదాపు రూ.16 లక్షలు ఖర్చయింది. అనుకున్నదాని కంటే మెరుగ్గానే చేపపిల్లలు బరువు పెరిగింది. విక్రయ బాధ్యతలు కూడా విత్తన సరఫరా చేసిన సంస్థే తీసుకుంది. మొదట్లో భయంగా ప్రారంభించినా ఇప్పుడిప్పుడే కాస్త ధైర్యం వస్తుంది. అంటున్నారు గాంధారి గ్రామానికి చెందిన శ్రావణి.





**అప్పుడు భయపడ్డా...** మొదట్లో చేపలు చనిపోయాయి. ఆరా తీస్తే వాతావరణానికి సర్దుబాటు కావడానికి సమయం పడుతుందన్నారు. భయం వేసింది. కానీ సంస్థ ఇచ్చిన ధైర్యంతో మళ్లీ విత్తన చేపలు ట్యాంకుల్లోకి వదిలాం. ఈసారి బాగా పెరిగాయి. మూడు గంటలకో సారి దానా వేస్తుంటా. రోజుల్లో 5 సార్లు తప్పనిసరిగా వెళ్లిచూస్తుంటా. పంటని, చిన్నపిల్లల్ని పెంచినట్టే అపురూపంగా వీటిని కూడా చూసుకుంటున్నాం. వీరిలో ముందుగా వేసిన అరుగురు మహిళలకు మంచి ఉత్పత్తి, ఆదాయం లభించాయి. రూ.30కి కొన్న చేపపిల్లలు కేజి రూ.150 వరకూ అమ్ముడయ్యాయి. చేపరకం బట్టి మంచి ధర పలుకుతోంది. రూ.లక్ష పెట్టుబడి పెడితే రెండు రెండున్నర లక్షల వరకూ ఆదాయం వచ్చింది. మరి మిగతా వారందరికీ ఆల్ ది బెస్ట్ చెప్పేద్దామా.❑

# చిన్నారులను బెదరించరాదు..

**పిల్లలు దారికి రాకపోతే వాళ్లని హాస్టల్లో వేస్తామని, ఊరికి పంపించేస్తామని ఇలా రకరకాలుగా అమ్మానాన్న బెదిరిస్తుంటారు. అయితే, వీటితో ప్రయోజనం తాత్కాలికమే అంటున్నారు నిపుణులు.** చిన్నారులను సుత్తి మెత్తగా, మంచి మాటలతో దార్లో పెట్టడమే ఉత్తమం అంటున్నారు. బెదిరింపులూ, భయపట్టడాలూ పిల్లలమీద ఎక్కువ కాలం పనిచేయవు. పనిచేసినా అది వారి భవిష్యత్తుకీ మంచిది కాదు. పిల్లలు మన అధీనంలో ఉంటేనే ఇవి నమ్ముతారు. కానీ కొందరు వీటిని తేలిగ్గా తీసుకుంటారు. పదే పదే ఇలా చెప్పినా విలువ ఉండదు. ఇలాంటివి పిల్లలూ, తల్లిదండ్రుల మధ్య బంధానికీ చేటు చేస్తాయి. వారిచేత ఏదైనా పని చేయించాలంటే ఇలా ప్రయత్నించండి.

- పిల్లలకి ఆసక్తి కలిగించే, ఆటల్లా ఉండే, అవసరమైన పనుల్నే చెప్పండి.
- చెప్పిన పని చేయకుంటే ఎలాంటి పనిష్మెంట్ ఇస్తారన్నది కాకుండా చేస్తే ఎలాంటి లాభాలు ఉంటాయో వివరించండి.
- పొద్దున్నే నిద్రలేవడం, హోమ్‌వర్క్ చేయడం, టిఫిన్ తినడం.. ఇలాంటి వాటి గురించి మారాం చేసినపుడు ఆ పనులు ఎంత ముఖ్యమో, అవి చేయకుంటే ఎలాంటి ఇబ్బందులు ఉంటాయో విడమర్చి చెప్పండి.
- కొందరు చిన్న చిన్న విషయాలకే పిల్లల మీద గయ్‌మంటారు. అది పిల్లలకే కాదు మీకూ మంచిది కాదు. చిన్న విషయాల్నీ చూసీ చూడనట్టు వదిలిపెట్టేయండి.
- పిల్లలకు సంబంధించి కాకుండా మీ కోసం, ఇంటి కోసం ఏదైనా పని చెప్పినప్పుడు.. 'ఆ పని కాస్త చేసి పెట్టమ్మా'.. అంటూ బతిమాలు తున్నట్టుగా అడగండి. దాంతో వాళ్లకు చెయ్యాలా, చెయ్యకూడదాఅన్న సందేహమే లేకుండా వెంటనే ఆ పనిచేస్తారు. ఇలా చేస్తే క్రమంగా పిల్లల్లో మార్పు వస్తుంది. తద్వారా పెద్దయ్యాకా ఇదే అలవాటవుతుంది. ❑



## చెలి చిట్కా

ఉల్లిపాయలు ఎక్కువ తరగాల్సివస్తే వాటిని గోరు వెచ్చని నీళ్లలో మునిగేవరకు ఉంచి కాసేపయ్యాక తీస్తే పొట్టు సులువుగా వచ్చేస్తుంది. కళ్లూ మండవు. ❑ !

# జిడ్డు చర్మానికి సున్ని పిండి ..

**జిడ్డు చర్మనికి సున్నిపిండి వాడితే చర్మం బాగుంటుంది చర్మానికి సరిపడేలా ఈ పిండి ఎలా తయారుచేసు కోవాలో తెలుసుకుందాం.**

ముల్తానీ మట్టి - కప్పు, బార్లీ పొడి- కప్పు, పెసర పిండి - కప్పు, ఎండబెట్టిన గులాబీ రేకులు - కప్పు, శనగపప్పు-కప్పు, పసుపు - 3 టేబుల్ స్పూన్లు, పైన చెప్పినవాటన్నింటినీ మిక్సీలో వేసి మిశ్రమంగా చేసుకుంటే మీ చర్మానికి నప్పే నలుగుపిండి తయారవుతుంది. దీన్ని రోజూ ఉపయోగించడం వల్ల చర్మ కాంతి వంతంగా తయారవుతుంది. జిడ్డు చర్మానికి సున్ని పిండి .. జిడ్డు చర్మనికి సున్నిపిండి వాడితే చర్మం బాగుంటుంది చర్మానికి



సరిపడేలా ఈ పిండి ఎలా తయారుచేసుకోవాలో తెలుసుకుందాం. ముల్తానీ మట్టి - కప్పు, బార్లీ పొడి- కప్పు, పెసర పిండి - కప్పు, ఎండబెట్టిన గులాబీ రేకులు - కప్పు, శనగపప్పు-కప్పు, పసుపు - 3 టేబుల్ స్పూన్లు, పైన చెప్పినవాటన్నింటినీ మిక్సీలో వేసి మిశ్రమంగా చేసుకుంటే మీ చర్మానికి నప్పే నలుగుపిండి తయారవుతుంది. దీన్ని రోజూ ఉపయోగించడం వల్ల చర్మ కాంతివంతంగా తయారవు తుంది. ❑

# అన్నం మిగిలిపోతే..

అన్నం ఆచితూచి వండటం మనలో చాలా మందికి చేతకాదు. ఒకవేళ సరిగ్గా అంచనా వేసి సరిపోయేలా వండినా ఎవరో ఒకరు అసలే తినకపోవడమో కాస్తే తినడమో జరుగుతుం టుంది. వస్తారనుకున్న అతిథులు రాకపోతే చెప్పాల్సిందే లేదు. బోల్డంత అన్నం మిగిలి పోతుంది. కురలైతే ఫ్రిజ్‌లో పెట్టి వేడిచేసుకు తినొచ్చుకానీ అన్నం అలా తినలేం. పడే యాలంటే ఉసూరుమనిపిస్తుంది. అలా బాధపడే బదులు చద్దన్నంతో అనేక రకాల టిఫిన్లూ, చిరుతిళ్లూ చేసుకోవచ్చు. ఇకనుంచీ ఒక్కోసారి ఒక్కోటి చేసేయండి.

**ఫ్రిట్టాటా :** మూకుట్లో కొద్ది నెయ్యి లేదా నూనె వేసి నాలుగు లవంగాలు, అరచెంచా మిరియాల పొడి, ఉడికించిన బంగాళాదుంప, చీజ్ ముక్కలు వేసి రెండు నిమిషాలు వేయించి చద్దన్నాన్ని



చితిపి అందులోవేసి కొద్దిసేపుంచి తగినంత ఉప్పు వేసి దించితే సరిపోతుంది. రుచికరమైన ఫ్రిట్టాటా తినేయొచ్చు.

**పుడ్డింగ్ ....** చిక్కటి పాలు, అరటిపళ్లు ఉంటే చద్దన్నంతో పుడ్డింగ్ చేసేయొచ్చు. కొన్ని కొబ్బరిపాలు కూడా కలిపితే ఒక ఆ రుచికి మరేదీసాటిరాదు, అద్భుతమైన రుచి వస్తుంది.

**ఘుమఘుమలాడే రొట్టె....** అన్నాన్ని మెత్తగా చేసి అందులో అల్లం, మిర్చి ముద్ద, వాము, ఉప్పు వేసి కలిపి రొట్టెలుగా చేస్తే పిల్లలూ పెద్దలూ ఇష్టంగా తింటారు.

**చిత్రాన్నం....** చద్దన్నంలో ఉప్పు, పసుపు వేసి చితిపి ఆవాలూ పల్లీలు, పచ్చిమిర్చి ముక్కలతో తాలింపు పెట్టి నిమ్మరసం పిండితే చాలు తయారైపోతుంది.

**పునుగులు...** మిగిలిన అన్నంలో కొత శనగపిండి, అందులో సగం బియ్యప్పిండి, కొన్ని నీళ్లు పోసి అల్లం మిర్చి పేస్టు, ఉప్పు కలిపి పునుగుల్లా వేసుకోవచ్చు.

**సాంబార్ రైస్ ....** కందిపప్పు, ఉల్లి, బెండ, క్యారెట్ తదితక కూరగాయ ముక్కలను ఉడికించుకోవాలి. అందులో ఉప్పు, కారం, పసుపు, సాంబార్ పొడి వేసి మరోసారి తెర్లనిచ్చి తాలింపు పెడితే సింబార్ తయార్! అందులో చద్దన్నం వేసి ఐదు నిమిషాల పాటు ఉడికించి దించేసి కొద్దిగా నెయ్యి వేస్తే రుచికరమైన సాంబార్ రైస్ సిద్ధం.

**దద్దోజనం...** ఆవాలు, జీలకర్ర, మినప్పప్పు, అల్లం ముక్కలు, కచాపచా నలిగిన మిరియాలతో తాలింపు వేసి, అది చల్లారాక పెరుగు వేసి అందులో చద్దన్నం వేస్తే సరి దద్దోజనం తయారైపోతుంది. శ్వాసకోశఇబ్బందులున్నవాళ్లకు ఇది నిషిద్ధం. ఇతర వంటకాలకు మల్లే ఇక్కడ చద్దన్నాన్ని వేడి చేయడంలేదు కనుక జలుబు చేస్తుంది.

**ఫ్రైడ్ రైస్ ...** బీన్స్, క్యారెట్, ఆలు, పుదీనా, మసాలా పొడి వేసి ఫ్రైడ్ రైస్ చేసుకోవచ్చు. ❑

# డైట్‌లో ఉండాల్సినవి..

**ఆహారం రుచిగానే కాదు ఆరోగ్యకరంగానూ ఉండాలి. ఆహారంలో విటమిన్ల లోపం తలెత్తకుండా జాగ్రత్త పడాలి.**



- వాయు కాలుష్యంవల్ల తలెత్తే ఇన్‌ఫ్లమేషన్‌ను పాలకూర, ముల్లంగి, ఆకుకూరల్లోని విటమిన్-ఎ తగ్గిస్తుంది.
- విటమిన్-బి శ్వాసకోశ వ్యవస్థను పటిష్ఠంగా ఉంచుతుంది. గుడ్ కొలెస్ట్రాల్‌ను పెంచుతుంది. చిరుధాన్యాలు, కాయధాన్యాలు, చిక్కుళ్లు, రకరకాలు విత్తనాలు, నట్స్, ఆకుకూరలు, అవకెడో, అరటిపండు లో విటమిన్ బి లభిస్తుంది.
- విటమిన్- సి గాయాలను తొందరగా మానేట్టు చేస్తుంది. కివి, నిమ్మజాతి పండ్లు, స్ట్రాబెర్రీ, టోమాటోలలో సి విటమిన్ ఎక్కుగా దొరుకుతుంది.- విటమిన్-ఇ లోపం వల్ల సిస్టిక్‌ఫైబ్రయిడ్స్, అటాక్సియా, నట్స్, బాదం, మొక్కజొన్న, సోయాబీన్స్ తింటే ఈ విటమిన్ లోపం ఏర్పడదు. ❑

# మెనోపాజ్‌లో ఎముకలు జాగ్రత్త

స్త్రీల్లో పునరుత్పత్తి ఆగిపోయిందనడానికి మెనోపాజ్ ఒక సంకేతం. నెలసరి ఆగిపోతుంది. ఇది ప్రారంభమవడానికి కొన్ని నెలల ముందు నుంచే మహిళల శరీరంలో మార్పులు వస్తుంటాయి. హార్మోన్ల విడుదల ఆగిపోవడం, ఈస్ట్రోజన్ స్థాయి తగ్గడం, క్యాల్షియం, డి విటమిన్ లోపాలు ఎముకల్ని బలహీనగా మారుస్తాయి. అందుకే మెనోపాజ్ దగ్గరపడ్డాక ఈ జాగ్రత్తలు తప్పక తీసుకోవాలి.

**క్యాల్షియం...** ఎముకలు ఆరోగ్యంగా ఉండాలన్నా, ఆర్థరైటిస్ వంటి సమస్యలు ధరిచేరనివ్వకూడదన్నా మహిళలు క్యాల్షియం లోపం లేకుండా చూసుకోవడం చాలా అవసరం. ముఖ్యంగా మెనోపాజ్ దశలో స్త్రీలు తమ రోజువారీ ఆహారంలో సుమారు 1200 మిల్లీగ్రాముల క్యాల్షియంను అదనంగా తీసుకోవాలి. అలానే, పోషకాలు పుష్కలంగా ఉండే పండ్లు కూరగాయలు, తృణధాన్యాలు, ప్రొటీన్ ఎక్కువగా ఉండే డైట్‌ని తీసుకోవాలి.



**విటమిన్ డి..** శరీర క్యాల్షియంను గ్రహించుకోవడానికి తగినంత విటమిన్ డి కావాలి. గుడ్లు, చేపలు, పుట్టగొడుగులు, ఓట్స్ వంటివి తీసుకుంటే ఎముకలు ఆరోగ్యంగా దృఢంగా ఉంటాయి. వీటితోపాటు రోజు ఉదయం, సాయంత్రం వేళల్లో శరీరానికి ఎండ తగిలేలా చూసుకుంటే సరి.

**వ్యాయామం..** జాగింగ్, నడక, చిన్న చిన్న బరువులు ఎత్తే వ్యాయామాలు చేయడం వల్ల కూడా ఎముకలు కండరాలు దృఢంగా మారతాయి.

**తగినంత నిద్ర :** ఈ సమయంలో తగినంత నిద్ర చాలా అవసరం. రోజుకి కనీసం 7-8 గంటలు నిద్రపోవాలి. ప్రశాంత నిద్ర రుతుక్రమ సమయంలో ఎముకలు సాంద్రత కోల్పోకుండా చేస్తుంది. ❑

# ఆరోగ్యానికి అశ్వగంధ

**ఇల్లు ఆఫీస్ అంటూ పని ఒత్తిడిలో ఆందోళనకు గురయ్యే అతివలకు ఆశ్వగంధ టీ అలసట తీర్చడమే కాదు.. సంపూర్ణ ఆరోగ్యాన్నీ ఇస్తుందంటు న్నారు నిపుణులు. అలాగే సౌందర్యాన్నీ పరిరక్షిస్తుందని చెబుతున్నారు.**

పలు రకాల ఔషధగుణాలున్న అశ్వగంధతో ఆరోగ్యకరమైన ప్రయోజనాలెన్నో ఉన్నాయి. కప్పు నీళ్లలో పావుచెంచా తేనె కలిపి టీ తయారుచేసి నిద్రపోయే ముందు తాగితే ఒత్తిడి, ఆందోళన, కుంగుబాటు వంటివాటికి దూరంగా ఉండొచ్చు. కంటినిండా నిద్రపోవచ్చు. మానసిక ప్రశాంతత పొందడంతో రోజంతా ఉత్సాహంగా ఉండొచ్చు. కంటినిండా నిద్రపోవచ్చు. మానసిక ప్రశాంతత పొందడంతో రోజంతా ఉత్సాహంగా ఉండొచ్చు. అంతేకాదు, ఈ టీలోని యాంటీ ఆక్సిడెంట్స్ శరీరంలోని జీవక్రియలను వేగవంతం చేస్తాయి. దీంతో కొవ్వు కరుగుతుంది. రక్తంలో చక్కెర స్థాయులు తగ్గడంతో అధికబరువు సమస్య నుంచి బయట పడొచ్చు. రక్తపోటును అదుపుచేసి, కొలెస్ట్రాల్ స్థాయులను తగ్గించడంతో మెనోపాజ్ తర్వాత ఎదురయ్యే హృద్రోగ సమస్యకు దూరంగా ఉండొచ్చు.

**మెనోపాజ్‌లో....** అశ్వగంధ టీ మెనోపాజ్ సమయంలో మరిన్ని ప్రయోజనాలను అందిస్తుంది. 45-50 ఏళ్ల మధ్య నిద్రలేమి సమస్య మొదలైనవారు ఈ టీని ప్రతిరోజు తీసుకుంటే బయటపడొచ్చు. తరచూ మతిమరపు అనిపించినప్పుడు కాఫీ, టీలు తగ్గించి ఈ టీకి ప్రాముఖ్యతనిస్తే చాలు. ఇది మెదడులో అసిటిల్‌కోలిన్ స్థాయులను పెంచి, జ్ఞాపకశక్తిని మెరుగుపడేలా చేస్తుంది. కొంచెం సేపు పనిచేసినా అలసిపోతోంటే కప్పు అశ్వగంధ టీ తాగి చూడండి. ఇది నరాలను శక్తివంతమయ్యేలా మారుస్తుంది. దీంతో తిరిగి ఉత్సాహం దరిచేరుతుంది. ఇది ఫ్రీరాడికల్స్ తో పోరాడి శరీరాన్ని బలోపేతం చేస్తుంది. వ్యాధి నిరోధక శక్తిని పెంచి జలుబు, దగ్గువంటి సీజనల్ అనా రోగ్యాలకు తరచూ గురి కాకుండా కాపాడుతుంది.



**అందంలోనూ..** ఒత్తిడిలో కార్టిసోల్ హార్మోన్ విడుదలై, చర్మం ప్రభావితమై, మొటిమలు, మచ్చలు వంటి వాటికి కారణమవుతుంది. ఆ హార్మోన్ ప్రభావాన్ని చర్మంపై పడకుండా ఈ టీ కాపాడు తుంది. ఇద వృద్ధాప్య ఛాయలను అడ్డుకోవడంలో కూడా ఉపయోగపడుతుంది. అశ్వగంధలోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు మొటిమలు రాకుండా చేస్తాయి. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్స్ చర్మాన్ని ఒత్తిడికి గురి కాకుండా చేసి మృదువుగా మారుస్తాయి. కంటికింద నల్లని వలయాలు, ముడతలను దూరం చేస్తుంది. మెలనిన్ ఉత్పత్తిని తగ్గించి పిగ్మంటేషన్ సమస్యనూ రానివ్వదు. ❑

# శ్రీకృష్ణ కుచేల స్నేహాబంధం



**శ్రీకృష్ణుడు కుచేలుడు** బంధం విడదీయరానిది. కుచేలుడు శ్రీకృష్ణుడి సహాధ్యాయి. ఈయన అసలు పేరు సుధాముడు, కుచేలోపాఖ్యానము మహా భాగవతము దశమ స్కందములో వస్తుంది. కుచేలుడు శ్రీ కృష్ణునికి అత్యంత ప్రియమైన స్నేహితుడు. శ్రీకృష్ణుడు, బలరాముడు, సుధాముడు సాందీపుని వద్ద విద్యాభ్యాసం చేస్తారు. విద్యాభ్యాసం అయ్యాకా శ్రీకృష్ణుడు ద్వారక చేరుకొన్నాడు. కుచేలుడు తన స్వగ్రామం చేరుకొన్నాడు. కుచేలుడికి వివాహం జరుగుతుంది. చాలా పెద్ద సంతానం కలుగుతుంది. బండెడు సంతానంతో దరిద్రబాధ అనుభవిస్తూ ఉంటే కుచేలుడి 'భార్య లోక రక్షకుడైన శ్రీకృష్ణుడిని దర్శనం చేసుకొని రమ్మంటుంది' కుచేలుడు ద్వారకా నగరం పోయేముందు కుచేలుని భార్య ఒక చిన్నఅటుకుల మూట కట్టి ఇస్తుంది. కుచేలుడు ద్వారక నగరం చేరుకొని అక్కడ ఉన్న దివ్యమైన భవనాలు రాజప్రాకారాలు చూసి ఈ రాజధానిలో నన్ను శ్రీకృష్ణుడిని కలవనిస్తారా అని సందేహపడతాడు. తన మదిలో లోక రక్షకుడిగా భావించే శ్రీకృష్ణుడి దర్శనం లభిస్తుంది. శ్రీకృష్ణుడు కుచేలుడిని స్వయంగా రాజ సభలోకి ఆహ్వానించి ఉచితాసనం ఇచ్చి కాళ్ళు కడిగి ఆ నీళ్ల తన శిరస్సు పై చల్లుకొంటాడు. ఆ విధంగా ఉపచారాలు అందుకొంటున్న కుచేలుడిని చూసిన సభలో ఉన్నవారు కుచేలుడి అదృష్టాన్ని కొనయాడుతారు. అతిథి మర్యాదలు అన్ని పూర్తయిన కుచేలుడితో శ్రీకృష్ణుడు చిన్ననాటి జ్ఞాపకాలు జ్ఞప్తికి తెచ్చుకొని ఒకసారి మన గురుపత్ని దర్భలు తెమ్మని పంపితే వర్షం పడడం వల్ల ఎంతకు రాకపోవడం వల్ల మన గురువుగారు మనల గురించి ఎంత ఆందోళనపడిన విషయం గుర్తుచేసుకుంటారు. తరువాత శ్రీకృష్ణుడు కుచేలునితో తనకు ఏమైన తీసుకొని వచ్చావా అని అడుగుతాడు. కుచేలుడు సిగ్గుతో తాను తెచ్చిన అటుకుల మూట దాచుతుంటే శ్రీకృష్ణుడు అటుకులను తిసుకొని తింటాడు. రెండు మారు మళ్లీ ఆటుకులు గుపెటితో తినబోతుండగా రుక్మిణి స్వామి మీరు మొదటి సారి అటుకులు తినడం వల్లే కుచేలునికి సర్వసంపదలు కలిగాయి అని చెబుతుంది. ఆ తరువాత కుచేలునికి వీడ్కోలు పలుకుతాడు. స్నేహితుల పవిత్రమైన ప్రేమకు ప్రతీక అయిన శ్రీకృష్ణకుచేల స్నేహ బంధం మననం చేసుకుంటే సకల శుభాలు కలుగుతాయి. ఆ స్వామి దయ మనపై వర్షిస్తుంది. ❑



ఆధ్యాత్మికం




# నం.1 ర్యాంకు కోల్పోయిన స్వియాటెక్

## జెలెనా ఓస్టాపెంకో చేతిలో వరుస సెట్లలో ఓటమి

**న్యూయార్క్:** యుఎస్ఓపెన్‌లో మరో సంచలనం రికార్డయింది. మహిళల టెన్నిస్‌లోప్రపంచనంబర్‌వన్ పోలండ్‌స్టార్ ఇగా స్వియాటెక్ ఓటమి పాలయింది.జెలెనా ఓస్టాపెంకో చేతిలో వరుస సెట్లలో ఓడిన ఆమె ప్రపంచనంబర్‌వన్ ర్యాంకును కోల్పోయింది. ఈ ర్యాంకును బెలారస్ టెన్నిస్ క్వీన్ ఆరీనా సబలెంక సొంతంచేసుకుంది. అగ్రస్థానం కోల్పోయినందుకు స్వియాటెక్ ఎంతో బాధపడుతోంది. యుఎస్ ఓపెన్‌లో రౌండ్ఆఫ్ 16లో జెలెనా, స్వియాటెక్‌లు పోటీపడ్డారు. ఈ మ్యాచ్‌లో మంచి జోరుమీద కనిపించిన స్వియాటెక్ 3-6 తేడాతో తొలిసెట్‌ను గెలిచింది. కానీ తర్వాత రెండుసెట్లను 6-3, 6-1 తేడాతో జెలెనా నెగ్గింద.ఇ ఇలా వరుసగా సెట్లు కోల్పోయిన స్వియాటెక్ మ్యాచ్ ఓటమి పాలయింది. ఈ ఓటమితో ప్రపంచ నంబర్‌వన్ ర్యాంకును కూడా కోల్పోయింది. ఈర్యాంకు తనకు చాలా గొప్పదని, అది కోల్పోయినందుకు బాధగా ఉందని వెల్లడించింది. త్వరలోనే మరింత బలంగా తిరగొస్తానని ప్రకటించింది. అదేసమయంలో మరోస్టార్ కరోలిన్ వోజ్నియాకీని యుఎస్ సంచలన స్టార్ కోకోగాఫ్ చిత్తుచేసింది. ఈ మ్యాచ్‌లో 6-3, 3-6, -61 తేడాతోకోకో గెలిచి ముందంజవేసింది. ఈ విజయంతో క్వార్టర్ ఫైనల్స్‌కు చేరింది. క్వార్టర్స్‌లో స్వియాటెక్‌ను ఓడించిన జెలెనాను కోకోగాఫ్ ఢీకొడుతోంది. పురుషుల సింగిల్స్ విభాగంలోప్రపంచ రెండో ర్యాంకర్ జోకోవిచ్ ముందంజలో ఉన్నాడు. క్రేషిన్ ఆటగాడు బోర్నా గోజోపై ఆధిపత్యంతో ఉన్న జోకో 6-2, 7-5, 6-4 తేడాతో విజయం సాధించాడు. ఆతడితోపాటు పదవ సీడ్ టియాఫో తొమ్మిదవ సీడ్ టేలర్‌ఫ్రిట్జ్‌కూడా ముందంజవేసారు. క్వార్టర్‌లో ఫ్రిట్జ్, జోకోవిచ్ తలపడతారు.

# లాస్‌ఏంజిల్స్ ఒలింపిక్స్‌లోకి క్రికెట్ ఎంట్రీ!



**న్యూఢిల్లీ:** ఒలింపిక్స్ క్రీడల్లోక్రికెట్‌నుచేర్చాలని ఒలింపిక్స్ కమిటీ తీవ్రంగా పరిశీలిస్తోంది. 2028లో లాస్‌ఏంజెల్స్‌లో నిర్వహించే ఒలింపిక్స్‌కోసంముంబయిలో సుమారు 100 మంది ఐఒసి సభ్యులు సమావేశం అయి ఓటింగ్‌లో పాల్గొంటున్నారు. ఈనెల 8వ తేదీ స్విట్జర్లాండ్‌లోని లౌసన్నేలోఐఒసి కార్యవర్గ సభ్యుల భేటీలోనే దాదాపు తుదినిర్ణయానికి వచ్చే అవకాశం ఉంది. దీనితో ఐఒసి అధ్యక్షుడు థామస్ బాచ్‌కూడా పాల్గొంటారు. దీనినే ఐవోసీ ముంబయి సమావేశంలో ప్రవేశపెడతారు. క్రికెట్‌తోపాటు ఒలింపిక్స్‌లోస్థానం కోసం పోటీపడుతున్న క్రీడల్లో ఫ్లాగ్‌ఫుట్‌బాల్, కరాటే, కిక్‌బాక్సింగ్, బేస్‌బాల్ సాఫ్ట్‌బాల్, లాక్రోస్, బ్రేక్‌డ్యాన్సింగ్; స్క్వాష్, మోటార్ స్పోర్ట్‌లు వంటివి ఉన్నాయి. ఒలింపిక్స్‌లో కొత్తక్రీడల ప్రవేశంపై ఐఒసి మాజీ మార్కెటింగ్ రైట్స్ డైరెక్టర్ మిచెల్‌పేన్ మాట్లాడుతూ పరిస్థితులు పరిశీలిస్తేక్రికెట్ ఒలింపిక్స్‌లో చేరడం ఖాయమనే చెప్పారు. అమెరికాలోక్రికెట్ అభిమానులసంఖ్యపెరుగుతున్నట్లు గుర్తుచేసారు. ఇప్పటికే కొన్ని పెద్ద టెక్‌సంస్థలు మేజర్‌లీగ్‌లోభారీగా పెట్టుబడులుపెట్టాయని అన్నారు. 2032లో ఆస్ట్రేలియాలో ఒలింపిక్స్ జరగనున్నాయి. అక్కడ క్రికెట్ అతిపెద్దక్రీడ అనిమిచెల్ అన్నాడు. అక్కడిబ్రిస్బేన్ నగరంలో ంక్రికెట్‌కు పెద్దసంఖ్యలో ఫ్యాన్స్ ఉన్నారన్నాడు. లాస్‌ఏంజెల్స్ నిర్వహణ కమిటీ అధిపతి కెసి వాస్సెర్మాన్‌కూడా క్రికెట్‌లోని ఆర్థిక అవకాశాలను అందిపుచ్చుకుంటారని వెల్లడించారు. దక్షిణాసియా, ఇండియాలోని భారీ క్రికెట్‌మార్కెట్‌ను దక్కించుకోవాలని ఐవోసి చూస్తున్నట్లు మిచెల్‌చెప్పారు. ప్రపంచంలో ఒలింపిక్స్ అతితక్కువగా ప్రభావంచూపించే ప్రదేశాలు ఉపఖండంలోని భారత్; పాకిస్థాన్‌లుమాత్రమేనన్నారు. దీనివల్లక్రికెట్‌ను ఒలింపిక్స్‌లోచేరిస్తే అక్కడి ఫ్యాన్స్‌కూడా ఆసక్తి చూపిస్తారన్నారు. మరోవైపు భారత్‌లో 2036లో ఒలింపిక్స్ నిర్వహించేందుకు బిడ్‌దాఖలుచేయాలని చూస్తోంది. ప్రస్తుతం ఆరంభదశలోనే ఉంది. 1900 సంవత్సరంలో చివరిసారిగా క్రికెట్‌ను ఒలింపిక్స్‌లో నిర్వహించారు. దీనిలోబ్రిటన్ ఫ్రాన్స్ స్వర్ణపతకంకోసం పోరాడితే బ్రిటన్ విజేతగా నిలిచింది.

# తండ్రి అయిన జస్‌ప్రీత్‌బుమ్రా



**ముంబయి:** టీమిండియా స్టార్‌పేసర్ జస్‌ప్రీత్‌బుమ్రా తండ్రి అయ్యాడు. ఆతడి భార్య సంజనా సోమవారం పండంటి మగబిడ్డకు జన్మనించింది. బుమ్రా తన కుమారుడిపేరును సైతం వెల్లడించాడు. తన బుల్లి బుమ్రాకు అంగద్ జస్‌ప్రీత్‌బుమ్రాగా పేరుపెట్టినట్లు వెల్లడించాడు. మా చిన్న కుటుంబం పెరిగింది. మేం మా లిటిల్‌బాయ్ అంగద్‌జస్‌ప్రీత్ బుమ్రానను ఈప్రపంచంలోకి స్వాగతించాం. మాజీవితంలో సరికొత్త అధ్యాయం ప్రారంభం అయిందని జస్‌ప్రీత్ సంజన పేర్లతో సందేశాన్ని సోషల్‌మీడియాలోపోస్టుచేసాడు. తనభార్యతోకలిసి చిన్నారి చేతిని పట్టుకున్న ఫోటోను బుమ్రా ఫ్యాన్స్‌తో పంచుకున్నాడు. బుమ్రాన్యూస్‌తో పలువురుక్రికెటర్లు, మాజీలు సోషల్‌మీడియా వేదికగా శుభాకాంక్షలు చెప్పారు. సూర్యకుమార్,అజింక్యా రహానె, దినేశ్‌కార్తీక్ తదితరులు విషెస్ చెప్పినవారిలో ఉన్నారు. ఆసియాకప్‌లో పాకిస్థాన్‌తో మ్యాచ్ ఆడిన అనంతరం బుమ్రా తిరిగి స్వదేశానికి వచ్చేసాడు. తన భార్య ప్రసవ సమయంలో ఆమె వద్దనే ఉండేందుకు బుమ్రా వచ్చాడు. మళ్లీ ఈనెల 10నుంచి సూపర్‌ఫోర్‌దశతో బుమ్రా జట్టులోకి చేరుకుంటాడు. బుమ్రా సంజనా గణేశన్ ప్రేమించి పెళ్లిచేసుకున్నారు. ఇద్దరు 2021 మార్చి15న వివాహంచేసుకున్నారు.

# రవిచంద్రన్ అశ్విన్ అంటే ఎంతో ఇష్టం

## చెస్‌గ్రాండ్ మాస్టర్ ప్రజ్ఞానంద



**చెన్నై:** చెస్‌ప్రపంచకప్‌లో రన్నరప్‌గా నిలిచిన భారత గ్రాండ్‌మాస్టర్ ప్రజ్ఞానంద తనకు క్రికెట్‌లో రవిచంద్రన్ అశ్విన్ అంటే ఎంతో ఇష్టం అన్నాడు. తాను ఎంతో ఇష్టపడే చెస్‌తోపాటు క్రికెట్‌ను కూడా ఫాలో అవుతానని చెప్పాడు. టీమిండియా ఆఫ్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ అంటే ఎంతో ఇష్టమని అన్నాడు. ఫిట్‌నెస్ గోల్స్, ఆహార అలవాట్లుకూడా వెల్లడించిన ప్రజ్ఞాన్ ఆటపై ఏకాగ్రతను పెంచుకోడంకోసం యోగా ధ్యానంచేస్తానని చెప్పాడు. గేమ్ ఆడేందుకు ముందు భారతీయ ఆహారం తీసుకుంటానని, నాకు మన వంటలే ఇష్టమని, ముఖ్యంగా అమ్మచేసిన ఇంటిభోజనం ఎక్కువ ఇష్టపడతానని ప్రజ్ఞానందచెప్పాడు. ఢిల్లీలోప్రధానిని కలవడం తనకు మధురక్షణాలని, ఆయనతో మాట్లాడుతున్నపుడు కంగారుగా ఉన్నా ప్రధాని నాతో చాలా సాధారణంగా ఉన్నారని, నాశిక్షణ, మానాన్న ఉద్యోగం తదితర అంశాలపై అడిగిన ప్రధాని కొన్ని సలహాలుకూడా ఇచ్చారన్నారు. నాకు అండగా నిలిచినందుకు ప్రధానికి కృతజ్ఞతలని చెప్పాడు. ఇకచెస్ ఫిడే విజేత కార్ల్‌సన్ అజేయుడేమీ కాదని, మానసికంగా, శారీరకంగా బలంగా ఉన్నందువల్లనే ఎక్కువ ఓటములు లేకుండా స్థిరంగా విజయాలు సాధిస్తున్నట్లు చెప్పాడు. చెస్‌లో నేనింకా సాధించాల్సింది చాలా ఉందని, ప్రపంచకప్‌లో ప్రదర్శన తొలి అడుగు మాత్రమేనని, ఛాంపియన్‌షిప్ నెగ్గాలంటే మానసికంగా శారీరకంగా బలంగా ఉండాలని అన్నాడు.

# కోహ్లీఫ్యాన్స్‌పై గంభీర్ మళ్లీ సీరియస్!



**పల్లెకేలే:** ఆసియాకప్ 2023లోభాగంగా భారత్‌నేపాల్‌జట్లమధ్య మ్యాచ్ సందర్భంగా మళ్లీ రగడ మొదలయింది. మ్యాచ్‌మధ్యలో కోహ్లీ అభిమానులు భారత మాజీ క్రికెటర్ గౌతమ్ గంభీర్‌నున ఆటపట్టించేప్రయత్నంచేసారు. మ్యాచ్‌కు వర్షం అంతరాయం కలిగించిన సమయంలో గంభీర్ మైదానంనుంచి కామెంట్రీ బాక్స్‌వూపు వెళుతుండగా కొందరు కోహ్లీ కోహ్లీ అంటూ అరిచారు. దీనితో చిర్రెత్తుకొచ్చిన గంభీర్ కోహ్లీ ఫ్యాన్స్‌కు తన చేతి మధ్యవేలును చూపించి వారి తిక్క కుదిర్చాడు. ఇందుకు సంబంధించిన విడియో ఇపుడు వైరల్‌గా మారింది. దీనితో కోహ్లీ ఫ్యాన్స్‌తోపాటుక్రికెట్‌ఫ్యాన్స్‌కూడా గంభీర్‌ను తప్పుపడుతున్నారు. ఓ మాజీ క్రికెటర్గఆ పార్లమెంటుసభ్యుడిగా గంభీర్ ఇలా దిగజారి ప్రవర్తించడం సరికాదని మండిపడుతున్నారు. కోహ్లీపై కోపం ఉంటే ఇలా అభిమానులపై చూపించడం సరికాదన్నారు. అభిమానులు హద్దులు దాటితే మాజీక్రికెటర్‌గా హుందాగా ఉండాలని పోస్టులు పెట్టారు. ఆసియాకప్ టోర్నీకి గౌతమ్ గంభీర్ వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్నాడు. తొలిమ్యాచ్‌లో కోహ్లీ ఔట్ అయిన తారును గంభీర్ తప్పుపట్టాడు. చెత్తషాట్‌తో వికెట్ పారేసుకున్నాడని విమర్శించాడు. ఈకామెంట్స్ నేపథ్యంలోనే గంభీర్ కనిపించగానే కోహ్లీఫ్యాన్స్ కాస్త రెచ్చిపోవడంతో గంభీర్ మధ్యవేలును చూపించి వారిని గేలిచేసాడు.

# నేపాల్ టీమ్‌కు 'అర్ణ'బీర్స్ బంపరాఫర్



**పల్లెకేలే:** ఆసియాకప్ 2023 లో సూపర్ ఫోర్‌దశకు వెళ్లా లంటే తప్పక గెలిచే మ్యాచ్‌కోసం నేపాల్‌రెడీ అవుతోంది. ఈమ్యాచ్‌కోసం సిద్ధం అవుతున్ననేపాల్ టీమ్‌కు ఒక కంపెనీ బంపరాఫర్ ఇచ్చింది. నేపాల్‌కు చెందిన అర్ణబీర్‌కంపెనీ ఈప్రకటన చేసింది. టీమిండియాతో మ్యాచ్‌లోనేపాల్ బౌఐలర్లు వేసే ప్రతి వికెట్‌కు లక్షరూపాయలు నజరానా ప్రకటించింది. ఇలా కేవలం బౌలర్లకే కాదు బ్యాటర్లకు మంచి ఆఫర్ ఇచ్చింది. టీమిండియా బౌఐలర్లు వేసే ఏబంతిని సిక్సర్ బాదినా ఒక్కో సిక్సర్‌కు లక్ష బహుమతి ఇస్తామని చెప్పింది. అలాగే ఫోర్ బాదితే 25 వేలు నజరానా వెల్లడించింది. దీనివల్ల ప్లేయర్లు మరింత మోటివేట్ అవుతారని అర్ణ బీర్స్ ప్రకటించింది. అయితే ఈమ్యాచ్‌కు వర్షం ముప్పుకూడా ఉంది. భారత్‌పాక్ మ్యాచ్‌లాగే సగం మాత్రమే జరిగేలా ఉంది.

# భారత్ ప్రాజెక్టుల్లో అమెజాన్ ఫండ్స్

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 4:** భారత్‌లో ప్రకృతి ఆధారిత ప్రాజెక్టుల్లో ప్రాథమికంగా మూడు మిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్టనున్నట్లు ఇ-కామర్స్ దిగ్గజం అమెజాన్ సోమవారం ప్రకటించింది. ఆసియా-పసిఫిక్ ప్రాంతంలో ప్రకృతి ఆధారిత ప్రాజెక్టులకు కేటాయించిన 15 మిలియన్ల డాలర్ల నుంచి వీటిని వెచ్చించనున్నట్లు తెలిపింది. తొలి ప్రాజెక్టులో భాగంగా పశ్చిమ కనుమల్లో జీవవైవిధ్య సంరక్షణకు కృషి చేస్తున్న 'సెంటర్ ఫర్ వైల్డ్‌లైఫ్ స్టడీస్'తో కలిసి పనిచేయనున్నట్లు అమెజాన్ వెల్లడించింది. భారత వన్య ప్రాణ జాతుల్లో 30శాతం పశ్చిమ కనుమల్లోనే ఉన్నట్లు పేర్కొంది. ఆసియా పులులు, ఏనుగుల్లో అత్యధికంగా ఈ ప్రాంతంలోనే ఉంటున్నట్లు గుర్తు చేసింది. అలాగే 'వైల్డ్ కార్బన్' కార్యక్రమం కోసం సిడబ్ల్యూఎస్‌కు ఒక మిలియన్ డాలర్ల ఆర్థిక సాయం అందించనున్నట్లు తెలిపింది. దీని ద్వారా పళ్లు, కలపతో పాటు ఔషధ గుణాలున్న చెట్లను నాటి, సంరక్షించేలా రైతులకు సాయం అందించనున్నట్లు వివరించింది. ఆసియా-పసిఫిక్ ప్రాంతం భారీ అడవులు, విలువైన కోస్తా తీరాలకు నెలవని పేర్కొంది. కానీ ఈ ప్రాంతం పర్యావరణ మార్పులు, జీవజాతులు అంతరించిపోవడం, నేలసారం కోల్పోవడం వంటి దుష్ప్రభావాలకు అధికంగా లోనవుతోందని తెలిపింది. వీటన్నిటి నుంచి ఈ ప్రాంతాన్ని సంరక్షించడం కోసం పెద్దఎత్తున ప్రణాళికలు రూపొందించాల్సిన అవసరం ఉందని చెప్పింది. అలాగే క్షేత్రస్థాయి ప్రణాళికలు కూడా అవసరమని తెలిపింది. ఈ రెండు స్థాయుల్లో అమెజాన్ పెట్టుబడులు పెడుతుందని పేర్కొంది.




# 'నజారా'లో జెరోధా పెట్టుబడులు!

**ముంబై, సెప్టెంబరు 4:** స్టాక్ మార్కెట్ ప్రపంచంలో అనేక మంది పెట్టుబడిదారులను ప్రభావితం చేసిన వ్యక్తి రాకేశ్ ఝున్‌ఝున్‌వాలా.అందుకే ఆయన బిగ్‌బుల్‌గా మంచి గుర్తింపును పొంది, లక్షల మంది పెట్టుబడిదారులకు మార్గదర్శిగా నిలిచారు. గేమింగ్ కంపెనీ నజారా టెక్నాలజీస్ షేర్లు సోమవారం భారీగా పెరిగాయి. బిఎస్ఇలో కంపెనీ షేర్లు 10శాతానికి పైగా లాభపడి 839.15 రూపాయలకి చేరుకున్నాయి. నజారా టెక్నాలజీస్ షేర్ల ధర పెరుగుదల వెనుక ప్రముఖ దేశీయ బ్రోకరేజ్ సంస్థ జెరోధా సహ వ్యవస్థాపకులు నిఖిల్, నితిన్ కామత్ నజారా టెక్నాలజీలో తమ పెట్టుబడి వాటాను పెంచుకుంటున్నారు. గేమింగ్ కంపెనీలో ఝున్‌ఝున్‌వాలా కుటుంబానికి దాదాపు 9.96 శాతం వాటా ఉంది. కొత్తగా నజారా కంపెనీలో నిఖిల్, నితిన్ సోదరులు 100 కోట్ల రూపాయలు పెట్టుబడి పెడుతున్నారు. దీనికి సంబంధించి ఒక్కో షేరును 714 రూపాయల చొప్పున మొత్తం 14,00,560 షేర్లను జారీ చేసేందుకు కంపెనీ బోర్డు ఆమోదం తెలిపినట్లు నజారా టెక్నాలజీస్ సెప్టెంబరు 4న ప్రకటించింది. అయితే ఈ షేర్లు కామత్ అసోసియేట్స్ అండ్ ఎన్‌కెస్క్వేర్‌లకు జారీచేయబడతాయి. జెరోధా వ్యవస్థాపకులు కొనుగోలు చేసిన షేర్లకు ఆరు నెలల లాక్-ఇన్ పీరియడ్ ఉంది. అంటే ఈ కాలంలో వారు తాము కొనుగోలు చేసిన వాటాలను విక్రయించటానికి కుదరదు. కామత్ ఇప్పటికే నజారా టెక్నాలజీస్‌లో దాదాపు ఒకశాతం వాటాను కలిగి ఉన్నారు. తాజాగా చేసిన పెట్టుబడితో కంపెనీలో వీర పెట్టుబడి 3.5 శాతానికి పెరగనుంది. గడచిన ఆరు నెలల కాలంలో నజారా టెక్నాలజీస్ కంపెనీ షేర్లు మార్కెట్లో 59శాతం మేర ర్యాలీని నమోదు చేశాయి.



# గ్రీన్ టెక్నాలజీతో పెట్రోడీజిల్ వినియోగం తగ్గింపు



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 4:** సాంప్రదాయ ఇంధనాలపై ఆధారపడడాన్ని తగ్గించేందుకు వాహనాల్లో ఎలక్ట్రిక్, హైబ్రిడ్, ఫ్లెక్స్-ఫ్యుయెల్ సహా అన్ని రకాల గ్రీన్ టెక్నాలజీలు భారత్‌కు అవసరమని ప్రముఖ కార్ల తయారీ సంస్థ టయోటా కిర్లోస్కర్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ తెలిపారు. భారత లక్ష్యాలకు అనుగుణంగా అన్ని వాహన తయారీ కంపెనీలు తమ కార్లలో అన్ని రకాల పవర్ ట్రెయిన్‌లను తయారు చేయాలన్నారు. పెట్రోల్, డీజిల్ లాంటి ఇంధనాల వినియోగం తగ్గించేందుకు అన్ని రకాల టెక్నాలజీలను ఉపయోగించాలని కంపెనీ కంట్రీ హెడ్, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ విక్రమ్ గులాటీ పేర్కొన్నారు. తాము ఇప్పటికే క్లీన్ ఎనర్జీ టెక్నాలజీకి మారేందుకు ఆసక్తిగా ఉన్నామన్నారు. తద్వారా భారత్ లాంటి దేశాల్లో వినియోగదారులకు ఎక్కువ ఆప్షన్లలో కార్లను తీసుకొచ్చామని విక్రమ్ అన్నారు. భారత్ లాంటి మార్కెట్లలో ఈ రకమైన అన్ని టెక్నాలజీలను అందుబాటులో ఉంచేందుకు అవకాశంఉంది. మిగిలిన కంపెనీలు కూడా అన్ని రకాల టెక్నాలజీ అప్‌గ్రేడ్‌కోసం భారీ పెట్టుబడులు కూడా అవసరం లేదని ఆయన అభిప్రాయపడ్డారు. స్థానిక తయారీ ద్వారా ప్రత్యామ్నాయ ఇంధనాలతో నడిచే కార్లధరలను తగ్గించేమార్గాలపై కృషి చేయాలని, దీనికి ప్రభుత్వం నుంచి అనుకూల విధానాలు అందించాలని విక్రమ్ అన్నారు.

# తగ్గిన రష్యా చమురు దిగుమతులు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 4:** చౌకైన రష్యా చమురు దిగుమతులు వరుసగా మూడో నెల క్షీణించాయి. ఆగస్టు నెలకు సంబంధించి రష్యా నుంచి భారత చమురు దిగుమతులు ఏడునెలల కనిష్టానికి తగ్గి 14.6 లక్షల బ్యారెళ్లకు చేరుకున్నాయి. అంతకుముందు జులైలో 19.9 లక్షల బ్యారెళ్ల రష్యా చమురు దిగుమతి జరిగింది. దేశీయంగా వర్షాకాలం కావడంతో డిమాండ్ తగ్గడమే దీనికి కారణమని పరిశ్రమ వర్గాలు వెల్లడించాయి. గతేడాది రష్యా-ఉక్రెయిన్ మధ్య యుద్ధం కారణంగా రష్యా తక్కువ ధరలకు చమురును విక్రయించడం ప్రారంభించింది. ప్రపంచంలోనే మూడో అతిపెద్ద చమురు వినియోగ దేశంగా ఉన్న భారత్ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని కేంద్రం రష్యా నుంచి చౌక చమురును కొనుగోలు చేసింది. 2022 ఫిబ్రవరి ముందు వరకు భారత్ చమురు దిగుమతుల్లో ఒకశాతం వాటా ఉన్న రష్యా, ఆ తర్వాత గణనీయంగా పెరిగింది. దాదాపు సగం దిగుమతులు రష్యా నుంచే వచ్చే స్థాయికి చేరింది. ఇటీవల దేశీయ డిమాండ్ తగ్గడం, చమురు సంస్థల మెయింటెనెన్స్ కారణంగా దిగుమతులు తగ్గాయి. మరోవైపు రష్యాతో పాటు ఇరాక్ నుంచి కూడా భారత చమురు కంపెనీలు దిగుమతులను తగ్గించాయి. జులైలో 8.91లక్షల బ్యారెళ్ల నుంచి ఆగస్టులో 8.66 లక్షల బ్యారెళ్లకు క్షీణించాయి. ఇదే సమయంలో సౌదీ అరేబియా నుంచి చమురు దిగుమతి 4.84 లక్షల బ్యారెళ్ల నుంచి 8.20 లక్షల బ్యారెళ్లకు పెరగడం విశేషం.




# 5జి కోసం రిలయన్స్ భారీ రుణ సేకరణ!

**ముంబై, సెప్టెంబరు 4:** దేశంలో అతిపెద్ద టెలికం కంపెనీగా కొనసాగుతున్న రిలయన్స్ జియో, నిధుల సేకరణకు దిగింది. 5జి నెట్‌వర్క్ విస్తరణ కోసం ఈ అమౌంట్‌ను వెచ్చించాలని నిర్ణయించుకుంది. 2023 చివరి నాటికి ఇండియాలోని ప్రతి పట్టణం, నగరానికి 5జిని అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకుంది. దీన్ని సాకారం చేసుకునేందుకు ఇన్వెస్ట్‌మెంట్స్ స్వీకరణకు మొగ్గుచూపుతోంది. బిఎన్‌పి పరిబాస్ సాయంతో 2 బిలియన్ డాలర్ల ఆఫ్‌షక్షర్ లోన్లు సేకరించడానికి జియో సిద్ధమైంది. ఎరిక్సన్ నుంచి 5జి గేర్ పొందడం కోసం వీటిని వినియోగించనుంది. మొత్తం 9 నెలల వ్యవధిలో ఈ మొత్తాన్ని రుణంగా పొందడానికి రిలయన్స్ ప్లాన్ చేసింది. రాయితీ ప్రక్రియ ద్వారా ఈ నిధులు అందుకోనున్నట్లు ఒక నివేదిక వెల్లడించింది. అయితే ఇదే 9నెలల వ్యవధిలో ఓ వైపు బిఎన్‌పి పరిబాస్ నుంచి లోన్ తీసుకుంటూనే, మరోపక్క బ్యాంకులు సహా పరిబాస్‌కు కూడా తిరిగి చెల్లించాలని చూస్తోంది. అందువల్ల వడ్డీ భారం కూడా తక్కువగానే నమోదుకానుంది. ఇటీవల స్వీడన్‌కు చెందిన ఎక్స్‌పోర్ట్ క్రెడిట్ ఏజెన్సీ ఇకెఎన్ జియోకు 2.2 బిలియన్ డాలర్ల బీమా కవర్ అందించింది. తద్వారా రుణదాతల్లో భయాందోళనలను అవకాశం లేకుండా పోయింది. జియో ఇప్పటికీ 50 మిలియన్ల 5జి కస్టమర్ బేస్ సొంతం చేసుకుందని రిలయన్స్ ఇండస్ట్రీస్ వార్షిక సమావేశంలో ముఖేశ్ అంబానీ ప్రకటించారు. ఎక్కువ మంది 5జి ఫోన్లకు అప్‌డేట్ కావడం, నెట్‌వర్క్ పరిధి పెంచడం వల్ల ఈ సంఖ్య మరింత పెరుగుతుందని ఆశాభావం వ్యక్తంచేశారు. అందుకే ఇప్పటికైతే 5జి ద్వాఅర టెల్కోలు పెద్దగా ఆర్జించనప్పటికీ, భవిష్యత్తులో వృద్ధి భరోసాతో జియో భారీగా విస్తరణ ప్రణాళికలు రచించింది.




# వాణిజ్యం

## యుపిఐతో ఎస్‌బిఐ ఇ-రూపీ

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 4:** ప్రభుత్వ రంగ స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) ఇ-రూపీ చెల్లింపులకు సంబంధించి కొత్త సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకు వచ్చింది. క్యూఆర్ కోడ్ స్కానింగ్ ద్వారా డిజిటల్ రూపీ చెల్లింపులు చేసేలా యుపిఐ ఇంటర్ ఆపరబుల్ సదుపాయాన్ని ప్రారంభించింది. దీని ద్వారా ఎస్‌బిఐ ఇ-రూపీ యాప్‌ను వినియోగిస్తున్న వారు ఇక మీదట యుపిఐ స్కాన్ ద్వారా లావాదేవీలను నిర్వహించవచ్చని సోమవారం వెల్లడించింది. అలాగే క్యూఆర్ కోడ్‌లను వాడుతున్న వ్యాపారులు రోజువారీ లావాదేవీలకు డిజిటల్ రూపీని ఉపయోగించవచ్చు. ఇప్పటికే ఈ సౌకర్యాన్ని ప్రైవేట్ రంగ దిగ్గజం హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకుతో పాటు యాక్సిస్ బ్యాంకు, కెనరా బ్యాంకు, ఎస్ బ్యాంకులు తీసుకొచ్చాయి. భారతీయ రిజర్వ్ బ్యాంకు గతేడాది పైలట్ ప్రాజెక్టుగా తీసుకొచ్చిన ఇ-రూపీ మొదట హోల్ సేల్ విభాగంలోనూ, అనంతరం రిటైల్ చెల్లింపులకు అందుబాటులోకి తీసుకొచ్చింది. ఇప్పటికే ఎస్‌బిఐతోపాటు ఐసిఐసిఐబ్యాంకు, ఎస్‌బ్యాంకు, ఐడిఎఫ్‌సిబ్యాంకు, యూనియన్‌బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, బ్యాంకు ఆఫ్ బరోడా, కోటాక్ మహీంద్రా బ్యాంకులు ఇందులో పాల్గొన్నాయి.

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, సెప్టెంబరు 4:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం లాభాల్లో ముగిసాయి. లాభాలతో ప్రారంభమైన సూచీలు రోజంతా అదే ధోరణిని కనబరచాయి. చివరికి సెన్సెక్స్ 240.98 పాయింట్లు పెరిగి 65,628.14 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 93.50 పాయింట్లు పెరిగి 19,529.29 పాయింట్ల వద్ద నిలిచింది. దాదాపు అన్ని రంగాల షేర్లు లాభాల్లో ముగిసాయి. పవర్, మెటల్, ఆటో, రియాల్టీ, ఆయిల్ అండ్ గ్యాస్, పిఎస్‌యు బ్యాంకు ఒక శాతం నుంచి 2.8శాతం మధ్య పెరిగాయి. బిఎస్ఇ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు దాదాపు ఒక శాతం మేర పెరిగాయి. అలాగే జియో ఫైనాన్షియల్ షేరు వరుసగా లాభపడుతూ లిస్టింగ్ ప్రైస్‌ను అధిగమించడం విశేషం. కోల్‌ఇండియా, విప్రో, హెచ్‌సిఎల్‌టెక్, అల్ట్రాటెక్ సిమెంట్స్, టాటా స్టీల్ వంటి షేర్లు పుంజుకున్నాయి. మహీంద్రా అండ్ మహీంద్రా, యాక్సిస్ బ్యాంకు, ఐటిసి, నెస్లే, ఏసియన్ పెయింట్స్ టాప్ లూజర్స్‌గా నిలిచాయి. ఆగస్టులో 52.3 మిలియన్ టన్నుల ఉత్పత్తిలో సంవత్సరానికి 13శాతం వృద్ధిని నమోదు చేయడంతో కోల్ ఇండియా టాప్ గెయినర్‌గా నిలిచింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.